ప్రకటనల కోసం
సంప్రదించండి
9848 328 698




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

30.05.2024 గురువారం | సంపుటి : 10 సంచిక : 320 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







## అధికారంలోకి వస్తే

# దేశవ్యాప్తంగా రుణమాఫీ



## కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం..

- ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం
- పేద కుటుంబాలను గుర్తించి ప్రతినెలా రూ.8500 ఇస్తాం
- పంజాబ్ రైతు బృందం క్యాంప్‌లో రాహుల్ గాంధీ హామీ




**లుధియానా, మే 29 (జనంసాక్షి) :** ఇండియా కూటమి అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరొకసారి స్పష్టం చేశారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని తెలిపారు. దీనికోసం ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి రైతుకు అవసరమైనంత వరకూ సాయమందిస్తామన్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి పంజాబ్ - హర్యానా సరిహద్దుల్లో రైతులు కొనసాగిస్తున్న క్యాంప్‌ను బుధవారం సందర్శించిన రాహుల్ గాంధీ అన్నదాతలకు తాము భరోసా ఉంటామని హామీనిచ్చారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే ఒకట్రెండు సార్లు మాత్రమే రైతులకు రుణమాఫీ చేయబోమని, అవసరమైనన్నిసార్లు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. దీనికోసం ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. కిసాన్ కర్జా మాఫీ అయోగ్ పేరిట రైతుల కోసం చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు గిట్టుబాటు ధరలు అందించేలా చూస్తామన్నారు. మతం, ప్రాంతం, కులం, రాష్ట్రం పేరుతో ప్రజలను విభజించేలా బీజేపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. భారత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద కుటుంబాలను గుర్తించి, ప్రతి కుటుంబానికి ప్రతి నెల రూ. 8,500 అందజేస్తామన్నారు.

### మోడీని జాతి క్షమించదు..

మోడీ దేశంలో 22 మంది బిలియనీర్లను తయారు చేశారని, వారికి సంబంధించి రూ.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ విషయంలో మోడీని జాతి ఎప్పటికీ క్షమించబోదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక కోట్లాది మందిని లక్షాధికారుల స్థాయికి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. జూన్ 4 తర్వాత మోడీ ప్రధాని కాబోరని, ఇది తన హామీ అని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న ఇండియా కూటమి ఉండగా.. మరోవైపు, రాజ్యాంగాన్ని మార్చేయాలని చూస్తున్న ఎన్డీయే కూటమి ఉందని చెప్పారు. దేనికి అధికారం కట్టబెట్టాలో నిర్ణయించుకోవాలని ప్రజలకు రాహుల్ పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి అన్యాయానికి, అక్రమాలకు, వేధింపులకు గురైన దళితులకు గౌరవంగా జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. బీజేపీకి ఇది ఎంతమాత్రమూ నచ్చట్లేదని, అందుకే రాజ్యాంగాన్ని మార్చేస్తామని ఆ పార్టీ నేతలు అంటున్నారని రాహుల్ వివరించారు. ప్రజాస్వామ్య, న్యాయ పాలనకు మోడీ ఎప్పుడో ముగింపు పలికారని ఆయన విమర్శించారు.



## ఉద్యమ స్ఫూర్తి ఉట్టిపడేలా

# రాష్ట్ర చిహ్నాం, గీతం

## తుది దశకు చేరుకున్న కార్యాచరణ

### రుద్ర రాజేశంతో చర్చించి, సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ మే 29 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర చిహ్నాం తుదిరూపు సిద్ధమైంది. పోరాటం, త్యాగాలను ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నాం రూపుదిద్దుకుంది. కళాకారుడు రుద్ర రాజేశం రూపొందించిన చిహ్నాంపై బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత చిహ్నాంలో రాచరికం గుర్తులు ఉన్నందున ప్రజాస్వామ్యం, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా కొత్తగా తయారు చేసే దిశగా కసరత్తు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కొత్త చిహ్నాం కోసం 12 నమూనాలు తయారు చేయించారు. కొత్త చిహ్నాంపై ఇటీవల సీపీఐ, సీపీఎం నేతలతో పాటు ఉద్యమకారులు, పార్టీ నేతలు, కొందరు అధికారులతో సీఎం చర్చించారు.

ప్రస్తుత చిహ్నాంలోని కాకతీయ తోరణాన్ని తొలగించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అంతర్జాతీయ గుర్తింపు ఉన్న చార్మినార్, మూడు సింహాలు, జాతీయ జెండాలోని మూడు రంగులను కొనసాగిస్తూనే పోరాటం, త్యాగాలను ప్రతిబింబించేలా మరో గుర్తు పెట్టాలని కొన్ని రోజులుగా పలువురు సూచించినట్లు సమాచారం. రెండు రోజుల క్రితం రుద్ర రాజేశంతో సీఎం చర్చించి కొన్ని మార్పులను సూచించారు. బుధవారం తుది రూపంపై సీఎం సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి, రుద్ర రాజేశం, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు నేతలు పాల్గొన్నారు.

**వేడుకల్లో నూతన లోగో ఆవిష్కరణ**

రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని సంగీత దర్శకుడు కీరవాణి బృందం పాడి వినిపించింది. గీతం నిడివి, స్వరకల్పన, గాయకులని మిగతా 2లో..

## దైవాంశ సంభూతులు రాజకీయ

# అల్లర్లు సృష్టించరు

- కావాలంటే మోడీకి ఓ గుడి కట్టాలి
- కోల్‌కతా ర్యాలీలో దీదీ వ్యంగ్యాస్త్రం



**కోల్‌కతా,మే29 (జనంసాక్షి):** భారతదేశానికి నరేంద్ర మోదీ లాంటి ప్రధాన మంత్రి అవసరం లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. తాను ఎంతోమంతి ప్రధానమంత్రులతో కలిసి పని చేశానని, కానీ మోదీ లాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదని దుయ్యబట్టారు. దేవుళ్లు రాజకీయాలు చేయకూడదని, అల్లర్లను ప్రేరేపించకూడదని విమర్శించారు. తాను బయోలాజికల్‌గా జన్మించలేదని, ఒక లక్ష్యం కోసం ఆ దేవుడే తనని ఈ భూమి మీదకు పంపించాడని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఆమె ఈ విధంగా స్పందించారు. కోల్‌కతాలో నిర్వహించిన ఓ ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. 'ఒకరేమో ప్రధాని మోదీ దేవుళ్లకే దేవుడు అంటారు. ఒక నాయకుడేమో సాక్షాత్తు ఆ జగన్నాథుడే మోదీకి భక్తుడని చెప్తాడు. ఒకవేళ మోదీ దేవుడే అయితే, ఆయన రాజకీయాలు చేయకూడదు. దేవుడు అల్లర్లను ప్రేరేపించకూడదు. కావాలంటే ఆయన కోసం ఒక గుడి నిర్మించి, తరచూ పూజలు నిర్వహిద్దాం. పువ్వులు, ప్రసాదాలు సమర్పిద్దాం. ఒకవేళ ఆయన కోరుకుంటే ఢోక్లా కూడా అందజేద్దాం' అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. 'నేను అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్, రాజీవ్ గాంధీ, నర్సింహారావు వంటి ప్రధానమంత్రులతో కలిసి పని చేశాను. కానీ.. మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు. అలాంటి ప్రధాని దేశానికి అవసరం లేదు' అని తీవ్ర స్థాయిలో మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'నన్ను విమర్శించే వ్యక్తులున్నారు, నాపై అభిమానం కురిపించే వ్యక్తులూ మిగతా 2లో..

# ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

### ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ

### అధికారులతో సమీక్షలో సిఎస్ శాంతికుమారి ఆదేశాలు



**హైదరాబాద్, మే 29 (జనంసాక్షి) :** జూలై నెలాఖరులోగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుదవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. కాగితపు సంచులు, గుడ్డ/జనపనార సంచులు, విస్తరాకులు మొదలైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా మిగతా 2లో..



# 1200 మంది ఫోన్లు ట్యాప్ చేశాం

## బాధితుల్లో జడ్జీలు, ప్రతిపక్షాలు, జర్నలిస్టులు, విద్యార్థి సంఘం నేతలు

- 56 మంది ఎస్‌వోటీ సిబ్బందితో ఈ పనిచేశాం
- వాంగ్మూలంలో పేర్కొన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు

**హైదరాబాద్,మే29 (జనంసాక్షి) :** సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అంగీకరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఆయన వాంగ్మూలంలో పేర్కొన్న కీలక విషయాలు బయటకు వచ్చాయి. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టామని, వారికి వెళ్లే డబ్బును అడ్డగించి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నేతలు, జడ్జిలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు అంగీకరించారు. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ సాయంతో ట్యాపింగ్‌కు పాల్పడినట్టు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లను వినియోగించామని, 56 మంది ఎస్‌వోటీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ప్రభాకర్‌రావు నుంచి ఆదేశాలు అందినట్లు చెప్పారు. ఆయన రాజీనామా చేసే ముందు రికార్డులన్నీ ధ్వంసం చేయాలని సూచించినట్లు తెలిపారు. రికార్డులు ధ్వంసం చేసి కొత్తవాటిని అమర్చామని పేర్కొన్నారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోలు, మూసారాంబాగ్ వద్ద మూసీ నదిలో పడేసినట్లు వెల్లడించారు. సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తం కాల్చేసినట్లు పేర్కొన్నారు. ఫార్మాట్ చేసిన ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేసినట్లు తెలిపారు.

**సన్నిహితులకు పోస్టింగ్‌లు** మిగతా 2లో..

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

సుప్రీంలో చుక్కెదురు..

మధ్యంతర బెయిల్ పొడిగింపునకు నో

2న యథావిధిగా లొంగిపోవాలని ఆదేశం



**న్యూఢిల్లీ, మే 29 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు సుప్రీం కోర్టు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని పిటిషన్ దాఖలు చేయగా దానిని కోర్టు తిరస్కరించింది. కేజీవ్రాల్ దరఖాస్తును స్వీకరించేందుకు కోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లే స్వేచ్ఛ కేజీవ్రాల్‌కు ఇచ్చింది. మిగతా 2లో..

# యూపిలో 75 ఎంపి స్థానాలు గెలువబోతున్నాం

- ఫలితాల తరవాత ఇవిఎంలపై దుమ్మెత్తి పోయడం ఖాయం
- యూపి ప్రచారంలో అమిత్ షా ఘాటు విమర్శలు



**లక్నో, మే 29 (జనంసాక్షి) :** ఈ లోక్‌సభ ఎన్నికలు అయోధ్య రామభక్తులకు, వారిపై తూటాలకు దింపిన వారికి మధ్య పోటీగా మారాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారదశల్లో అత్యంత జాగ్రత్తగా మాట్లాడాలని ఎన్నికల సంఘం హెచ్చరికలు వెలువరించిన తరువాత హోం మంత్రి మిగతా 2లో..

## చరిత్ర చెరిపేయొద్దు..

# ఆనవాళ్లు మారొద్దు

### కాంగ్రెస్‌కు మాజీ మంత్రి కేటీఆర్ హితవు



**హైదరాబాద్ మే 29 (జనంసాక్షి) :** తెలంగాణ చరిత్ర చెరిపేయొద్దని, రాష్ట్ర ఆనవాళ్లు మార్చి ప్రజలను గందరగోళానికి గురిచేయొద్దని మాజీమంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ తీసుకుంటున్న కొన్ని మార్పులనుద్దేశించి కేటీఆర్ స్పందించారు. అదేవిధంగా రైతుల కష్టాల గురించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు సరిగ్గా చేయడం లేదని, విత్తనాలు అమ్మేటోళ్లు లేరని ఆరోపించారు. పాలన పూర్తిగా పడకేసిందన్నారు. గత పదేళ్లపాటు పది నిమిషాల్లో విత్తనాలు మిగతా 2లో..

# మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే

- వికసిత భారత్.. వికసిత బెంగాల్ కూడా ముఖ్యమే
- బెంగాల్లో బిజెపికి అనూహ్యస్పందన లభిస్తోంది
- చివరి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ వెల్లడి



**కోల్‌కతా,మే 29 (జనంసాక్షి) :** పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీవినీ ఎరుగనంతగా బీజేపీకి ప్రజల మద్దతు కనిపిస్తోందని, ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి మోదీ సర్కార్ వస్తుంది' అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవారంనాడు జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, కోల్‌కతాలో జరిపిన రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. "2024 ఎన్నికల్లో కోల్‌కతాలో మీతో పాల్గొంటున్న చివరి సమావేశం ఇది. ఇక్కడి నుంచి ఒడిశా, పంజాబ్ వెళ్తున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ మిగతా 2లో..

# మండుతున్న డిల్లీ

### ముంగేష్‌పుర్‌లో 52.3 డిగ్రీల సెల్షియస్‌గా ఉష్ణోగ్రతలు




ఈశాన్య భారతదేశంలో భానుడి ఉగ్రరూపం కొనసాగుతోంది. సూర్యతాపానికి దేశ రాజధాని నగరం డిల్లీ వాసులు అల్లాడిపోతున్నారు.

2

# కోర్టుకు రావాల్సిందే

- కవితపై ఈడి ఛార్జిషీట్‌ను పరిగణించిన కోర్టు
- చార్జిషీట్ నిందితులంతా 3న కోర్టుకు హాజరు కావాల్సిందే



జనంసాక్షి www.janamsakshi.org | గురువారం 30 మే 2024

## దశాబ్ది ఉత్సవాలపై ముమ్మర కసరత్తు



- తెలంగాణ గీతం, రాజముద్రపై చర్చలు
- సీఎం రేవంత్ నివాసంలో భట్టి తదితరుల సమాలోచన

**హైదరాబాద్, మే 29 (జనంసాక్షి) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు దగ్గర పడుతున్న వేళ ఉత్సవాల నిర్వహణపై ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. అలాగే ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా సోనియాను సిఎం రేవంత్ ఆహ్వానించారు. మరోవైపు ముద్రను మార్పులన్నా నిర్ణయంతో పాటు, జాతీయ గీతం కూడా రూపుదిద్దు కుంటోంది. ఈ క్రమంలో పనులు వేగవంతం చేశారు. తెలంగాణ గీతం, రాజముద్ర ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో.. ముఖ్యమంత్రి నివాసానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. తెలంగాణ గీతం, తెలంగాణ లోగో ఎంపిక పై వారిద్దరు చర్చించారు. . మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో.. గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణితో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష చేపట్టారు. సాయంత్రం వరకు పాటకు సంబంధించి పూర్తిస్థాయిలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు.. తెలంగాణ రాజముద్రకు సంబంధించి ఒకటిరెండు రోజుల్లో అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా లోగో, గీతాన్ని ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయనుంది. రాజముద్రకు సంబంధించి గతంలో ఉన్న రంగులే ఉండనున్నాయి. కాకపోతే.. గతంలో ఉన్న రాజముద్రకు సంబంధించి అందులో రాచరిక పోకడలు ఉన్నాయని.. తెలంగాణ అనేది ఉద్యమం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను పొందుపరిచేలా రాజముద్ర ఉంటే బాగుంటుందని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. అందుకు అనుగుణంగా చిహ్నాలను పొందుపరిచే అవకాశం ఉంది. కాగా.. రాష్ట్ర గీతాన్ని రూపొందించేందుకు అందెశ్రీకి బాధ్యతలు అప్పగించగా.. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణితో కలిసి జయ జయహే తెలంగాణ పాటను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్, తదితరులు హాజరయ్యారు.

## టీ హబ్ స్టార్టప్ పోర్టల్‌కు రూ.24 కోట్ల నిధులు..

**సికింద్రాబాద్ :** సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రమైన టీహబ్ స్టార్టప్ పోర్టల్‌కు పెద్ద మొత్తం నిధులు సమకూరాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యాయామం,ఆరోగ్యానికి సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించే స్టార్టప్ పోర్టల్ టీ హబ్ మద్దతునిచ్చింది. నిధుల సమీకరణలో భాగంగా సిరీస్ ఏ ఫండింగ్ కింద ఒకేసారి సుమారు 3 మిలియన్ డాలర్లు ( రూ.24 కోట్లు) సమకూరాయి. స్మార్ట్ హెూం జిమ్‌గా పిలిచే 43 అంగుళాల స్క్రీన్ ముందు ఇంటి వద్దే ఉంటూనే వ్యాయామం చేసేలా అప్లికేషన్స్‌ను పోర్టల్ రూపొందిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్ కేంద్రంగా సేవలను అందిస్తోంది. 'ది పోర్టల్ స్టూడియో' పేరుతో ఒక ఎలక్ట్రానిక్ పరికరాన్ని ప్రత్యేకంగా రూపొందించింది.

## అజ్ఞాతం వీడిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి

### నరసరావుపేటలో ప్రత్యక్షం..పోలీసుల ముందు హాజరు

**గుంటూరు,మే 29 (జనంసాక్షి) :** మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అజ్ఞాతం వీడారు. పలు కేసుల్లో అరెస్ట్ కాకుండా మంగళవారం హైకోర్టు నుంచి పిన్నెల్లి ఉపశమనం పొందిన సంగతి తెలిసిందే. హైకోర్టు నుంచి ఉపశమనం లభించిన గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యే పిన్నెల్లి నరసరావుపేటలో ప్రత్యక్షమయ్యారు. మంగళవారం రాత్రి 9 గంటలకు నరసరావుపేట చేరుకున్నారు. స్థానికంగా ఓ హోటల్‌లో బస చేశారు. రాత్రి 12 గంటలకు ఎస్పీ మలికా గార్గ్ ఎదుట ఆయన హాజరయ్యారు. పాల్వాయిగేటు బూత్‌లో ఈవీఎం విధ్వంసం కేసు, టీడీపీ ఏజెంట్‌పై హత్యాయత్నం, అల్లర్లు, దాడుల కేసుల్లో పిన్నెల్లి నిందితుడిగా ఉన్నారు. ఈసీ ఆయన్ను అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించిన నేపథ్యంలో రెండు వారాల క్రితం పిన్నెల్లి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఃాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మంగళవారం హైకోర్టులో ఉపశమనం లభించింది. మరో మూడు కేసుల్లో అరెస్టు కాకుండా జూన్ 6 వరకు రక్షణ కల్పిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ప్రతి రోజు పల్నాడు ఎస్పీ కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 లోపు హాజరు కావాలని సూచించింది. నరసరావుపేట దాటి వెళ్లొద్దని, ఎక్కడ ఉంటున్నారో పల్నాడు ఎస్పీకి నిత్యం సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. దేశం దాటి వెళ్లొద్దని, పాస్‌పోర్టు అప్పగించాలని సూచించింది. గురజాల మేజిస్ట్రేట్ కోర్టులో పాస్‌పోర్టును అప్పగించాలని పిన్నెల్లిని ఆదేశించింది. కోర్టు విధించిన షరతులను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవచ్చని పోలీసులకు తెలిపింది. పిన్నెల్లి కదలికలపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని న్యాయస్థానం ఆదేశించింది. ఏ విధమైన నేరకార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దని, నేర ఘటనలను పునరావృతం చేయవద్దని పిన్నెల్లికి తేల్చి చెప్పింది. అలాగే జిల్లాలో శాంతి భద్రతల సమస్యలను సృష్టించొద్దని సూచించింది. అనుచరులను నియంత్రించే బాధ్యత పిన్నెల్లి తీసుకోవాలని తేల్చిచెప్పింది. కేసుల గురించి మీడియాతో మాట్లాడవద్దని స్పష్టం చేసింది. అలాగే బాధితులు, సాక్షులను ప్రభావితం చేయవద్దని సూచించింది. ఎట్టి పరిస్థితుల్లో నరసరావుపేటలో మాత్రమే ఉండాలని న్యాయస్థానం ఆదేశించింది. ఓట్ల లెక్కింపు కేంద్రం మరోచోట ఉంటే లెక్కింపు రోజు మాత్రమే అక్కడికి వెళ్లవచ్చని పేర్కొంది. ఎన్నికల సందర్భంగా పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై హత్యాయత్నం, చెరుకూరి నాగశిరోమణి అనే మహిళను తీవ్రంగా దుర్భాషలాడటం, కారంపూడిలో సీఐ టీపీ నారాయణస్వామిపై దాడి ఘటనల్లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఎమ్మెల్యేకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిన్నెల్లి హైకోర్టును ఆశ్రయించారు. బెయిల్ ఇవ్వద్దని బాధితుల తరఫు న్యాయవాదులు వాదించారు. ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాల్సిన అవసరం ఉందని పిన్నెల్లి తరఫు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో జూన్ 6 వరకు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. పిన్నెల్లి అరెస్ట్ విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని టీడీపీ నేతలు ఆరోపించారు. రోజుల తరబడి గాలిస్తున్నామని ప్రకటనలివ్వడమే తప్ప పిన్నెల్లిని అరెస్ట్ చేయలేదని విమర్శించారు. ఈవీఎం ధ్వంసం కేసులో హైకోర్టు నుంచి ఉపశమనం పొందినా.. హత్యాయత్నం కేసుల్లో అరెస్టు చేయాల్సి ఉన్నా.. పోలీసులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. చివరికి ఆ కేసుల్లోనూ హైకోర్టును ఆశ్రయించి అరెస్టు కాకుండా తప్పించుకున్నారని టీడీపీ నేతలు విమర్శించారు. పోలీసులు కావాలనే పిన్నెల్లిని అరెస్ట్ చేయలేదని ఆరోపిస్తున్నారు.

## మండుతున్న డిల్లీ

**న్యూఢిల్లీ, మే 29 (జనంసాక్షి) :** డిల్లీలో బుధవారం రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దిల్లీలో గతంలో ఎన్నడూలేనంతగా మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ముంగేష్‌పుర్‌లో 52.3 డిగ్రీల సెల్షియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు నమోదైన ఉష్ణోగ్రతల్లో ఇదే అత్యధికమని తెలిపారు. మంగళవారం నార్త్ వెస్ట్ దిల్లీ ప్రాంతంలో 49.9 డిగ్రీలుగా నమోదు కాగా.. ఆ మరుసటిరోజే ఉష్ణోగ్రతలు మరింతగా పెరగడంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. ఇదిలాఉండగా.. ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఎక్కువగా ఏసీలు వినియోగించడంతో దిల్లీలో విద్యుత్ డిమాండు 8,302 మెగా వాట్‌లకు చేరినట్లు అధికారులు వెల్లడించారు. ఇంత భారీ డిమాండ్ ఉండటం కూడా ఇదే అత్యధికమని పేర్కొన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదిలావుంటే ఢిల్లీలోని మధు విహార్ ప్రాంతంలోని పార్కింగ్ స్థలంలో అర్థరాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. మంటలు చెలరేగడంతో పార్కింగ్‌లో పార్క్ చేసిన 17 వాహనాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే తొమ్మిది అగ్నిమాపక శకటాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది శ్రమించి గంట వ్యవధిలో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం కేసు దర్యాప్తు చేస్తున్నారు. తూర్పు ఢిల్లీలోని మండవాలి పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం రాత్రి 1 గంట ప్రాంతంలో వాహనాల పార్కింగ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పార్కింగ్‌లో పార్కింగ్ చేసిన వాహనాలు మంటల్లో చిక్కుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల కారణంగా ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొంది. ఘటనపై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే మండు వేసవి కారణంగానే ఇలా జరిగివుంటుందని అనుమానిస్తున్నారు.

## కోర్టుకు రావాల్సిందే

**న్యూఢిల్లీ,మే 29 (జనంసాక్షి) :** ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన చార్జి షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. అలాగే జూన్ 3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెటట్నున్నారు. కాగా ఈడీ, సీబీఐ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా ఇవాళ ఈడీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై మంగళవారం ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం హాట్ టాపిక్ గా మారింది.

## యూపిలో 75 ఎంపి స్థానాలు గెలువబోతున్నాం

ఉత్తరప్రదేశ్‌లో బుధవారం నాటి ఎన్నికల సభలలో ఘాటుగా మాట్లాడారు. ఇవి మామూలు ఎన్నికలు కావని, అయోధ్యలో రామాలయనిర్మాణానికి పాటుపడ్డ వారు ఒక వైపు, వారిపై కాల్పులకు ప్రేరేపించిన వారొక్కరు బరిలో నిలిచారని చెప్పారు. డియోరియాలో బిజెపి అభ్యర్థి శశాంత్ మణి త్రిపాఠీ విజయానికి అమిత్ షా బిజెపి తరపున ప్రచారం సాగించారు. విపక్షాలు అయోధ్యలో రామాలయ నిర్మాణానికి 70 ఏండ్ల పాటు అడ్డుగా మారారని తెలిపారు. ప్రధాని మోడీ ప్రమేయంతోనే అయోధ్యలో రామాలయం ఉనికిలోకి వచ్చిందన్నారు. 1990లో ములాయం సింగ్ యాదవ్ సిఎంగా ఉన్నప్పుడు కరసేవకులపై కాల్పుల విషయాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించిన అమిత్ షా సమాజ్‌వాది పార్టీ ప్రమాదకరమైనదని తెలిపారు. కాంగ్రెస్‌కు , సమాజ్‌వాది పార్టీ నేతలకు వారిపై వారికే నమ్మకం లేదని , ఎన్నికలలో ఓటమి పాలయినప్పుడల్లా వారు ఇవిఎంలపై నిందలు మోపడం జరుగుతుందని విమర్శించారు. ఇప్పుడు జూన్ 4వ తేదీన కూడా ఇదే జరుగుందన్నారు. ఆ రోజు ఇద్దరు యువరాజులు రాహుల్, అఖిలేష్ యాదవ్ కూడబలుక్కుని విలేకరుల సమావేశం పెడుతారు. తమ ఓటమికి కారణం ఎవిఎంలే అని మరోసారి నిందిస్తారని, ఆ రోజు జరిగేది ఇదే అని అంతకు ముందు మహారాజ్‌గంజ్‌లో పార్టీ అభ్యర్థి పంకజ్ చౌదరి విజయానికి జరిగిన సభలో చమత్కరించారు. ప్రతిపక్షాలకు ప్రధాని అభ్యర్థి లేరని, వారికి ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు ఉంటారని వ్యాఖ్యానించారు. ఇదేమన్నా కిరాణాకొట్టా? 130 కోట్ల మందితో కూడిన దేశం, బహుళ ప్రధానుల పద్ధతి చెల్లనేరుతుందా? వారి పరాజయం తప్పదు, ఇవిఎంలపై నిందలూ తప్పవని స్పష్టం చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో 70 లోకసభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. 2014 నాటి ఎన్నికల రికార్డును తమ పార్టీ బద్దలు కొడతుందని తెలిపారు. ఈ సారి ప్రధాని మోదీని అనుకూల పవనాలు చాలా బలంగా వీస్తున్నాయన్నారు.

## 1200 మంది ఫోన్లు ట్యాప్ చేశాం..

ఆ రెండు గదుల్లోని సిబ్బందికి 17 కంప్యూటర్లు, ప్రత్యేక సర్వర్లు ఏర్పాటు చేసినట్లు వాంగ్మూలంలో ప్రణీత్‌రావు తెలిపారు. ముఖ్యంగా ప్రభాకర్?రావు రాజకీయ సంబంధమైన ప్రొఫైల్స్‌ను క్రియేట్ చేసే పనిని తమకు అప్పగించారన్నారు. బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకుల ప్రొఫైల్స్ క్రియేట్ చేయమని చెప్పేవారని తెలిపారు. ఇందుకోసం స్నేహితుడు, సామాజిక వర్గానికి చెందిన ఇన్‌స్పెక్టర్ గుండు వెంకట్రావు, చిన్ననాటి స్నేహితుడు బాలే రవి కిరణ్‌ను కూడా ప్రభాకర్‌రావు సాయంతో ఇంటిలిజెన్స్‌కు బదిలీ చేసుకున్నట్లు చెప్పారు. హెడ్ కానిస్టేబుళ్లు రఫీ, యాదయ్య. కానిస్టేబుళ్లు హరీశ్, సందీప్, మధుకర్ రావు ఉన్నారన్నారు. ప్రత్యేక ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకుని వాటి ద్వారా సుమారు 1000 నుంచి 1200 మంది ప్రొఫైల్‌లను క్రియేట్ చేశానని ప్రణీత్‌రావు వెల్లడించారు. అధికారికంగా మూడు, వ్యక్తిగతంగా మరో ఐదు చరవాణిలను ఉంచుకొని ప్రభాకర్‌రావు చెప్పిన వారిని ట్రాక్ చేసినట్లు చెప్పారు. 2022లో ప్రభాకర్‌రావు పదవీకాలం ముగియగా తెలంగాణ ప్రభుత్వం అతనని జూన్ 2023వరకు ఎస్ఐబీ చీఫ్‌గా మళ్లీ నియమించిందన్నారు. బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ఉండే వారి ప్రొఫైల్‌ను క్రియేట్ చేసి వారిని ట్యాప్ చేస్తూ మా బృందంతో కలిసి డబ్బులు సీజ్ చేశామన్నారు.

**ఎన్నికల కమిషన్‌కు అనుమానం రాకుండా..**

ఎన్నికల కమిషన్ నుంచి ఎటువంటి విమర్శలు రాకుండా వీటిని హవాలా డబ్బుగా రికార్డులో చూపించామని ప్రణీత్‌రావు వివరించారు. భుజంగ రావు, రాధాకిషన్ రావు, తిరుపతన్నలకు సమాచారన్ని అందించి కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలకు చెందిన డబ్బుపై ప్రధానంగా దృష్టి పెట్టినట్లు పేర్కొన్నాడు. ఇందుకు ఎంఎస్ కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ అందించిన సాఫ్ట్‌వేర్ వినియోగించినట్లు తెలిపారు. ఎవరినైతే టార్గెట్ చేశామో వారి సీడీఆర్, ఐపీడీఆర్, లోకేషన్ కోసం cat_usaer3id తో పాటు spsibintl-nodal@tspolice.gov.in ద్వారా రిక్వెస్ట్ పెట్టేవాళ్లమని తెలిపారు. ఫార్మేట్ చేసిన ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేసినట్లు వాంగ్మూలంలో ప్రణీత్‌రావు వెల్లడించారు.

## ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచారంతో పాటు పంచాయతీలు, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. టైగర్ రిజర్వ్ ఏరియాలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే పక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హరితనిధి కింద ఉన్న నిధులను సంబందిత వార్షక సంవత్సరంలోనే వినియోగించు కోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మైసమ్మ దేవాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ శాఖ అధికారులను సీఎస్ సూచించారు. ఈ కార్యక్రంలో అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఈ ఆర్.యం. డోబ్రియాల్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి, కమిషనర్ ఎండోమెంట్స్ హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే



మీ నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే మీ ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను' అని ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్ చాలా కీలకమని చెప్పారు. ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని, తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు. బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు. ఓబీసీల హక్కులను ఊడలాక్కుని ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనుకుంటోం దనన్నారు. ఓబీసీ సర్టిఫికెట్లను కోల్‌కతా కోర్టు రద్దు చేసిందని, జూన్ 1న వికసిత్ బెంగాల్‌కు ప్రజల ఓట్లే కీలకమని చెప్పారు. బెంగాల్ ప్రజలకు ఉద్దేశించిన అవకాశాలను చొరబాటుదారుల పరం కానున్నాయని మోదీ హెచ్చరించారు. సీఏఏను టీఎంసీ ఎందుకు టీఎంసీ వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. చొరబాటుదారులకు ఇక్కడ సుస్థిరస్థానం కల్పించాలనే ఆలోచనే ఇందుకు కారణమని మోదీ వివరించారు.

# సరిహద్దు వెంబడి చైనా సైనిక గ్రామాలు

**అక్సాయ్ చిన్, మే 29 (జనంసాక్షి) :**
డ్రాగన్ కంట్రీ కంత్రి పనులకు అడ్డుకట్ట పడటంలేదు. ఎప్పుడూ ఏదో ఒక రూపంలో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ప్రపంచంలోని అనేక దేశాలు చైనాపై గూఢచర్యం, హ్యాకింగ్ ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. మరోవైపు అరుణాచల్‌పై అడపాదడపా వాతం పట్టుకుని, మూర్ఛరోగిలా గిలాగిలా కొట్టుకోవడం చైనాకు అలవాటే పోయింది. నైన్టీన్ ఫిఫ్టీస్ తర్వాత హిందీ-చీనీ భాయీభాయీ అంటూ చాచానెహ్రూ ఇచ్చిన నినాదం.. ఆ తర్వాత వన్‌సైడ్ లవ్వుగా మిగిలిపోయింది. రెండు దేశాల మధ్య 3500 కిలోమీటర్ల సరిహద్దు వివాదం కారణంగా 1962లో చైనాతో నేరుగా యుద్ధమే చెయ్యాల్సి వచ్చింది. టిబెట్‌తోపాటు అరుణాచల్ కూడా తమదే అంటూ తమ ఇంటర్నేషనల్ మ్యాపుల్ని చూపించేది. ఇక్కడ భారత దేశంలోనే అతిపెద్ద బౌద్ధ మందిరం ఉన్న తవాంగ్ ఉత్తర భాగం కూడా తమదేనని చెప్పుకునేది చైనా. 1962 యుద్ధంలో గెలిచినా తవాంగ్ నుంచి వెనక్కు వెళ్లిపోయింది చైనా. ఆ తర్వాత భారత్ ఈ ప్రాంతంపై పూర్తిగా పట్టు సాధించింది. అయితే తాజాగా భారత్‌తో సరిహద్దుకు సమీపంలో డ్యూయల్ యూజ్ గ్రామాలను నిర్మించడంలో చైనా బిజీగా ఉంది. ఇది కాకుండా, సైనిక సౌకర్యాల నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది కంత్రీ కంట్రీ. నిర్జనమైన, ఎవరు చేరుకోలేని హిమాలయాలలో, చైనా భారతదేశంతో తీవ్ర వివాదాస్పద సరిహద్దులో వందలాది గ్రామాలను నిర్మిస్తోందని వాషింగ్టన్ థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ మే 16న ఒక కొత్త నివేదిక పేర్కొంది. జియోస్పేషియల్ డేటా ప్రొవైడర్ సెంటినెల్ హబ్ నుండి వచ్చిన ఉపగ్రహ చిత్రాలు 2022 - 2024 మధ్య దాని విస్తరణను చూపుతున్నాయి న్యూస్‌వీక్ పేర్కొంది. భారత్ విషయంలో చైనా తన



దమననీతిని ప్రదర్శిస్తునే ఉంది. ఇటీవల విడుదల చేసిన 2023 ప్రామాణిక మ్యాప్‌లో మొత్తం అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం, అక్సాయ్ చిన్ ప్రాంతమంతా తమ భూభాగమని చైనా ప్రకటించుకుంది. ఆగస్టు 28న విడుదల చేసిన ఈ మ్యాప్‌లో అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని దక్షిణ టిబెట్‌గా పేర్కొంది. 1962 యుద్ధంలో ఆక్రమించుకున్న అక్సాయ్ చిన్ ప్రాంతం తమదని చైనా పేర్కొంది. అంతే కాదు తైవాన్, వివాదాస్పద దక్షిణ చైనా సముద్రాన్ని కూడా తమ భూభాగమేనని మ్యాప్ ద్వారా చైనా చూపింది. చైనా సర్వేయింగ్, మ్యాపింగ్ పబ్లిసిటీ డే వేడుకల్లో భాగంగా చైనా ఈ మ్యాప్ విడుదల చేసింది. మరో వైపు అరుణాచల్ ప్రదేశ్ ఎప్పుడూ తమ భూభాగమేనని, అది ఎప్పటికీ అలాగే ఉంటుందని అనేక సందర్భాల్లో భారత్ స్పష్టం చేసింది. కానీ తాజాగా CSIS నివేదిక ప్రకారం అరుణాచల్ ప్రదేశ్ సమీపంలోని నాలుగు వేర్వేరు ప్రదేశాలలో సైనిక, ద్వంద్వ వినియోగ గ్రామ మౌలిక సదుపాయాల విస్తరణను చేపట్టినట్లు వెల్లడించింది. ఇది యారోతో పాటు జువాంగ్నాన్, మజిదున్‌కున్, కుయికియోంగ్ మెన్‌లలో సైనిక సౌకర్యాలను విస్తరించినట్లు వెల్లడించింది. అరుణాచల్ భారతదేశంలో అంతర్భాగమైన ప్రాంతం. అయితే చైనా దానిని తమ భూభాగంగా పేర్కొంటోంది. గ్రేజోన్ వ్యూహంతో సరిహద్దులో చైనా గ్రామాలను నిర్మిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు రహస్యంగా దూకుడు సైనిక దళాలను ఈ ప్రాంతంలో మోహరించవచ్చని హెచ్చరించారు. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ 2018 - 2022 మధ్య, చైనా 624 'జియోకాంగ్' గ్రామాలను నిర్మించిందని, ఇక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. భారత సరిహద్దులో సైనికుల మధ్య ఘర్షణ జరగడంతో ఉద్రిక్తత కొనసాగుతోంది. డిసెంబర్ 2020లో చైనా, భారత్ సైనికుల మధ్య యుద్ధం జరిగింది. 1962లో సరిహద్దు విషయంలో ఇరు దేశాల మధ్య యుద్ధం జరిగింది. గత మూడేళ్లుగా ఘర్షణలు కూడా పెరుగుతున్నాయి. సరిహద్దు వివాదానికి స్పష్టమైన పరిష్కారం లభించలేదని నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న సైనికీకరణ కారణంగా రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకుంటోంది. సరిహద్దు దగ్గర వేగంగా అభివృద్ధి చెందడం చైనా మౌలిక సదుపాయాల కల్పనకు నిదర్శనం. గతేడాది యారావో సమీపంలో కొత్త రోడ్డు, రెండు హెలిప్యాడ్‌లు కూడా నిర్మించారు. 3,900 మీటర్ల ఎత్తులో ఉన్న యారావోలో కఠినమైన వాతావరణ పరిస్థితులు ఉన్నందున, చైనా 2022 డిసెంబర్ నాటికి కొత్త భవనాలను నిర్మించగలిగిందని నివేదిక పేర్కొంది. టిబెటన్, హాన్ జనాభా కలయికతో చైనా సరిహద్దు ప్రాంతాలలో జనాభాను కూడా మారుస్తోందని నిపుణులు అంటున్నారు.

# నేటితో ముగియనున్న చివరిదశ ఎన్నికల ప్రచారం

- సాయంత్రం కన్యాకుమారి చేరుకోనున్న ప్రధాని
- వివేకానంద రాక్‌పై ధ్యానముద్ర వహించనున్న మోడీ
- ప్రధాని రాకతో భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం



**కన్యాకుమారి/కోల్‌కతా, మే 29 (జనంసాక్షి) :**
దేశవ్యాప్తంగా గురువారంతో ఎన్నికల ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఏడోదశ ఎన్నికలు జూన్ 1న జరుగనున్నాయి. ఇందులో ప్రధాని మోడీ పోటీ చేస్తున్న వారణాసి కూడా ఉంది. ఈ క్రమంలో ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ కన్యాకుమారిలో సేదదీరనున్నారు. మోడీ సందర్శనను పురస్కరించుకుని కన్యాకుమారిలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆయన భద్రత కోసం 2,000 మంది పోలీసులు, వివిధ భద్రతా ఏజెన్సీలతో మోహరించనున్నారు. స్వామి వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేసేందుకు ప్రధాని మోడీ గురువారం కన్యాకుమారి రానున్నారు. 2019లో కూడా ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ప్రధాని మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యానంలో కూర్చున్నారు. మే 30న లోక్‌సభ ఎన్నికల ప్రచారం పరిసమాప్తం అయిన సందర్భంగా ప్రధాని మోడీ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని బిజెపి నాయకులు తెలిపారు. మే 30 సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ సాయంత్రం వరకు ధ్యాన మండపం వద్ద 45 గంటల పాటు ధ్యానం చేస్తారని వారు తెలిపారు. ప్రఖ్యాత హిందూ ధర్మ ప్రచారకుడు, సాధువు స్వామి వివేకానంద ఈ ధ్యాన మండపంలోనే భారత మాత గురించి తన దార్శనికతను పొందారని ప్రజలు విశ్వసిస్తారు. మోడీ కన్యాకుమారి సందర్శనను పురస్కరించుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. రాక్ మెమోరియల్, బోట్ జెట్టీ, హెలిప్యాడ్, ప్రభుత్వ అతిథి గృహం వద్ద భద్రతా ఏర్పాట్లను తిరునల్వేలి రేంజ్ డిఐజి ప్రవేష్ కుమార్, ఎస్పి ఇ సుందరవదనం బుధవారం పర్యవేక్షించారు. ప్రధానికి చెందిన ప్రత్యేక భద్రతా బృందం కూడా ధ్యాన మండపం చేరుకుని భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసింది. హెలికాప్టర్ ల్యాండింగ్ పరీక్షలను కూడా జరిపింది. అంతర్జాతీయ పర్యాటక పటంలో ఉన్న కన్యాకుమారి, చుట్టుపక్కల దాదాపు 2,000 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు.

### చరిత్ర చెరిపేయొద్దు.. ఆనవాళ్లు మారొద్దు

అందించిన ఘనత బీఆర్‌ఎస్ సర్కారుకే దక్కుతుందన్నారు. దేశానికి అన్నంపెట్టే స్థాయికి ఎదిగిన తెలంగాణను కరువు క్షేత్రంగా మార్చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. రైతుల ఆగ్రహాన్ని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టగతుల్లేకుండా పోతుందని హెచ్చరించారు.

### ఉద్యమ స్ఫూర్తి ఉట్టిపడేలా.. రాష్ట్ర చిహ్నం, గీతం

ఖరారుచేశారు. మార్పులు, చేర్పులని కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి వివరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉర్రూతలూగించిన అందెశ్రీ గీతం 'జయ జయహే తెలంగాణ'ని ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్ర గీతంగా ప్రకటించగా, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరకల్పన చేశారు. అయితే ఇందుకు తగిన సమాచారం ఎక్కడా బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లను చేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర గేయం, చిహ్నంలో చిన్న చిన్న మార్పులు చేయనుంది. ఈ మార్పుల తర్వాత జూన్ 2న నూతనంగా ఆవిష్కరించనున్నారు.

### దైవాంశ సంభూతులు రాజకీయ అల్లర్లు సృష్టించరు

ఉన్నారు. ఎవరేమనుకున్నా.. విశ్వాసం వ్యక్తం చేసే వారిని బాధపెట్టకుండా చూడటమే నా కర్తవ్యం. ఆ దేవుడు నన్ను ఓ లక్ష్యం కోసం ఎంపిక చేసుకున్నాడని నేను నమ్ముతాను. ఆ లక్ష్యం నెరవేరిన తర్వాత నా పని పూర్తవుతుంది. అందుకే నేను ఆ భగవంతునికి పూర్తిగా అంకితం చేసుకున్నాను' అని అన్నారు. ఆ దేవుడు తన వ్యూహాల్ని బహిర్గతం చేయడని, తనతో పనులు చేయిస్తున్నాడని ఆయన చెప్పారు. ఈ వ్యాఖ్యలకు కౌంటర్‌గానే.. మమతా బెనర్జీ పైవిధంగా సెటైర్లు వేశారు.

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

కేజ్రీవాల్ దరఖాస్తు విచారణకు అర్హమైనది కాదు. ఇప్పుడు సీఎం కేజ్రీవాల్ జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుంది. మే 10న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. జూన్ 2న తీహార్ జైలులో లొంగిపోవాలని కోరారు. మే 17న పీఎంఎల్‌ఏ కేసులో అతని అరెస్టు చట్టబద్ధతపై సవాలు చేస్తూ ఈడీపై ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం, సుప్రీంకోర్టులోని మరో బెంచ్ కూడా కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించడానికి నిరాకరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్‌ను సంప్రదించాలని కోరింది. అరవింద్ కేజ్రీవాల్ అకస్మాత్తుగా ఆరేడు కిలోల బరువు తగ్గినందున అనేక వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్ వ్యవధిని ఏడు రోజులు పొడిగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. తిరిగి జైలుకు వెళ్లేందుకు కోర్టు నిర్దేశిరచిన జూన్ 2న కాకుండా జూన్ 9న లొంగిపోవాలని కేజ్రీవాల్ మే 26న దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు.

**మోడీ కొనసాగితే పుతిన్‌లాగే నియంతృత్వం : కేజ్రీవాల్**

ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అందుకే కాంగ్రెస్‌తో జతకట్టామని, ఇది శాశ్వతం కాదని స్పష్టంచేశారు. ప్రస్తుతం దేశంలో నియంత పాలన, గుండాగిరి నడుస్తుంది.. దీనికి చరమ గీతం పాడడం కోసమే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు పెట్టుకుందని ఆయన తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు శాశ్వతంగా ఉండదని ఈ సందర్భంగా కేజ్రీవాల్ కుండ బద్దలు కొట్టారు. బుధవారం మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ మాట్లాడారు. జూన్ 4వ తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో వెలువడ నున్నాయని.. అందులో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాల్లోనే కాంగ్రెస్ పార్టీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుందని గుర్తు చేశారు. పక్కనే ఉన్న పంజాబ్‌లో మాత్రం ఆప్, కాంగ్రెస్ పార్టీలు ప్రత్యర్థి పార్టీలుగానే బరిలో నిలిచామని ఆయన వివరించారు. దేశాన్ని రక్షించడం కోసం.. బీజేపీని ఓడించడం కోసమే కాంగ్రెస్, ఆప్‌లు కలిసి ఒక అభ్యర్థిని బరిలో దింపామని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అయితే పంజాబ్‌లో బీజేపీకి మనుగడ లేదన్నారు. అలాగే ఢిల్లీ మద్యం కేసు.. మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను డిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటుందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇక బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో.. దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు.

# ముంపు ప్రాంతాల రక్షణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ములుగు బ్యూరో, మే 29 (జనం సాక్షి):** జిల్లాలోని ముంపు ప్రాంతాల రక్షణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం గోవిందరావు పేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి షభరిష్ తో కలిసి సందర్శించారు. ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత వర్షం కాలంలో కురిసిన భారీ వర్షాలను అంచనా వేసి ప్రాజెక్ట్ నగర్ గ్రామం ముంపుకు గురి కాకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై గ్రామస్తులతో మాట్లాడారు, వాటికి సంబంధించిన పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేసి తమకు వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం వెంటనే పనులు ప్రారంభం ఔతాయని, ఎవరు ఆందోళన చెద్దవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ కే.నారాయణ, గోవిందరావు పేట మండల డిఈ సిహెచ్ శ్రీనివాస్ ,తాడ్వాయి మండల డిఈ సదయ్య,ఏఈ హర్షద్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు .

# ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, మే 29 (జనంసాక్షి):** ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో బుధవారం ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణం అంశాలు, వైద్య, టిజియండిసి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 63 ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టగా, 17 పూర్తి అయ్యాయని, 23 పురోగతిలో ఉన్నాయని, 9 నిధులు సమస్య వల్ల ప్రారంభం కాలేదని, ఇంకనూ 7 చేపట్టాల్సి ఉందని, 7 చోట్ల స్థల సమస్య ఉన్నట్లు తెలిపారు. వీటిలో 47 జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో చేపట్టినట్లు తెలిపారు. టెండర్ దాఖలు కాని వివరాలు అందచేయాలని ఆదేశించారు. 6 చోట్ల కేంద్రాలు నిర్మించాల్సి ఉందని, ప్రభుత్వానికి దీనిపై ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డిఎంఎస్టీ నిధులతో చేపట్టిన భవనాల నిర్మాణాలు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. బాగిర్తిపేట, చెన్నాపూర్, చిన్నకోడెపాక, రంగయ్యపల్లి గ్రామాల్లో జరుగుతున్న నిర్మాణాల్లో జాప్యానికి కారకుడైన కాంట్రాక్టరుకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. బుద్ధారం, చల్లగరిగలో శిథిలావస్థలో ఉన్న భవనాలు తొలగించి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణం పూర్తయిన భవనాలకు సంబంధిత మెడికల్ అధికారి నుండి ధృవీకరణలు తీసుకోవాలని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పర్యవేక్షణ శాఖలు, ఇప్పటి వరకు యంబి నమోదులు, చెల్లించిన బిల్లులు, పెండింగ్ బిల్లులపై నివేదిక ఇవ్వాలని తెలిపారు. స్థల సమస్య ఉన్న వాటికి రెవిన్యూ అధికారుల సమావేశంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అట్టి సమావేశానికి హాజరు కావాలని వైద్యాధికారులకు సూచించారు. తాడిచర్ల, మహాముత్తారంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ నివాస గృహాల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, టిజియండిసి డిఈ నాగిరెడ్డి, పంచాయతీ రాజ్ డిఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టోల్లోని హామీలు అవినీతి పరిధిలోకి రావు

- సుప్రీమ్ కోర్టు స్పష్టీకరణ హర్షణీయం : నేదునూరి కనుకయ్య



**హైదరాబాద్, మే 29 (జనంసాక్షి) :** రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోల్లో ఇచ్చే హామీలు ఎన్నికల చట్టాల పరిధిలోకి రావని సుప్రీమ్ కోర్టు స్పష్టం చేయడం హర్షణీయమని జస్టిస్ 'నాంపల్లి' కుమారయ్య' లా కాలెజీ 'కరీంనగర్' సంస్థాపక మాజీ కరస్పాండెంట్ తెలంగాణ ఎకానమిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య అన్నారు. తెలంగాణ ఎకానమిక్ ఫోరం రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్‌లో 'రాజకీయ పార్టీలు –మ్యానిఫెస్టోలు' ఎన్నికల చట్టాలు – ఓటర్ల పాత్ర' అనే అంశంపై జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన జస్టిస్ 'నాంపల్లి కుమారయ్య 'లా 'కాలేజీ కరీంనగర్ ఫౌండర్, మాజీ కరస్పాండెంట్, తెలంగాణ ఎకానమిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించటానికి రాబోయే ఐదేళ్లలో చేపట్టే కార్యక్రమాలను హామీలను ప్రస్తావిస్తూ ఎన్నికల మ్యానిఫెస్టోలను విడుదల చేయడం రాజకీయ పార్టీల సంప్రదాయమని అన్నారు. కర్ణాటకలోని చామరాజపేట ఎంఎల్ఏ జమీర్ అహ్మద్ ఖాన్ (కాంగ్రెస్) ఎన్నికను సేవలు చేస్తూ నియోజక వర్గ ఓటరు శశాంక వేసిన పిటిషన్ సుప్రీమ్ కోర్టు కొట్టివేసింది. కర్ణాటక ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని హామీలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేవేనని పిటిషనర్ పేర్కొనడం అలాంటి హామీలు చేయడం ఎన్నికల్లో అవినీతికి పాల్పడిన కిందికి వస్తుందన్న పిటిషనర్ వాదన సరైంది కాదని జస్టిస్ సూర్యకాంత్ జస్టిస్ కేవి విశ్వనాథ్ ధర్మాసనం అభిప్రాయ పడడం అభినందనీయం అని నేదునూరి కనకయ్య వ్యాఖ్యానిస్తూ రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాల అమలుకు అవసరమయ్యే పెట్టుబడులు ఆర్థిక వనరుల సమీకరణకు అనుసరించే ఆర్థిక విధానం ఐదేళ్ల కాలములో ప్రతి యేటా అమలుచేసే కార్యక్రమాల కార్యాచరణ అమలుకు అనుసరించే అభివృద్ధి వ్యూహాలను ముందుగానే ప్రకటించాలని నేదునూరి కనకయ్య సూచించారు. తెలంగాణ ఎకానమిక్ ఫోరమ్ రాష్ట్ర' ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని హామీలకు అంశాలకు చట్టబద్ధత కల్పిస్తూ ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేపట్టాలని ఎన్నికల కమిషన్' న్యాయ కమిషన్ సమగ్ర ఎన్నికల సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు విధిగా అమలు చేసేట్లు చట్టాలను రూపొందించాలి అప్పుడు మాత్రమే పాలకుల్లో పారదర్శనికత జవాబుదారీతనం పెరిగి అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువ అవుతాయి' చట్ట సభ సభ్యుల్లో బాధ్యతాయుత ప్రజాస్వామ్య వ్యవస్థ పరిడవిల్లి సామాజిక 'ఆర్థిక పంపిణీ న్యాయం సిద్ధిస్తుందని అన్నారు. తెలంగాణ ఎకానమిక్ ఫోరం ముఖ్య' సలహాదారులు డాక్టర్' దశ్రతం మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సామాజిక మాధ్యమాలలో ప్రత్యర్థులను కించ పరిచే పోస్టులు ప్రకటనలు చేయడం మీధ ప్రదర్శించే పోటీ తత్వాన్ని ఎన్నికల సమయములో ప్రజలకు ఇచ్చిన హామీలు మ్యానిఫెస్టోలో ని అంశాల అమలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు. తెలంగాణ జనసత్తా అధ్యక్షులు ముధుగంటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సీఈసీ నేరచరితులు అభ్యర్థిత్వాన్ని రద్దు చేసే సమగ్రమైన ఎన్నికల సంస్కరణలు న్యాయ సంస్కరణలు చేపట్టాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించే చట్టాలు అమలు చేసినపుడు మాత్రమే ధన రాజకీయాలు అంతరించి సామాన్యుడు చట్ట సభల్లోకి ప్రవేశిస్తారని అన్నారు. సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ' ఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సి.ఇ.సి రాజకీయ పార్టీలు జారీ చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను అమలు చేయని పార్టీ/ అభ్యర్థిపై చట్ట పరమైన చర్యలు తీసుకునేట్లు ఎన్నికల చట్టాలు సంస్కరణలు చేపట్టాలని కోరారు. తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర 'ఉపాధ్యక్షులు' బి సుధాకర్ 'మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో నాయకులు బూతు పదాలు వాడకుండా నిషేధించాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. తీర్మానం ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ నియమావళిని ఉల్లంఘించిన రాజకీయ పార్టీల పై అభ్యర్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజకీయ హింసను 'హింసాత్మక ఘటనలు .జరుగకుండ ఎన్నికల కమిషన్ సమగ్రమైన పాలన చట్ట బద్ధమైన సంస్కరణలు చేపట్టాలని తీర్మానిస్తూ సీఈసీకి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎకనామిక్ ఫోరం ' సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక సభ్యులు రమేష్ 'మహేందర్ మహేష్, బాలకృష్ణ, సుధాకర్ టి, వి సామి, రాజు నరసింహారావు, విజయ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కమిషనర్ సింగరేణిలో పర్యటించాలి



- కాంట్రాక్టు కార్మికులకు పూర్తిస్థాయిలో అమలు కాని కార్మిక చట్టాలు
- ఆర్థికంగా నష్టపోతున్న కాంట్రాక్టు కార్మికులు
- ఎస్సికేఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

**నస్పూర్, మే 29 (జనంసాక్షి) :** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు పూర్తి స్థాయిలో పరిష్కారం కావాలంటే లేబర్ కమిషనర్ సింగరేణిలో పర్యటించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియా లోని ఇందారం ఉపరితల గని ఆవరణలో బ్లాస్టింగ్ కాంట్రాక్టు కార్మికులు ఏర్పాటుచేసిన ద్వార సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కార్మిక చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వల్ల అనేక విధాలుగా నష్టపోతున్నారని అన్నారు. ముఖ్యంగా ఓబీలలో పనిచేస్తున్న బ్లాస్టింగ్, వోల్వో డ్రైవర్ లు,డంపర్ ఆపరేటర్లకు సరైన సౌకర్యాలు లేక,కనీస వేతనాలు అమలు కాక,కార్మిక చట్టాలు తెలియక ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. లేబర్ కమిషనర్ సింగరేణి వ్యాప్తంగా పర్యటించి కాంట్రాక్టు కార్మికులకు కార్మిక చట్టాలు,కనీస సౌకర్యాలు ఏ విధంగా అమలవుతున్నాయో పూర్తిస్థాయిలో తెలుసుకొని,వాటిని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

- జూనియర్ సివిల్ జడ్జి శ్యాం ప్రసాద్



జగిత్యాల్ బ్యూరో , మే 29 ,( జనం సాక్షి) ప్రజలు చట్టాలపై, భారత రాజ్యాంగం పై అవగాహన పెంపొందించుకోవాలని చైతన్య వంతులు కావాలని ధర్మపురి కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాం ప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చెక్కల్ల గ్రామంలో బుధవారం ప్రజలతో చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జ్ శ్యాం ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ ప్రజలకు వివిధ చట్టాల గురించి, సెక్షన్ల గురించి, నేరాల పై పడే శిక్షల గురించి, భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. చట్టాలు తెలిస్తే ఎలాంటి నేరాలు జరగవని వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రౌతు రాజేష్, వైస్ ప్రెసిడెంట్ రామడుగు రాజేష్, జాయింట్ సెక్రెటరీ మామిడాల శ్రీకాంత్, ట్రెజరర్ జాజాల రమేష్, స్పోర్ట్స్ సెక్రటరీ బత్తిని ఇంద్రకరణ్, గజ్జల రాజు, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అన్యాయం చేస్తోంది బీజేపీయే..

- ఈడబ్లూఎస్ లో అన్ని వర్గాల ప్రజలకు అవకాశం కల్పిస్తాం.
- రామమందిర నిర్మాణం న్యాయ వ్యవస్థ తీర్పుకు అనుగుణంగానే నిర్మించారు.
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో, మే 29 (జనం సాక్షి) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎం పి అభ్యర్థి, తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధాని హెూదాలో సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా, మత విద్వేషాలు రెచ్చ గొట్టే లా మాట్లాడుతున్నారని, సమాజాన్ని చిల్చెలా ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిదే భారతీయ జనతా పార్టీ అని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలపై మొసలి కన్నీరుకారుస్తూ అన్యాయం చేస్తోందని , సామాజికంగా వెనకబడిన వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను మోడీ కాలరాస్తున్నరని, ఆర్థిక వెనకబాటుతనం ఆధారంగా 103 రాజ్యాంగ సవరణ ద్వారా ఈడబ్లూఎస్ లో సామాజికంగా వెనకబడిన ఎస్సీ, ఎస్టీ, ఒబీసీలను తొలగించారనీ,ఈ డ బ్లూ ఎస్ కింద ఎక్కువగా ముస్లిం లే రిజర్వేషన్ పొందుతున్నారనీ, ఎస్సీ ఎస్టీ లు, బీ సీ లకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది అంటూ అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తోంది నరేంద్ర మోడీ అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక వెనక బాటు తనం పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్ కల్పించింది అని గుర్తు చేశారు. బిజెపి ఆర్థిక వెనకబాటుతనం ఆధారంగా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కల్పిస్తోందనీ, హిందువుల మెప్పు పొందేందుకు ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తా అంటున్నారు. ఆర్థికంగా వెనకబడిన కులం, మతం బేదభావం లేకుండా ఇప్పటికైనా ప్రధాని మోడీ ఈ డ బ్లూ ఎస్ లో అందరికీ అవకాశం కల్పించాలి అని జీవన్ రెడ్డీ డిమాండ్ చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఈ డ బ్లు ఎస్ రిజర్వేషన్ లో మార్పులు చేస్తుందని అన్నారు. ఈ డ బ్లూ ఎస్ కేటగిరీ నుండిదూరం చేసిన అన్ని వర్గాల ప్రజలకు ఇండియా కూటమి ప్రభుత్వం ఈడబ్ల్యుఎస్ కేటగిరీ లో అవకాశం కల్పిస్తామని, 1986 లో అప్పటి ప్రధాన మంత్రి కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అయోధ్య రామాలయం తలుపులు తెరిచారు. 1989 లో శిలా న్యాస్ చేశారు. న్యాయ వ్యవస్థ తీర్పు కు అనుగుణంగా అయోధ్యలో రామ మందిరం నిర్మించబడింది. ఇది ఎవరికీ ఘనత కాదని జీవన్ రెడ్డీ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కు కెసిఆర్ పూర్తి బాధ్యుడని , కెసిఆర్ కుప్పకూలడానికి స్వయం కృపాదికారమే అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ఉమ్మడి జిల్లాలో నకిలీ వైద్యుల గుర్తింపు

- పలువురిపై కేసులు నమోదు చేసిన అధికారులు



**నల్లగొండ, మే29 (జనంసాక్షి) :** నల్గొండ, సూర్యాపేట జిల్లాలో తెలంగాణ వైద్య మండలి సభ్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం, నకిలీ వైద్య వ్యవస్థ ద్వారా వైద్య పరంగా.. ఎటువంటి విద్యార్హత లేకుండా పేద ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకొని నిలువు దోపిడీ చేస్తున్న వచ్చి రాని వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులను గుర్తించి చట్టం ప్రకారం తెలంగాణ వైద్య మండలి అధికారులు కేసులు నమోదు చేశారు. ఎటువంటి విద్యార్హత లేకుండా ఎంబీబీఎస్ వైద్యుల స్థాయిలో ఆర్ఎంపీ, పీఎంపీ అని బోర్డు పెట్టుకొని స్థాయికి మించి, పరిధి దాటి వైద్యం చేస్తున్న 55 మంది నకిలీ వైద్యులపై ఔఓఅ చట్టం 34, 54 ప్రకారం కేసులు నమోదు చేయనున్నారు. వీరందరు ఎటువంటి విద్యార్హత లేకుండా విచ్చలవిడిగా ఆంటిబయోటిక్, స్టేరాయిడ్ ఇంజక్షన్, కొన్ని సెంటర్లలలో గర్భ విచ్చిత్తి టాబ్లెట్స్, ఆపరేషన్ థియేటర్స్, రహస్య గర్భ విచిత్తి సంబంధిత పరికారాలను గుర్తించారు. కాగా.. నకిలీ డాక్టర్లపై తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి చర్యలు చేపట్టింది. ఎలాంటి అర్హత లేకుండా చాలా మంది వైద్యులుగా చలామణి అవుతున్న క్రమంలో సీరియస్ యాక్షన్ తీసుకుంటుంది. ఇప్పటికే హైదరాబాద్ లో పలుచోట్ల నకిలీ క్లినిక్ లపై అధికారులు సోదాలు చేపట్టారు. తాజాగా.. నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో సోదాలు నిర్వహించారు.

# స్వాతి మృతికి కుట్ర చేసిన నిందితుడి అరెస్టు

**పాలకుర్తి, మే 29 (జనంసాక్షి):** గర్భవతి గుగులోతు స్వాతి మృతికి కుట్ర చేసిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు పంపామని పోలీసులు తెలిపారు. పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పాలకుర్తి మండలంలోని నర్సింగాపురం తండాకు చెందిన గుగులోతు స్వాతి 20 24 ఫిబ్రవరి 23న తన ఇంటి పక్క గల మరో ఇంటిపై ఉన్న రేకులపై బట్టలు ఆరవేస్తుండగా విద్యుత్ గా దానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. గర్భవతి గుగులోతు స్వాతి మృతి చెందడంతో ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ మృతురాలి భర్త రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా గత రెండు రోజుల క్రితం ఎస్సై లింగారెడ్డి విచారణలను చేపట్టగా మృతురాలు స్వాతి తన ఇంటి పక్క గల భూక్య యాకూబ్ రేకుల ఇంటిపై ఉతికిన బట్టలు ఆరవేసేదని తెలిపారు. యాకూబ్ మృతురాలితో పలుమార్లు గొడవ పడేవాడని విచారణలో తేదీ ఉందని తెలిపారు. గర్భవతి స్వాతిని చంపేందుకు యాకోబు ఉద్దేశపూర్వకంగా కుట్ర చేసి తన ఇంట్లో ఉన్న విద్యుత్ వైర్లను రేకులకు అమర్చాడని తెలిపారు. యాకూబ్ చేసిన కుట్రతో స్వాతి బట్టలు ఆరవేస్తూ అక్కడికక్కడే మృతి చెందిందని వివరించారు. గర్భవతి స్వాతి మృతికి కారణమైన యాకూబ్ విచారణ అనంతరం అరెస్టు చేసి రిమాండ్ కు పంపామని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమంలో నల్ల సూర్యులు!

*ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో నల్ల సూర్యులదే ప్రధాన పాత్ర అనక తప్పదు! ఎన్నో హక్కుల పోరాటాల్లో రాటు దేలిన,ఎన్నో ప్రాణ త్యాగాలతో ఎర్ర బారిన నేల తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహారించింది. సింగరేణి కార్మికులు లేకుంటే అసలు తెలంగాణ వచ్చేదే కాదు. ఇది నేల మీది నిజం!సత్యం! నల్ల నేల నుంచి వయా ఢిల్లీ నోయిడా దాకా సింగరేణి కార్మికులు తెలంగాణ కోసం గర్జించారు. తొలి, మలి దశల్లోను మా బొగ్గు గని కార్మికుల పాత్ర ను ఎవరు కాదనలేరు!మడిమ తిప్పని పోరు చేశారు.మొదటి సారి తెలంగాణ ఇవ్వడానికి కారణం అయిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో పది ఏండ్ల తెలంగాణ ఏర్పాటు సంబరాలు జూన్ 2 న నిర్వహించడం జరుగుతున్నది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేత్రుత్వం లో ఈ ఉత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు.*












ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

కాంగ్రెస్ పార్టీ కి విభజన వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయంగా నష్టం జరుగుతుంది అని తెలిసి కూడ మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఎంతమంది అడ్డుపడ్డప్పటికి, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి రాజీనామా చేసినా తెలంగాణ బిల్లు పాస్ చేయించి ఇచ్చారు. సోనియమ్మ మేలు తెలంగాణ ఎన్నటికీ మర్చి పోదు! బీజేపీ నేత మాజీ మంత్రి దివంగత సుష్మా స్వరాజ్, ప్రమోద్ మహాజన్ లాంటి వారి మద్దతు మర్చి పోలేనిది.సెప్టెంబర్ 13, 2011 దేశంలోనే ఒక ప్రభుత్వ రంగ సంస్థలో రాజకీయ డిమాండ్ అయిన ప్రత్యేక రాష్ట్రం కోసం సమ్మె ప్రారంభమైన రోజు. అప్పటి ఉద్యమ నేత, ప్రస్తుత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు, తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం తదితరుల మార్గదర్శనంలో సకల జనుల సమ్మెకు తెలంగాణ జేఏసీ పిలుపునిస్తే ఆర్టీసీ వాళ్లకన్నా ముందు సింగరేణి కార్మికులే సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మె 35 రోజుల పాటు కొనసాగింది. ప్రత్యేక తెలంగాణ పోరాటంలో సింగరేణి కార్మికులు మొదటి వరుసలో నిలబడ్డారు. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. తెలంగాణ ఉద్యమం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్ష భగ్నం అరెస్టు అనంతరం జరిగిన శ్రీకాంతాచారి ఆత్మహత్యతో ఉద్యమం వేడెక్కింది. శ్రీకాంతచారి ఆత్మహత్యకు తల్లడిల్లిపోయిన నల్ల నేలలో బొగ్గు గని కార్మికులు స్వచ్ఛందంగా ఒక రోజు సమ్మెకు దిగారు. హైదరాబాద్ యూటీ ప్రతిపాదనను వ్యతిరేకస్తూ హైదరాబాద్ కోసం కూడా వారు సమ్మెకు దిగారు. శ్రీకృష్ణ కమిటికి వ్యతిరేకంగా రెండు రోజులు సమ్మె చేశారు. ఇలా సకల జనుల సమ్మెకంటే ముందు సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా ఏడుసార్లు సమ్మెకు దిగిన దాఖలాలున్నాయి. సకల జనుల సమ్మె కు మార్గ దర్శకులు సింగరేణి కార్మికులే!

## మన్మోహన్ సింగ్ పిలుపు!

సకల జనుల సమ్మె జరుగుతున్న సందర్భంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ ను సింగరేణి జేఏసీ నాయకులను అప్పటి తెలంగాణ జేఏసీ చైర్మన్, ప్రస్తుత టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, సింగరేణి జేఏసీ చైర్మన్ గా నన్ను, కెంగర్ల మల్లయ్య ను సైతం పిలిపించి సమ్మెను విరమించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మొత్తం దక్షణ భారతదేశంలో సమ్మె ప్రభావం తీవ్రంగా పడిందని పరిశ్రమలు మూత పడుతున్నాయని, విధ్యుత్ కు ఇబ్బందులు అవుతున్నాయని, ఢిల్లీ, నోయిడా వరకు సమ్మె సెగలు వ్యాపించాయి అని పేర్కొనడం జరిగింది. అంటే బొగ్గు గని కార్మికుల సమ్మె ప్రభావం ఏ విధంగా పడిందో ఇక్కడ స్పష్టమైపోతుంది. అప్పటి ఉద్యమ నేత, కేసీఆర్ తెలంగాణ కోసం నిరాహార దీక్షకు కూర్చున్నప్పుడు ఆయన అరెస్టును నిరసిస్తూ కూడా మొట్టమొదటిసారి సమ్మెకు దిగింది కూడా బొగ్గు గని కార్మికులే. అందుకే కేసీఆర్ సీఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత సింగరేణి కార్మికులకు సకల జనుల సమ్మె జీతాన్ని ప్రకటించి, చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నారు. తెలంగాణ ఇంక్రిమెంట్ను కూడా బొగ్గు గని కార్మికులకు ఇవ్వడం జరిగింది.

## 35 శాతంకు వాటా పెంచిన కేసీఆర్!

ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు 10 శాతం వాటాతో ప్రారంభించిన లాభాల వాటా బోనస్ ను ఆ తర్వాత సీఎం వైఎస్. రాజశేఖర్ రెడ్డి, రోషయ్య, కిరణ్కుమార్ రెడ్డి కూడ ఇచ్చుకుంటూ, పెంచుకుంటూ పోయారు. కెసిఆర్ 27 శాతం ఇచ్చారు. తరువాత వరుసగా పెరుగుతూ అది 2022-23 ఆర్థిక సంవత్సరానికి వచ్చే సరికి 35 శాతం పెంచి ఇచ్చే పరిస్థితి వచ్చింది.అయితే ఈ ఉద్యమంలో సింగరేణి ప్రాంతంలో తీవ్ర నిర్బంధానికి గురైన, అరెస్టులకు గురైన ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న వారెవ్వరికి కూడా గత బిఆర్ఎస్ పాలనలో భాగస్వామ్యం ఇవ్వలేదు! ఉద్యమకారులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారు. ఆ అసంతృప్తి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లోనూ బొగ్గు బావుల్లో ఇంకా కొనసాగుతూనే ఉంది. బొగ్గు గని కార్మికులకు ఐటీ మాఫీ చేయాలని, అసెంబ్లీలో తీర్మాణం చేసి సీఎం కేసీఆర్ కేంద్రానికి ఎలా పంపించారు. ఇది ఉమ్మడి రాష్ట్రం నుంచి కూడ జరుగుతున్నదే, కానీ ఫలితం లేదు. కనీసం కోల్ ఇండియా లో ఇస్తున్న పెర్క్ మీద ఐటి రీఎంబర్స్మెంట్ లేదు.

## ఇన్వాలిడేషన్ లో న్యాయం జరగాలి!

బొగ్గు గని కార్మికుల పిల్లల కోసం డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ను అమలు చేస్తున్నప్పటికి ఇన్వాలిడేషన్లో జరుగుతున్న అక్రమాలు కనీసం 80 శాతం కూడా మెడికల్ బోర్డుకు పెట్టుకున్న వారికి న్యాయం జరగకపోవడంతో కొంత అసంతృప్తి ఉంది.అలాగే రెండు సంవత్సరాల కనీస సర్వీస్ లేదని తీవ్ర అనారోగ్యంతో అన్ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ఇవ్వకుండా, కోర్టు వారికి కూడా న్యాయంగా ఉద్యోగాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికి దానిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న యాజమాన్యం విధానాలను సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి పట్టించుకొని న్యాయం చేయాలని కార్మిక వర్గం కోరుతుంది. సకల జనుల సమ్మె సాక్షిగా తెలంగాణా ఏర్పాటు చేయడం కోసం ఎన్నో త్యాగాలు చేసిన బొగ్గు గని కార్మికులంటే సీఎం కు ప్రేమ ఉన్నప్పటికి చాలా విషయాలలో కార్మిక వర్గం వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు, ఆయన దృష్టికి వెళ్లడం లేదని కూడా కార్మికులు పేర్కొంటున్నారు. సకలజనుల సమ్మె సింగరేణి జేఏసీ నాయకత్వంలో జరిగింది. టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్, బీఎంఎస్, టీఎన్టీయూసీ, ఐఎఫ్టియూ, ఎస్సీ, ఎస్టీ కార్మిక సంఘం, ఉద్యోగుల సంఘం ఇలా ఎన్నో కార్మిక సంఘాలు కలిసి వచ్చాయి. సింగరేణి జేఏసీకి చైర్మన్ గా నేను, కోఆర్డినేటర్ గా మాదాసు రామ్మూర్తి, ఆయా కార్మిక సంఘాల నాయకులు కెంగర్ల మల్లయ్య, రియాజ్ అహ్మద్, బి. సంపత్కుమార్, కనకరాజు,వాసిరెడ్డి సీతారామయ్య, బి. వెంకట్ రావ్, టీ. శ్రీనివాస్, పులి రాజిరెడ్డి,తదితరులు ఇలా ఇంకా ఎందరో జేఏసీ ఇంచార్జి లుగా, కన్వీనర్ లు గా హెచ్.రవీందర్, పాషా,ఏబూసి ఆగయ్య,గోసిక మల్లేష్ భాగస్వాములుగా ఉన్నారు.

## ఎందరో పాల్గొన్న ఉద్యమం!

అప్పటి శాసనసభ్యులు నల్లాల ఓదెలు, జి. అరవిందరెడ్డి, గుండా మల్లేష్ లు సింగరేణి కార్మికులకు పూర్తి మద్దతు తెలిపి సమ్మె సందర్భంగా జరిగిన పలు కార్యక్రమాలలో నేరుగా పాలుపంచుకున్నారు.అప్పటి ఎంపీ, ప్రస్తుత చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అప్పటి కాంగ్రెస్ ఎంపీలు పొన్నం ప్రభాకర్, మధుయాష్కి, రాజగోపాల్ రెడ్డి, మంద జగన్నాధం లాంటి వారితో కలిసి రాజీనామా చేశారు. అరెస్ట్ అయ్యారు.మాజీ కేంద్ర మంత్రి కాకా గడ్డం వెంకటస్వామి సిడబ్ల్యూసి సమావేశాన్ని తెలంగాణ కోసం బహిష్కరించారు. జయశంకర్ సార్,కోదండరాం సార్, కాకా వెంకటస్వామి, వివేక్ వెంకట స్వామి లతో వివేక్ ఇంటిలోనే పలుమార్లు సమావేశం అయి ఉద్యమం చర్చలు చేసే వారు, ఈ సమావేశాల్లో నేను కూడ పాల్గొనే వాడిని! అందరి పాత్ర ప్రశంసనీయం.

## యూనియన్ ల నేతల మీద కేసులు!

యూనియన్ల నాయకులు, కార్యకర్తలపైన ఎక్కువ కేసులు నమోదు అయ్యాయి.నిరంతరం అరెస్టులు జరిగేవి. సింగరేణి కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ వద్ద కూడ ధర్నా నిర్వహించారు. కోల్ బెల్ట్ లోని జర్నలిస్ట్ ల ఆధ్వర్యంలోను ఢిల్లీలో ధర్నా నిర్వహించాము.ఈ పోరాటంలో అన్ని కార్మిక సంఘాల నాయకులు అందరు పాలు పంచుకోవడం, పోరాటాలలో అరెస్టులు కావడం జరిగింది. ప్రొఫెసర్ కోదండరాం, మల్లేపల్లి లక్ష్మయ్య, ఎమ్మెల్సి దేశపతి శ్రీనివాస్, మాజీ ఫిషరీస్ బోర్డు చైర్మెన్ పిట్టల రవీందర్, అప్పటి ఎంపీలు వివేక్ వెంకట్ స్వామి, మధు యాష్కి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, ప్రజా యుద్ధ నౌక గద్దరన్న, తదితరులు పలుమార్లు కోల్ బెల్ట్ ప్రాంతాన్ని సందర్శించి సభలు, సమావేశాలలో పాలు పంచుకోవడం జరిగింది. సింగరేణి వ్యాప్తంగా సింగరేణి జేఏసీ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను సమన్వయం చేస్తూ జేఏసీ బాధ్యునిగా నేను ముందుకు కదలడం జరిగింది.సింగరేణి జేఏసీ కో ఆర్డినేటర్ గా మాదాసు రామ్మూర్తి చాలా కీలకంగా వ్యవహరించారు. అయన కూడా పలు మార్లు అరెస్ట్ అయ్యాడు.,విద్యావంతుల వేదిక నాయకుడు గురిజాల రవీందర్రావు, హెచ్చెమ్మెఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్,ఐఎన్టీయూసీ అప్పటి వర్కింగ్ ప్రెసిడెంట్, ఇప్పటికి టీబి జి కె ఎస్ అధ్యక్షులు బి. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్,అప్పటి ఏఐటీయూసీ అధ్యక్షుడు వై. గట్టయ్య, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్యలతో పాటు బీఎంఎస్ నేతలు పులి రాజిరెడ్డి, రాజ నరేందర్,టీబిజికెఎస్ నేతలు కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి,ఐఎఫ్ఎయూ నుంచి టి. శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ సంఘం నుంచి పులి మోహన్, తెలంగాణ ఉద్యోగుల సంఘం నుంచి శ్రీపతి రాజగోపాల్, కొత్తగూడెం జేఏసీ నుంచి డాక్టర్ శంకర్ నాయక్, మాధవ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, ఆయా ప్రాంతాల నాయకులు చిప్ప నర్సయ్య, వెంకటస్వామి, కాంపెల్లి సమ్మయ్య, సిద్దంశెట్టి రాజమౌళి, ఖలీందర్ ఖాన్, వీరభద్రయ్య, మల్లారెడ్డి, సురేందర్ రెడ్డి,లెక్కల విజయ్, ఎండి. అబ్బాస్, గని కార్మికుల సంఘం నుంచి చాంద్పాషా, జేఏసీ కన్వీనర్లు హనుమాండ్ల రవీందర్, గోషిక మల్లేష్, ఏబూసి ఆగయ్య, వంశీ, రిటైర్డ్ కార్మికుల సంఘం నేత లక్కర్సు ఆగయ్య, పలు యూనియన్ల నాయకులు పార్వతి రాజిరెడ్డి,గట్టయ్య,జె. రవీందర్, సంపత్, ఒ. రాజశేఖర్, దివంగత బంటు సారయ్య, పొనగంటి భానుదాసు, సురేందర్ రెడ్డి, పెద్దపల్లి కోటిలింగం, సత్యనారాయణ, ప్రముఖ రచయితలు, కళాకారులు సుందిల్ల రాజన్న, అంతడుపుల నాగరాజు, దమ్మాల శ్రీనివాస్, ఎస్. ప్రభాకర్, స్వామి, జాకబ్, లక్ష్మినారాయణ, రాజయ్య, ఎస్. ప్రభాకర్ ఇలా ఎంతో మంది సింగరేణి జేఏసీ ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. సింగరేణి జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సింగరేణి యాత్రలో అప్పటి తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రజాయుద్ధనౌక గద్దర్, అప్పటి తెలంగాణ జేఏసీ కో చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి, మాజీ మంత్రి బోడ జనార్ధన్, అప్పటి శాసనసభ్యులు నల్లాల ఓదెలు, జి. అరవిందరెడ్డి,జనార్ధన్ రెడ్డి,సీపీఐ మాజీ శాసనసభపక్ష నేత గుండా మల్లేష్, సోమారపు సత్యనారాయణ, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ, చెన్నూర్ ఎమ్మెల్యే,జి. వివేకానంద్, మాజీ మంత్రి, బెల్లంపల్లి ఎమ్మెల్యే జి. వినోద్, ప్రస్తుత ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ప్రముఖ జర్నలిస్టులు పాశం యాదగిరి, కె. శ్రీనివాస్, మల్లేపల్లి లక్ష్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, రహమాన్, విరాహత్, క్రాంతిలతో పాటు ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల నాయకులు ఇలా ఎందరో సింగరేణిలో జరిగిన తెలంగాణ మహెూద్యమంలో పాలు పంచుకున్నారు. వందల మందిపై పదుల సంఖ్యలో కేసులు కూడా నమోదు అయ్యాయి. కార్మికులు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఇందులో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు, మహిళ సంఘాలు, విద్యార్థి సంఘాలు కూడా ఈ ఉద్యమంలో పాల్గొన్నాయి. మహిళలు వంట వార్పు, ఇండ్లకు తాళాలు వేసి ఇంటి ముందు దీక్షలు లాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారు. సారా వ్యతిరేక, మద్యం వ్యతిరేక పోరాట స్ఫూర్తిదాతలైన సింగరేణి ప్రాంత మహిళలు తెలంగాణ ఉద్యమంలో అరెస్టులకు కూడా గురైన దాఖలాలున్నాయి. తెలంగాణ ఏర్పడటానికి ముఖ్య కారకులైన బొగ్గుగని కార్మికులు ఢిల్లీకి సైతం వెళ్ళి జంతర్ మంతర్లో ధర్నా నిర్వహించిన దాఖలాలున్నాయి.

## సంఘాల, అధికారుల పాత్ర!

ఒక జర్నలిస్టుగా, మాజీ బొగ్గుగని కార్మికునిగా, సింగరేణి జేఏసీ చైర్మన్ గా నల్ల సూర్యుల పోరు లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదని స్పష్టంగా చెప్పక తప్పదు. ఎన్నో వర్గాల అప్పటి సింగరేణి సీఎండీ, మాజీ రాష్ట్ర ప్రభుత్వ సీఎంఓ ముఖ్యకార్యదర్శిగా పని చేసిన ఎస్. నర్సింగరావు ఐఎఎస్,లాంటి అధికారుల సంఘీభావంతో పాటుగా సింగరేణి అధికారుల సంఘం నాయకులు పరోక్ష, ప్రత్యక్ష మద్దతు కార్యాచరణ ఈ పోరాటానికి స్ఫూర్తిని ఇచ్చిందని పేర్కొనవచ్చు. సింగరేణి కార్మికుల పోరాటం తెలంగాణ సాధనలో ఉద్యమం పెరగడానికి స్ఫూర్తినిచ్చిందని, చారిత్రాత్మకమని, అప్పటి మాజీ ఎంపీ, మాజీ మంత్రి,దివంగత సుష్మాస్వరాజ్ మాతో పేర్కొన్న విషయాలు ఎన్నటికి మర్చిపోలేనివి. పార్లమెంట్లో సుష్మాస్వరాజ్ లాంటి వారి మద్దతు లభించకపోతే అలాగే ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ తెలంగాణను ఇవ్వద్దని గనక నిర్ణయించుకుంటే అసలు తెలంగాణ వచ్చేదే కాదు. తెలంగాణ బిల్లు పాస్ అయ్యేదే కాదు. సోనియాగాంధీ సైతం అప్పట్లో బొగ్గుగని కార్మికులను కలిసి సంఘీభావం, మద్దత్తు తెలిపిన దాఖలాలున్నాయి. ఏది ఏమైనా బొగ్గుగని కార్మికుల తెలంగాణ సాధన పోరాటం దశాబ్దాలుగా ఉన్న ఆకాంక్షతో నిజాయితీగా, చిత్తశుద్ధితో ఎంతో పట్టుదలతో కొనసాగింది. బొగ్గుగని కార్మికునికి, బొగ్గుకు మండే గుణం ఉంటుంది. కార్మికునికి సైతం అన్యాయానికి వ్యతిరేకంగా మండే గుణం ఉంది. ఇది అన్యాయం ఉన్నంత వరకు వారి జీవితాల్లో మార్పు వచ్చేంత వరకు కొనసాగుతూనే ఉంటుంది. అన్యాయానికి వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగురుతూనే ఉంటుంది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు, విప్లవ పార్టీలు, జాతీయ, ప్రాంతీయ వృత్తి కార్మిక సంఘాలు, విప్లవ కార్మిక సంఘాలు అన్నింటి సంఘీభావం అందరి భాగస్వామ్యం చేయూతతో సకలజనుల సమ్మె సింగరేణిలో విజయవంతమైంది.

## నర్సింగరావు కు అభినందనలు!

సమ్మె విరమణ సందర్భంగా అప్పటి సింగరేణి సీఎండీ, మాజీ సీఎంఓ ముఖ్య కార్యదర్శి ఎస్. నర్సింగరావు సమ్మె వల్ల కార్మికులకు ఆర్థిక ఇబ్బంది కలగకూడదని, వెంటనే కార్మిక సంఘాలతో, జేఏసీతో చర్చించి ఒక్కొక్క కార్మికునికి రూ.25 వేల అడ్వాన్స్ ను కూడా ప్రకటించి వెంటనే చెల్లించడం కూడా చారిత్రాత్మకంగా పేర్కొనవచ్చు. ఉద్యమానికి ఒక ఐఎఎస్ అధికారి ప్రత్యక్షంగా సహాయ సహకారాలు అందించినట్లుగా పేర్కొనవచ్చు. అడ్వాన్స్ వేతనాల నుంచి వాయిదాల రూపేణా రికవరీ చేసినప్పటికీ కార్మికులకు కొంత అడ్వాన్స్ చెల్లింపు, ఆర్థిక వెసలుబాటును ఆ సమయంలో కల్పించిందని పేర్కొనవచ్చు. మొత్తానికి చారిత్రాత్మకమైన సకలజనుల సమ్మెకు నల్లసూర్యులు తెలంగాణ సాధన ఉద్యమంలో ఎప్పటికీ మార్గదర్శకులే! అనడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు. ఇదే సందర్భంగా తెలంగాణ కోసం తమ ప్రాణాలను అర్పించిన ఎందరో కార్మిక బిడ్డలకు, ఈ ప్రాంత యువకులను నల్లసూర్యులు స్మరించుకుంటూ ఉంటారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి కి నా విజ్ఞప్తి!. సింగరేణి కి మరో 150 ఏండ్ల భవిష్యత్తు ఉంది!గోలేటి నుంచి ఆంధ్రప్రదేశ్ లోని చింతల పూడి దాకా 10 వేల మిలయన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు గుర్తించి ఉన్నాయి. కొత్త బొగ్గు బ్లాకులు వస్తే సింగరేణి లో ఉపాధి వస్తుంది! నిరుద్యోగ యువత, కార్మిక కుటుంబాల ఆశలు నెరవేరుతాయి!సింగరేణి కి ఎన్. బలరాం లాంటి ఐఆర్ ఎస్ అధికారిని సీఎండీ గా నియమించి మేలు చేశారు.ఆయన నేత్రుత్వంలో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంస్థ లాభాలు గడించింది. గాడి మీద నడుస్తున్నది. మీకు బలరాం కు ఈ సందర్బంగా అభినందనలు! నల్ల నేల ఆశలు అడియాశలు కాకుండా ప్రణాళికలు రూపొందించి, సింగరేణి జీవిత కాలం ను భవుష్యత్తు తరాల కోసం పెంచుతారని సీఎం రేవంత్ రెడ్డి ని కోరుతున్నాను.జై సింగరేణి!జై తెలంగాణ!

**(ఈ నెల 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా )**

---

# ఇకనైనా యుద్ధం ఆపండి

*ఈ ఆదివారం నాడు దక్షిణ గాజాలోని రఫాలో స్థానభ్రంశం చెందిన వారి శిబిరమైన తల్ అల్ సుల్తాన్ ప్రాంతంపై ఇజ్రాయిల్ చేసిన వైమానికదాడిలో దాడిలో అభమూ శుభమూ ఎరుగని పిల్లలు, అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం చాలా దిగ్భ్రాంతికరమైన సంఘటన. ఇందులో మహిళలు కూడా ఉన్నారు. ఈ ప్రాంతం ఉత్తర గాజా నుండి నిర్వాసితులైన ప్రజలకు ఆశ్రయం కల్పిస్తుంది. రఫా లోని ఆశ్రయాలలో ఉన్న మహిళలు పిల్లలపై దాడి చేయడం ఒక క్రూరమైన దారుణం. శిబిరంలో ఫోటోలు చాలా భయంకరంగా ఉన్నాయి. గాజాలో సురక్షితమైన స్థలం లేదని ఈ ఘటన మరోసారి నొక్కి చెప్పింది. శుక్రవారం నాడే అంతర్జాతీయ న్యాయస్థానం కొత్త తాత్కాలిక చర్యలను జారీ చేసింది. హేగ్లోని కోర్టు రఫా గవర్నటలో సైనిక దాడిని తక్షణమే అపాలని జెనోసైడ్ కన్వెన్షన్ ప్రకారం తన బాధ్యతలకు కట్టుబడి ఉండాలని తెలిపింది. ఇది ఇజ్రాయెల్ను దక్షిణ గాజాలోని రఫాలో సైనిక కార్యకలాపాలను తక్షణమే ముగించాలని అత్యవసర సహాయ డెలివరీల కోసం ప్రభుత్వ సరిహద్దును తెరవాలని తెలిపిన తరువాత ఈ దాడి జరిగింది. పాలస్తీనా ప్రజలకు ఈ ప్రాంతం సురక్షితమైన ప్రాంతంగా స్వయానా ఇజ్రాయిల్ తెలపడం గమనార్హం. ఈ దాడిని ప్రపంచంలోని అన్ని దేశాలు ముక్తకంఠంతో ఖండించాలి. ఈ ఘటనపై ఇజ్రాయిల్ ప్రధాని మొసలి కన్నీరు కారుస్తున్నారు.*

ఇజ్రాయిల్ చెప్పిందికటి చేస్తుందొకటి అనే విషయం మరోసారి బయటపడింది. ఇజ్రాయెల్ ఉపయోగించే యుద్ధ పద్ధతులలో మార్పు ఏమీ కనిపించడం లేదు. ఇందులో పాలస్తీనా తప్పుకూడా ఉంది. మే 26న పాలస్తీనా సాయుధ గ్రూపులు ఇజ్రాయెల్లోని టెల్ అవీవ్ వైపు పెద్ద ఎత్తున రాకెట్లను ప్రయోగించాడం కూడా తప్పే ! ఇందులో అనేక మంది వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. కొన్ని గంటల తరువాత ఇజ్రాయెల్ విమానం నుండి ఆయుధాలు రఫాలోని అల్ హషాష్ ప్రాంతంలోని శిబిరాన్ని తాకాయి. మంటలు చెలరేగి అనేక పేలుళ్ళ సంభవించాయి. ఇప్పటికే ఇజ్రాయెల్ సైనిక దాడులలో రోజు దాదాపు 36,000 మంది పాలస్తీనియన్లను చంపింది. బాంబు దాడి చేసిన ఎన్క్లేవ్లో విస్తృతమైన విధ్వంసం మరియు కరువు ఏర్పడింది. రఫా నివాసితుల కోసం ఇజ్రాయెల్ యొక్క తరలింపు ఆదేశాలు 8,00,000 కంటే ఎక్కువ మంది ప్రజలు అల్ మావాసి తీర ప్రాంతం వంటి ప్రదేశాలకు పారిపోయేలా చేసింది. వారికి వసతి కల్పించడానికి ప్రాథమిక అవసరాలు, సేవలు లేవు. హింస యొక్క ఘోరమైన ముప్పుతో పాటు గాజా ప్రజలకు కరువు ఇప్పటికీ రోజువారీ ప్రమాదం అని మానవతావాదులు నొక్కి చెప్పారు.



**యుయన్ ఆందోళన:**

యుయన్ మానవ హక్కుల మండలిచే నియమించబడిన , ప్రత్యేక రిపోర్టర్లు నిర్దిష్ట నేపథ్య లేదా దేశ పరిస్థితులను పర్యవేక్షించడానికి నివేదించడానికి తప్పనిసరి. వారు యుయన్ సిబ్బంది కాదు. వారు జీతం తీసుకోకుండా వ్యక్తిగత హెూదాలో సేవ చేస్తారు. రఫాలో దాడి తరువాత గ్రౌండ్లో ఉన్న మా సహెూద్యోగులతో కమ్యూనికేషన్ లేదు. మేము వారి స్థానాన్ని నిర్ధారించలేకపోయాము. వారి శ్రేయస్సుతో పాటు ఆ ప్రాంతంలో ఆశ్రయం పొందుతున్న నిర్వాసితులందరి శ్రేయస్సు గురించి చాలా ఆందోళన చెందుతున్నామని యు యన్ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.



డీజే మోహన్‌రావు
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

**కాల్పుల విరమణ అవసరం:**

పాలస్తీనా సాయుధ సమూహాలు అంతర్జాతీయ మానవతా చట్టాలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ అంతర్లీనంగా విచక్షణారహితంగా ఉన్న రాకెట్ల కాల్పులను ఆపాలి. బేషరతుగా బందీలందరినీ ఒకేసారి విడుదల చేయాలి. ఇజ్రాయెల్ పౌరులను రక్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. వారికి అవసరమైన మానవతా సహాయాన్ని పొందేలా చూడాలి. ఇజ్రాయెల్ చర్యలను ఇప్పుడు ఆపడానికి ప్రపంచవ్యాప్త చర్యలు అవసరం. అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశించినట్లుగా రఫా గవర్నరేట్లో సైనిక దాడిని నిలిపివేయాలి. ఈ ఘటనపై క్షుణ్ణంగా పారదర్శకంగా విచారణ జరపాలి. తప్పుకు బాధ్యులను పరిగణనలోకి తీసుకోవాలి. పౌరులకు మెరుగైన రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి. పౌరులను రక్షించే ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఇరు పక్షాలకు కాల్పుల విరమణను అమలు చేయాలి. అందరూ కట్టుబడి ఉండే యుద్ధ నియమాలకు గౌరవం ఇవ్వాలి.

**మానవతాసాయం అవసరం:**

మే 1 మరియు 23 మధ్య 31 సహాయ మిషన్లు యాక్సెస్ నిరాకరించబడ్డాయి. 40 విస్తృతమైన జాప్యాలు, సహాయక సిబ్బందిని నిర్బంధించాయి అని ఒసిహెచ్ఎ వర్గాలు చెప్పడం అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికైన ఆహారం మానవతా సామాగ్రి భారీ పరిమాణంలో గాజాలోకి ప్రవేశించడం ప్రారంభించకపోతే ఆకలి వ్యాపిస్తుంది. ఈజిప్టు నుండి కెరెమ్ షాలోమ్లోకి ప్రవేశించే మానవతా సామాగ్రిని అవసరమైన వారికి సురక్షితంగా పికప్ మరియు డెలివరీ చేయడానికి ఇజ్రాయెల్ అధికారులు తప్పనిసరిగా సహకరించాలి. మానవతా దృక్పథంతో ఎలాంటి అడ్డంకులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి.

---

# మంచి మనసు మనిషికి ఆభరణం

మంచి మనసు
మనిషికి ఆభరణం
మంచితనం
మనిషితనం కావాలి
మంచితనానికి
డబ్బుతో పనిలేదు
మంచి మనసుంటే
చాలు స్నేహానికి
ఎలాంటి
చుట్టరికం అక్కర్లేదు
అవగాహన ఆత్మీయత
మన మనసులోని
భావనలు కలిస్తే చాలు
ఒక చిరునవ్వు
స్నేహానికి
మొదటి మెట్టు
ఒక మంచి మాట
వైరాన్ని అంతం
చేస్తుంది.
మాట మమతను
పెంచి
మానవీయతను
పంచు
ఒక మంచి
చూపు
అనుబంధాన్ని
రక్షిస్తుంది.
ఒక మంచి వ్యక్తిత్వం
మన జీవితాన్నే
మార్చేస్తుంది
కొంతమంది
జీవితంలో ఓడి
పోతున్నారంటే,బి
బలం లేక తెలివి లేక
కాదు నటించ లేక
మోసం చేయలేక
మనసులో
అహంకారం
తొలగితే ఆనందం
వికసిస్తుంది
మనో ధైర్యం తోడైతే
లక్ష్య సాధన సిద్ధిస్తుంది
ఆశించిన చోట
ఆనందం ఉండదు
శాసించిన చోట
సంతోషం ఉండదు
అతిగా అరవకు
మాట విలువ తీయకు
ఆందోళన చెందకు
ఎగతాళికి గురికాకు
విలువ ఇవ్వని వారితో
ఏమి మాట్లాడకు
నోరు అదుపు లేని
వారికి ఏమి చెప్పకు
అహంకారం చూపే
వారితో కలువకు
ఎంత డబ్బు ఉన్నది
ముఖ్యం కాదు
ఎదుటి వారి
గుండెల్లో ఎంత
స్థానం
పొందమన్నదే
ముఖ్యం
అనురాగం పంచి
అభిమానాన్ని పెంచి
మనసును గెలువచ్చు
వాదించి మనిషిని
వేధించి మనసును
గెలువలేం ఆవేశంతో
పరిగెట్టడం కన్న
ఆలోచనతో
నడవడం మిన్న
ఎవరో నీకు విలువ
ఇవ్వలేదని
ఎవరో నిన్ను
బాధపెట్టారనిజి
బాధ పడకు
బాధపెట్టిన వారిని
క్షమించు
ప్రశాంతతనీ జీవన
శైలి కావాలి
నీతి నిజాయితీ
నీ సంపద అవుతే
సహనం ఓర్పు
నీ సౌభాగ్యం కావాలి
నేర్పు మార్పు
నీ జీవన శైలి కావాలి



నేదునూరి కనకయ్య
ఫ్రీలాన్స్ జర్నలిస్టు
కవి రచయిత
కరీంనగర్
9440245771

## పోలీసులు తమ విధులలో నైపుణ్యం పెంపొందించుకోవాలి

- అడిషనల్ డీసీపీ నరసింహా రెడ్డి
- నూతన క్రిమినల్ చట్టాలపై పోలీసులకు అవగాహన కల్పించిన ఏసిపి శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్ మే 29 (జనం సాక్షి):**
పోలీసులు ఎప్పటికప్పుడు తమ తమ విధులలో నైపుణ్యం పెంపొందించుకొని నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన ఏర్పరచుకుంటూ ముందుకు సాగాలని మేడ్చల్ అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం ధ్రువ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన నూతన క్రిమినల్ చట్టాలపై శిక్షణ తరగతులకు ముఖ్యగా అతిథిగా హాజరై ప్రసంగించారు. అడిషనల్ డిసిపి నరసింహారెడ్డి మాట్లాడుతూ నూతన క్రిమినల్ చట్టాలపై పోలీసులు విధిగా అవగాహన పెంచుకొని తద్వారా నిందితులకు సరైన శిక్షలు పడేలా చర్యలుగా కొనాలని అన్నారు. అనంతరం మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు ఎప్పటికప్పుడు నూతన అనంతరం మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు ఎప్పటికప్పుడు నూతన చట్టాలపై




అవగాహన కలిగినప్పుడే బాధితులకు సరైన న్యాయం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణతో పాటు మేడ్చల్ డివిజన్‌కు సంబంధించిన పోలీస్ ఉన్నతాధికారులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జలమండలి ఉద్యోగి కుమారుడకి ఇంటర్నేషనల్ కరాటేలో గోల్డ్ మెడల్

**హైదరాబాద్ మే 29 (జనం సాక్షి):**
జలమండలి ఉద్యోగి కుమారుడు అంతర్జాతీయ కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించాడు. డివిజన్ - 8లో టీజీ-2గా పనిచేస్తున్న పురాన్ సింగ్ కుమారుడు శశాంక్ సింగ్.. మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ - 2024 పోటీల్లో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించాడు. శశాంక్ ను జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ కరాటే పోటీల్లో 27 దేశాల నుంచి పిల్లలు పోటీ పడగా.. మన దేశం తరఫున శశాంక్ గోల్డ్ మెడల్ సాధించాడు. దీనికంటే ముందు డిసెంబరులో గోవాలో జరిగిన ఆల్ ఇండియా పోటీల్లోనూ పసిడి గెలుచుకున్నాడు. శశాంక్ ప్రస్తుతం సంగారెడ్డిలోని లిటిల్ బర్డ్స్ స్కూల్ లో చదువుతున్నాడు. మూడేళ్ల నుంచి బాల్ పతి నటరాజన్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ




పొందుతున్నాడు. శశాంక్ సింగ్ కు ఇప్పుడు ఎనిమిదేళ్లు అని.. అయిదేళ్ల నుంచి శిక్షణ ఇస్తున్నట్లు తండ్రి పురాన్ సింగ్ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

- కెసిఆర్ నీచ రాజకీయాలకు పరాకాష్ట
- వెంటనే రేవంత్ చర్యలకు ఉపక్రమించాలి
- బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్

**హైదరాబాద్,మే 29 (జనం సాక్షి)**
కేసీఆర్ ప్రభుత్వం ద్రోహానికి పాల్పడిందని.. నీచమైన స్థాయికి దిగజారిందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. రేవంత్‌పై ఢిల్లీ పెద్దల ఒత్తిడి లేదంటే వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్రదారులపై చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అంతేకాదు.. ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ జరిగితేనే న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్.. దిగజారుడు రాజకీయాలు చేశారని.. వ్యక్తిగత స్వేచ్ఛను హరించారంటూ ఫైర్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన కామెంట్స్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయట పడుతున్నాయని.. ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని రేవంత్ చెప్పారని.. ఇన్ని సంచలన విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్‌పై దర్యాప్తు, విచారణ అన్నారు.. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పత్రాల లీక్‌పై చర్యలు అన్నారు.. డ్రగ్స్‌పై చర్యలన్నారు.. ఏవీ పట్టించుకోవడం లేదని రేవంత్ సర్కార్ తీరును లక్ష్మణ్ తూర్పారబట్టారు. పోలీసు



అధికారులు కేసీఆర్ ప్రమేయంతోనే జరిగిందని చెప్పారని.. వాంగ్మూలంలో స్పష్టంగా పేర్కొన్నారని లక్ష్మణ్ గుర్తు చేశారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఒక మాఫియాను నడిపించారని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం నాయకులు, ఇతర వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారని లక్ష్మణ్ విమర్శించారు. చివరికి జడ్జిల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు అరెస్ట్ అయిన అధికారులు చెబుతున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుడిగా ఉన్న సీఎం రేవంత్.. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని లక్ష్మణ్ ప్రశ్నించారు. ఢిల్లీ ఒత్తిళ్లకు లొంగిపోయారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదన డబ్బులను తరలించేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారంటూ లక్ష్మణ్ విమర్శించారు. కేసీఆర్, ఆయన అల్లుడు హరీష్ రావుల పేర్లను పోలీసు అధికారులు తమ వాంగ్మూలంలో చెప్పారని లక్ష్మణ్ ఉటంకించారు. వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన డేటాను కూడా ధ్వంసం చేశారన్నారు. దేశ భద్రతకు విఘాతం కలిగించేలా చేశారని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి తమ పార్టీ హై కమాండ్ ఒత్తిడికి లొంగారా? అందుకే ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదా? అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని.. ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందన్నారు బీజేపీ ఎంపీ. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం ఫేక్ సినిమా డ్రామా అని తాను ముందే చెప్పానన్నారు. లిక్కర్ కేసులో కవితను గట్టెక్కించేందుకు ఎమ్మెల్యేల కేసు బయటకు తీసుకొచ్చారన.. దారుణమైన స్థితికి కేసీఆర్ దిగజారాడని లక్ష్మణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పాటగా అందె శ్రీ పాటను స్వాగతిస్తున్నామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రకటించారు. అందె శ్రీ పాట విషయంలో తమకు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. ఒక గొప్ప పాటను అందె శ్రీ రాశారని కొనియాడారు. కేసీఆర్ అరాచకాలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయని.. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ వస్తుందని లక్ష్మణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాష్ట్రంలో అనేక రాజకీయ మార్పులు రాబోతున్నాయన్నారు. ఐదేళ్లు కాంగ్రెస్ కొనసాగాలని ప్రజాస్వామ్య వాదిగా కోరుకుంటున్నానని.. సీఎం రేవంత్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లక్ష్మణ్ అన్నారు.

## ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రైట్స్ ఇష్యు ప్రారంభం

**ఖైరతాబాద్, మే 29 (జనం సాక్షి) :**
వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకంతో పాటు కాంట్రాక్ట్ ఫార్మింగ్ సేవలను అందించే ఫ్రాంక్లిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ వారి రూ.38.33 కోట్ల రైట్స్ ఇష్యూ ఈనెల 24 నుంచి సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభం అయిందని ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో వి డుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుటూ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధు లను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరాలతో సహా కంపెనీ విస్తరణ ప్ర ణాళికలకు వినియోగించ నున్నట్లు చెప్పారు. మే 24న ఒక షేరు ముగింపు ధర రూ.7.50 తో పోలిస్తే కంపెనీ రైట్స్ ఇష్యూ ప్రతి షేరుకు రూ.3.58కే అం దిస్తున్నారు. రైట్స్ ఇష్యూ జూన్ 11న ముగు స్తుందని తెలిపారు.

## షారుక్ ఖాన్‌తో నూతన టీవీసి విడుదల చేసిన సన్ ఫీస్ట్

**ఖైరతాబాద్, మే 29 (జనం సాక్షి) :**
సన్ ఫీస్ట్ బ్రాండ్ తన 'హర్ టిఫిన్‌కి స్వీట్ ఎండింగ్' పేరుతో షారుక్ ఖాన్ నటించిన తాజా క్యాంపెయిన్‌ను ఆవిష్క రించిందని ఎఫ్‌సీబీ ఉల్కా ప్రెసిడెంట్, ఆఫీస్ హెడ్ ఎం.దామోదరన్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనం తర్వాత స్వీట్స్/డెసర్ట్‌లను తరచుగా తీసుకుంటున్నట్టు గుర్తించిన నేపథ్యంలో సన్ ఫీస్ట్ ద్వారా ఈ నూతన టీవీసి తీసుకువచ్చామన్నారు. ఐటీసీ బిస్కెట్స్, కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్‌చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హ్యారిస్ షేర్ చెప్పారు. టీవీసీలో సినిమా పేజీల నుంచి ఫ్యాన్ పేజీలతో పాటుఫరా ఖాన్ కుంద ర్, తారుక్ రైనా వంటి సెలబ్రిటీలు, స్టార్ షెఫ్సం జ్యోత్ ఖీర్, ప్రముఖ కొరియోగ్రాఫర్ షెహ జాన్ ఖాన్, అలాగే ఇన్‌ఫ్లుయెన్సర్ ఆర్యన్ కటారియా సైతం 'షారుక్ ఖాన్ టిఫిన్‌లో ఏముంది' అనే విష యాన్ని తెలుసుకోవాలన్న తమ తీవ్ర ఆకాంక్షను సోషల్ మీడియాలో వ్యక్తం చేశారన్నారు.



## జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### జిల్లా ఎస్పీ రితిరాజ్

**గద్వాల మే 29 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, ఉత్పతి, విక్రయాలు జరిపి రైతులను మోసం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ సీడ్స్ అమ్మే వారి పట్ల రైతులు మోసపోకుండ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఆరుగాలం కష్టించి పని చేసే రైతులు మోసపోకుండా ఉండేందుకు జిల్లా లో నకిలీ సీడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జిల్లా ఎస్పీ రితి రాజ్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో గతం లో నమోదు అయిన నకిలీ విత్తనాల కేసుల వివరాలను పరిశీలించారు .ఆయా కేసులలో ఉన్న నిందితుల పై పోలీస్ అధికారులు నిఘా ఉంచాలని, ప్రస్తుతం వారు ఎక్కడ ఉన్నారు, ఎలా జీవనం కొనసాగిస్తున్నారు వంటి వివరాలు తెలుసుకొని నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కేసులలో సాక్ష్యాధారాలు సేకరించడం తో పాటు ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్, ఏ. ఓ రిపోర్ట్ పకడ్బందీగా సబ్మిట్ చేసి ఆయా కేసులలో నిందితులకు శిక్షలు పడేందుకు కృషి చేయలని సూచించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వర్ష కాలం సమీపిస్తున్న వేళ గ్రామాలలో రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని, ముఖ్యంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గ్రామాలలో విపిఓల ద్వారా నిఘా పటిష్ఠం చెయ్యాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో నకిలీ విత్తనాలు జిల్లాలోకి రావడం గాని, జిల్లా నుండి బయటకు వెళ్లడం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, విత్తనాలు అమ్మే షాపులు లలో నిఘా ఉంచి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలనీ, లూస్ విత్తనాలను కొనవద్దని, గుర్తింపు పొందిన కంపనీ డీలర్ల వద్ద మాత్రమే సీడ్స్ ను తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

# రైతుల భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారమా?

### రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మే 29 (జనం సాక్షి)**
రిక్రియేషన్ జోన్ పేరిట బలవంతంగా రైతులనుండి భూసేకరణ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, రైతులను వేదిస్తే చూస్తూ ఊరుకునేది లేదని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హెచ్ఎండిఏ ల్యాండ్ పూలింగ్ చేయతలపెట్టిన ఇబ్రహీంపట్నం, శేరిగూడ, ఉప్పరిగూడ, పోచారం, కప్పాపహాడ్, తుర్కగూడ, చెర్లపటేల్ గూడ, కర్ణంగూడ, గ్రామాలకు చెందిన రైతులు, రైతు నాయకులతో ఆయన పార్టీ కార్యాలయంలో సమావేశమై చర్చించారు. పరిశ్రమల కోసం, ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం భూసేకరణ చేయాలిగాని, రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేయడానికి పంట పొలాలను గుంజుకోవటం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతులు అధికారులకు పొరపాటుగా కూడా అంగీకార పత్రాలు ఇచ్చి మోసపోవద్దని, రైతులకు అండగా పార్టీ పోరాటం చేస్తుందని మంచిరెడ్డి రైతులకు భరోసానిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బూడిద రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గ రాములు,



మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల్ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డి, జిల్లా సభ్యుడు కాయితి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు గీతా రామ్ రెడ్డి, కాలె గణేష్, పవిత్ర కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బీరప్ప, యువజన నాయకుడు జర్కొని రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్ కుమార్, మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మంద సురేష్, క్యామ శంకర్, రైతు నాయకులు ప్రభాకర్ రెడ్డి, జలంధర్ గౌడ్, నిట్టు వీరయ్య, శంకరయ్య గౌడ్, సుధాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, భగీరథ్, వెంకటేష్, కృష్ణారెడ్డి, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఝరాసంగం,మే 29 (జనం సాక్షి)**
ఝరాసంగంలోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులకు జొన్నల కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయా గ్రామాల రైతులకు అడిగి తెలుసుకున్నారు. కుప్పానగర్, సంగం(కె) గ్రామాలలో ఏఈవోలు రైతులు సాగు చేసిన పంటల వివరాలను సరిగా చేయకపోవడం వల్ల విక్రయ సమయంలో ఇబ్బందులు తప్పడం లేదని ఆయా గ్రామాల రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ఝరా సంగంలో కొనసాగుతున్న బడి పిల్లలకు సంబంధించిన యూనిఫాం సెంటర్ ను ఆమె పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు



యూనిఫాములను పూర్తి చేయాలని సూచించారు. ఆమె వెంట తహసిల్దార్ సంజీవరావు ,ఏవో వెంకటేశం, ఆయా శాఖల అధికారులున్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, మే 29,(జనం సాక్షి)**
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే పోటీ ప్రపంచంలో ముందుకెళ్తారని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లి లోని శ్రీనివాస నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కిడ్జి ప్లే స్కూల్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళితే, అనుకున్నది సాధించవచ్చు నన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని, తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతు ఒటారని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేవిధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలాని పాఠశాలలో కృషి చేయాలి అన్నారు.

## జూన్ 3 నుండి 19 వరకు బడిబాట

- 12 నా బడులు పునః ప్రారంభం
- డీఈఓ గోవిందరాజులు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 29 (జనం సాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపే తం చేయడం కోసం బడి ఈడు పిల్లలను బడుల్లో చేర్పించడం, విద్యార్థుల నమోదును పెంచడం కోసం రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల పరిధిలో జూన్ 3 నుండి జూన్ 19 వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు బుధవారం తెలిపారు. జూన్ 3



నుంచి జూన్ 19వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 7 నుండి 11 గంటల వరకు ఎన్‌రోల్‌మెంట్‌డ్రైవ్‌ను చేపడు తామని చెప్పారు. జూన్ 12 నుండి బడులు పునఃప్రారంభమవుతాయని, ఈ సందర్భంగా పండుగ వాతావరణంలో బడులను తెరువాలని ప్రధానోపాధ్యా యులకు సూచించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి ప్రభుత్వ బడిపై వారికి భరోసా కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగ ంగా పంచాయతీరాజ్, మున్సిపల్, డిఆర్డిఏ, లేబర్, వైద్య ఆరోగ్య, అన్ని సంక్షేమ శాఖలు, మహిళా సమైక్య సంఘాలతో సమన్వయం చేసుకుంటూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, స్వయం సహాయక బృందాలతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు భారీగా నమోదు అయ్యేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత పుస్తకాలు, యూని ఫాం, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య, పాఠశాల విద్యార్థుల గత విజయాలను వివరించి పిల్లలను ఆకట్టుకునే ప్రయత్నం చేయాలని ఉపాధ్యా యులకు సూచించారు. అంగన్‌వాడీ టీచర్లతో ప్రత్యేకంగా మాట్లాడి.. పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదయ్యేలా చూడాలని చెప్పారు. గ్రామస్థాయిలో అందరినీ బడిబాటలో భాగస్వామ్యం చేయాలన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో నమోదు అయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చూడాలని ఆయన కోరారు. బడిబాట కార్యక్రమంలో నిర్వహించాల్సిన రోజు వారిగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని డిఇఓ గోవిందరాజులు సూచించారు.

# మరోమారు రాజాసింగ్‌కు బెదరింపు కాల్స్

- చంపేస్తామంటూ వరుస ఫోన్ బెదిరింపులు
- ఫోన్‌కాల్స్‌పై మరోమారు పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్,మే 29 (జనం సాక్షి):**
తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి టెర్రరిస్టుల నుంచి బెదిరింపులు వచ్చాయి. పాకిస్తాన్ నెంబర్ల నుంచి పదేపదే బెదిరింపులు రావడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్ని నెంబర్లు పాకిస్తాన్ నుంచి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఫోన్ నెంబర్‌కు టెర్రరిస్టు ఫోటో కూడా ఉంది. రాజాసింగ్‌కు బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదు. ఇప్పటికే అనేక సార్లు వచ్చాయి. రాజాసింగ్‌కు .. ఉగ్రవాదుల నుంచి తరచూ బెదిరింపులు వస్తూంటాయి. గతంలో కూడా ఇలా బెదిరింపులు రావడంతో పోలీసులు ఆరా తీశారు. పాతబస్తీకి చెందిన ఓ యువకుడు గల్ఫ్ దేశాల్లో ఉపాది పొందుతూ అక్కడ నుంచి రాజాసింగ్ కు బెదిరింపు కాల్స్ చేశారని గుర్తించారు. రాజాసింగ్‌కు టెర్రరిస్టుల నుంచి ముప్పు ఉండటంతో గతంలో భద్రత కల్పించారు. ఎమ్మెల్యేగా ఆయనకు భద్రత ఉంటుంది. అయితే ఆయనకు ఉన్న ముప్పు కారణంగా ఇంకా ఎక్కువ భద్రత కల్పించాలని



కోరుకుంటున్నారు. కానీ పోలీసులు మాత్రం పెద్దగా పట్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తనకు ఓ పాత వాహనాన్ని కేటాయించారని.. అది ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతుందని.. రాజాసింగ్ చెబుతూ ఉంటారు. ఆ వాహనం వల్ల రోడ్డుపై చతాలా సార్లు నిలిచిపోయి .. నడుచుకుంటూ పోవాల్సి వచ్చిందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ రాజాసింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్స్ నెంబర్లను ఆయన ట్విట్ చేశారు. బెదిరింపు కాల్స్ తనకు కొత్త కాదని.. గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఒక బాధ్యతగల పౌరుడిగా తనకు వస్తున్న బెదిరింపు కాల్స్ గురించి పోలీసుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తాజాగా ఏయే నెంబర్ల నుంచి తనకు ఫోన్లు వస్తున్నాయనే విషయాన్ని రాజాసింగ్ తెలిపారు. బెదిరింపు కాల్స్‌పై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం లేదని రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బెదిరింపు కాల్స్‌పై చర్యలు తీసుకుంటారా.. లేదా అనేది చూడాలన్నారు. ఈరోజు తనకు వరుసగా బెదిరింపు కాల్స్ వచ్చాయని.. పాలస్తీనాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోందని రాజాసింగ్ వెల్లడించారు. ధర్మం కోసం నువ్వు పనిచేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. తన ఫ్యామిలీని కూడా చంపేస్తామని బెదిరించారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటివి ఎన్నో కాల్స్ వచ్చాయన్నారు. వాటిపై.. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని.. ఆయన ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలన్నారు.

# కౌంట్ డౌన్ ప్రారంభంతో కౌంటింగ్ భయం



- బద్దలు కానున్న అభ్యర్థుల భవితవ్యం
- ఎంపీ అభ్యర్థుల్లో పెరిగిన టెన్షన్
- జూన్ 4 కోసం ఎదురుచూపులు

**వనపర్తి టౌన్, మే 29, (జనం సాక్షి):**
పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరిగిన నాటి నుంచి మేమంటే మేమే గెలుస్తామని ధీమాతో ఉన్న ప్రధాన పార్టీలు బెంబేలెత్తుతున్నాయి. ఎన్నికల కౌంటింగ్ కు జూన్ 4వ తేదీ దగ్గర పడడంతో అభ్యర్థులు, వారి మద్దతు దారుల్లో టెన్షన్ మొదలైంది. రానున్న జెట్పీటీసీ ఎంపీటీసీ సర్పంచు ఎన్నికలపై పార్లమెంటు ఫలితాల ప్రభావం చూపనున్నందున ఆయా పార్టీల ఆశావహులు, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకుల్లో ఆందోళన నెలకొంది.వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్దతుగా తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తదితరులు ప్రచార బాధ్యతలు నిర్వహించారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు మద్దతుగా ప్రచారం చేపట్టగా బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ కుమార్ తరపున వనపర్తి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రాకాసి లోకనాథ రెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామాల వారీగా వచ్చిన ఓట్లు ఈ ఎంపీ ఎన్నికల్లో పునరావృతం అవుతాయా లేక ఓటర్లు విలక్షణమైన తీర్పునిస్తారో అన్న భయాందోళనలు ఆయా పార్టీల్లో గుబులు రేపుతున్నాయి. కాగా అభ్యర్థుల గెలుపుపై బెట్టింగులు వేసుకున్న వారు తమ అంచనాలు ఏ మేరకు ఫలితాలనిస్తాయో, ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో అనే ఆందోళనల్లో కనిపిస్తుండడం గమనార్హం. ఏదేమైనా జూన్ 4వ తేదీన జరుగనున్న ఎంపీ ఎన్నికల కౌంటింగ్ ఫలితాలు ఎవరిని అందలమెక్కిస్తాయో వేచి చూడాల్సిందే.

# పాఠశాలల్లో మౌలిక వసతులు సిద్ధం కావాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి బ్యూరో మే 29 (జనం సాక్షి)**
పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి పాఠశాలల్లో మౌలిక వసతులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.బుధవారం పానగల్ మండల పరిధిలోని దావాజీ పల్లి, దొండాయి పల్లి, రాయిని పల్లి గ్రామాల్లో సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశిలిలించారు.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేయడమే కాకుండ నాణ్యతతో కూడిన పనులు జరగాలని ఆదేశించారు.తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా చిన్న చిన్న మరమ్మతు పనులు పూర్తి చేయాలని సూచించారు.దావాజీ పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు.జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిబాయి, ఎంపీడిఓ కోటేశ్వర్, ఎంపీఓ రఘురామ్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్, ఏపీఓ కురుమయ్య, ఇంజనీరింగ్ అధికారుల్లీ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలి

- జూన్ 2న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
జూన్ 2న జరగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ ఎన్నికల నిబంధనల ననుసరించి నిష్పక్షపాతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహబూబ్ నగర్ స్థానిక సంస్థ నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపులో సిబ్బంది షెడ్యూలు సమయం కంటే ముందే రావాలని, సమయానికి రిపోర్ట్ చేయాలని, సెల్ ఫోన్లను తీసుకురావద్దని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యతా క్రమం ప్రకారం ఓటర్లు ఓటు వేస్తారని, కాబట్టి కౌంటింగ్లో భాగంగా మొదట ప్రారంభ లెక్కింపు చేపడతామన్నారు. కౌంటింగ్ కోసం 5 టేబుల్ లను ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభం లెక్కింపులో మొత్తం 10 పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓట్లను లెక్కిస్తారని అన్నారు. ప్రాథమిక లెక్కింపులో చెల్లిన ఓట్లు చెల్లని ఓట్ల వర్గీకరణలో పరిపూర్ణ గా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రారంభ లెక్కింపు అనంతరం మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుందని, మొదటి ప్రాధాన్యత ప్రకారం ప్రతి అభ్యర్థి సాధించిన ఓట్లను లెక్కిస్తామని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు అనంతరం చెల్లుబాటు అయిన ఓట్ల సంఖ్య ఆధారంగా గెలుపు కోసం కావలసిన కోటాను నిర్ధారిస్తామని అన్నారు. ఎవరైనా అభ్యర్థి కోటాకు సరిపడు ఓట్లను సాధించినట్లయితే అతనిని గెలుపొందినట్లుగా ప్రకటిస్తామని, ఏ అభ్యర్థికీ కోటాకు కావలసిన ఓట్లు రానట్లయితే తదుపరి ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టి తదుపరి ప్రాధాన్యత క్రమం ఆధారంగా ఓట్ల లెక్కింపు జరుపుతామని అన్నారు. ఈ ప్రక్రియ ఏదేని అభ్యర్థి కోటాను సాధించేవరకు చేపడతామన్నారు. ఏ అభ్యర్థికీ కోటా రానట్లయితే చివరికి మిగిలిన అభ్యర్థి గెలుపొందినట్లుగా ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, నారాయణ పేట అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్, షాద్ నగర్ అర్డిఓ వెంకట మాధవ రావు, అర్డిఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు

## జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, మే 29 (జనం సాక్షి)**
వర్షాకాలం ప్రారంభమవుతున్నందున రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు వర్షాకాలంలో అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందని, 650 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. ఇప్పటివరకు 381.9 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేశామన్నారు. 91.8 క్వింటాళ్ల జీలుగా అందుబాటులో ఉన్నాయని, ఇంకా 268.1 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేస్తున్నమన్నారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన పచ్చి రొట్టె ఎరువులు అందుబాటులో ఉంచామని రైతులెవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పత్తి రైతులు బీటీ -2 హైబ్రిడ్ విత్తనాలు ఒకే విధంగా పనిచేస్తాయని, ఒకే రకమైన కంపెనీ విత్తనాలు కాకుండా అందుబాటులో ఉన్న ఏ రకమైన కంపెనీ విత్తనాలైనా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయవద్దని, ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు

**సంగారెడ్డి ప్రతినిధి, మే 29 (జనం సాక్షి)**
నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు పేర్కొన్నారు. సదాశివపేట పట్టణంలో శ్రీ సత్యసాయి ఫర్టిలైజర్స్ షాప్ లో బుధవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు అవసరమైన పచ్చి రొట్టె విత్తనాలు 5881 క్వింటాళ్లు కేటాయించారని ఇప్పటివరకు 2083 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు జిల్లాకు వచ్చాయని అన్నారు. జిల్లావ్యాప్తంగా పత్తి విత్తనాలు కావాల్సినవి ఏడు లక్షల ఇరవై వేల ప్యాకెట్లు కాగా, 1,30,000 అందుబాటులో ఉన్నాయని, దశలవారీగా అధికృత డీలర్లు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచుతామని అన్నారు. రైతులు కూడా ఒకే రకం విత్తనాలు వాడకుండా అన్ని రకాల విత్తనాలు వాడుతూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారు మమత, అనిత,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆస్తులు పరిరక్షించాలి

- కబ్జా కోరులపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- లేకపోతే బిజెపి ఉద్యమిస్తోంది
- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ




**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రం లో ప్రభుత్వ భూములు,ఆస్తులు కబ్జాలకు గురి అవుతున్నాయని వాటిని పరిరక్షించాలని బిజెపి సీనియర్ నేత నాగురావు నామాజీ డిమాండ్ చేశారు.కబ్జా కోరులను,వారికి సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు.బుధవారం నారాయణపేట జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ప్రధాకార్యదర్శి రఘు రామయ్య గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో సింగిల్ విండో స్థలంలో అక్రమంగా నిర్మించిన దుకాణాలను మున్సిపల్ అధికారులు సీజ్ చేయడం సంతోషం అన్నారు.కానీ నిర్మాణానికి సహకరించిన మున్సిపల్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విండో ఆస్తులపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు.అలాగే వ్యవసాయ మార్కెట్ స్థలంలో నిర్మించిన దుకాణాలను కోర్టులో వుండగానే ఇష్టానుసారంగా వ్యాపారులు కబ్జా చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారని తెలిపారు.దుకాణాలను ఎస్సీ,ఎస్టీ,వికలాంగులు,బిసి లకు రిజర్వేషన్ ప్రకారం కేటాయించాలని కోర్టు ఉత్తర్వులు ఉన్నా బేఖాతర్ చేసి కబ్జా చేసుకున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.వెంటనే వాటిని కోర్టు ఉత్తర్వుల మేరకు కేటాయించాలని డిమాండ్ చేశారు. విటి పై కూడా సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు.ఎస్ ఎల్డిసికి చెందిన 6 ఎకరాల స్థలంపై కోర్టులో కేసు నడుస్తున్నా యదేచ్ఛగా ఆతలంలో షెడ్లు నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్నారని వాటికి ఎవరు అనుమతి ఇచ్చారు అద్దెలు ఎవరు తింటున్నారని సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే షెడ్లు తొలగించి క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు.కొండారెడ్డి చెరువు కింద 372 ఎకరాల ఆయకట్టు ఉందని చెరువును ట్యాంక్ బండ్ పేరుతో ఆక్రమించి కుంట గా మార్చారని అన్నారు.కాలువలను కబ్జా చేశారని తెలిపారు. ఈ కబ్జాలపై సీబీఐ విచారణ జరిపించాలని అన్నారు.ఆర్టీసి స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించి వృదా గా వదిలేశారని అన్నారు.ఆస్థలం మున్సిపాలిటీ పేరున ఎవరు చేశారో వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భు కబ్జాలపై సమగ్ర విచారణ జరిపించి కాపాడకపోతే బిజెపి చూస్తూ ఉరుకొదని స్పష్టం చేశారు.ఎన్నికల ఫలితాల అనంతరం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

**జూన్ 4న బిజెపి చార్ సౌ పార్...కాంగ్రెస్ దేశ్ కి బహార్**

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ఫలితాలపై కలలో పోలెలు తింటున్నారని నాగురావు ఎద్దేవా చేశారు. ఎవరు ఎన్ని మాటలాడినా జూన్ 4న ఫలితాల్లో బిజెపికి చార్ సౌ పార్ సీట్లు దక్కడం ఖాయమని మూడో సారి ప్రధాని నరేంద్రమోడీ కావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్రాములు,మహిళా మో ర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ పాల్గొన్నారు.

# బ్యాక్ లాగ్ ఎగ్జామ్ ఫీజును తగ్గించాలి




- ఫీజులు తగ్గించకుంటే ఉద్యమిస్తాం
- ఏబీవీపీ మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ సతీష్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
పాలమూరు యూనివర్సిటీ పరిధిలో 2010 నుండి 2016 వరకు చదివి ఫెయిల్ అయిన డిగ్రీ విద్యార్థులకు పాలమూరు యూనివర్సిటీ వన్ టైం ఛాన్స్ ఇస్తూ పరీక్ష ఫీజును విడుదల చేసిందని, ఒక సబ్జెక్టు పేపర్ కు 5 వేల రూపాయల పరీక్ష రుసుము కేటాయించిందని, ఈ రుసుము విద్యార్థులకు మోయలేని భారంగా మారిందని వెంటనే తగ్గించాలని ఏబీవీపీ మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ సతీష్ డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీ ఓ ఎస్ డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఒక సబ్జెక్టు పేపర్కు 5 వేల రూపాయలు కేటాయించడం విద్యార్థులకు మోయలేని భారంగా తయారైందని విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పరీక్ష రుసుమును తగ్గించాలని, తగ్గించని యెడల విద్యార్థుల తరపున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. గతంలో కూడా ఉస్మానియా యూనివర్సిటీలో ఇలాగే వన్ టైం ఛాన్స్ ఇస్తూ పరీక్ష రుసుము 8 వేల నుంచి 10 వేల రూపాయలు నిర్ణయించిందని, ఇది ఇబ్బంది కరంగా ఉండటం వల్ల విద్యార్థులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు విద్యార్థుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని పరీక్ష ఫీజును 2 వెలకు తగ్గించిందని గుర్తు చేశారు. కాబట్టి పాలమూరు యూనివర్సిటీ అధికారులు కూడా విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పరీక్ష ఫీజును తగ్గించాలని సతీశ్ డిమాండ్ చేశారు. పరీక్ష ఫీజులు తగ్గిస్తే ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఫీజులు కట్టుకోలేక పరీక్షలు రాయని స్థితిలో విద్యార్థులు ఉన్నారని ఈ విషయాన్ని యూనివర్సిటీ దృష్టిలో ఉంచుకొని వెంటనే ఫీజులు తగ్గించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, వరుణ్, అరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం పత్తి విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో మే 29( జనంసాక్షి)**
నాసిరకం విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ నేడొక ప్రకటనలో తెలిపారు. నాసిరకం విత్తనాలు అనగా విత్తనాల ప్యాకెట్ పై లేబుల్ లేకుండా, ప్యాకింగ్ చేయని విత్తనాలను నాసిరకం విత్తనాలు అంటారని వాటిని ఎవరు అమ్మిన రైతులు కొనవద్దని ఎవరైనా అమ్మినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. నాసిరకం విత్తనాలను అరికట్టడానికి ఇప్పటికే డీలర్ షాప్ లను తనిఖీ చేయడానికి స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు.



జిల్లాలోని పత్తి రైతులకు 10వేల నాణ్యమైన పత్తి విత్తనాల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని ప్రకటించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని తెలియజేశారు. ఒకే బ్రాండ్ విత్తనాలు బాగుంటాయని అపోహ పడవద్దని ఏ కంపెనీ విత్తనాలు తీసుకున్న లేబుల్ ఉన్న కంపెనీ విత్తనాలు అన్ని బాగుంటాయని తెలిపారు. పచ్చరొట్ట పైరు విత్తనాలు 240 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు ఎరువులు ఉన్నాయని రైతుకు అనవసరంగా ఎక్కువ మోతాదులో కొని పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో ప్రస్తుతం 19వేల టన్నుల యూరియా, 1226 టన్నుల డిఏపి, 254 టన్నుల పొటాష్, 335 టన్నులు సుపర్ ఫాస్పెట్, 5697 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



# రెండు నెలల్లో బిజెపి కార్యాలయం నిర్మాణం పూర్తి


**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట పట్టణంలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం నిర్మాణం రెండు నెలల్లో పూర్తి అవుతుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ తెలిపారు.బుధవారం కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించారు. రానున్న దసరా నాటికి ప్రారంభోత్సవం జరుపుకుంటామని అన్నారు. ఆయనతో పాటు బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్రాములు, మహిళా మో ర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఉన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి బ్యూరో మే 29 (జనం సాక్షి)**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు బి.ఆర్.ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాలి అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవ సన్నాహా సమావేశంలో మాట్లాడుతూ 14ఏండ్ల ఉద్యమ సమయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సాధించి కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారు అని అన్నారు. ఆంధ్రపాలకుల బానిస పాలన నుండి కెసిఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి స్వతంత్ర తెలంగాణ సాదించినాం అని ఎందరో అమరవీరుల త్యాగఫలితాలని ప్రజలకు వివరించాలని కోరారు. మూడు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్ పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల కౌంటింగ్కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## కలెక్టర్ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మహబూబ్నగర్ పాలమూర్ యూనివర్సిటీలో అసెంబ్లీ సెగ్మెంట్ లైన నారాయణ ఎట, మక్తల్ నియోజకవర్గలకు సంబందించిన కౌంటింగ్ ఏర్పాట్లను బుధవారం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కౌంటింగ్కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పరిశీలించారు. పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ మధు మోహన్, తహసీల్దార్ సిందూజ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య రాజ్య సమితి ఆవిర్భావం-పురోగతి




ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత దేశానికి శాశ్వత సభ్యదేశ హెూదా దక్కాలంటే వీటో హక్కు కావాలని కోరరాదని అమెరికా సూచించిందని వార్తలొచ్చాయి. ప్రస్తుతం అమెరికా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా దేశాలకు మాత్రమె వీటో హక్కుంది. ఒకవైపు ఐక్యరాజ్య సమితిలో సంస్కరణలు రావాలని చెప్తున్న అమెరికా తన దేశానికి మాత్రం వీటో హక్కుండాలి కాని ఇతరులకు వుండరాదని అనడం హాస్యాస్పదం. ఈ నేపధ్యంలో ఐక్యరాజ్య సమితి ఆవిర్భావం, పురోగతి, ఒడిదుడుకుల గురించి తెలుసుకుంటే ఆసక్తికరమైన విషయాలు అవగతమౌతాయి.

అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక-సామాజిక అభివృద్ధి, మానవ హక్కులపై సమిష్టి కృషి లాంటి కార్యక్రమాలను చేపట్టి అమలు చేసేందుకు, ప్రపంచవ్యాప్తంగా వున్న పలు దేశాలు, సమష్టిగా ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్యసమితి. ప్రథమ ప్రపంచ సంగ్రామం ముగిసిన తర్వాత, ఏర్పాటు చేసుకున్న నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో విఫలం కావడంతో, దానికి ప్రత్యామ్నాయంగా, 1945లో ఐక్య రాజ్య సమితి స్థాపన జరిగింది. ప్రస్తుతం ఐక్య రాజ్య సమితిలో 193 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. సర్వ ప్రతినిధి సభ, భద్రతా మండలి, సచివాలయం, ధర్మ కర్తృత్వ మండలి, ఆర్థిక-సాంఘిక మండలి, అంతర్జాతీయ న్యాయస్థానం ఐక్య రాజ్య సమితిలోని 6 ప్రధాన అంగాలు. సర్వప్రతినిధి సభలో ఐక్య రాజ్య సమితిలో చేరిన అన్ని దేశాలకు సమాన సభ్యత్వం ఉండగా, భద్రతామండలిలో 15 దేశాలకు మాత్రమే సభ్యత్వం ఉంటుంది. అందులో 10 దేశాలు రెండేళ్లకోసారి ఎన్నిక ద్వారా సభ్యత్వం పొందగా, మరో 5 దేశాలు శాశ్వత సభ్య దేశాలు. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. దీని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి యాంటోనియా గ్యూతెరాస్.

రెండవ ప్రపంచ యుద్ధం ఇంకా జరుగుతున్న సమయంలోనే, 1941 ఆగష్టులో అమెరికా అధ్యక్షుడు థియోడోర్ రూజ్‌వెల్ట్, బ్రిటిష్ ప్రధాని విన్ స్టన్ చర్చిల్ అట్లాంటిక్ సముద్రంలో ఒక ఓడలో సమావేశమై అట్లాంటిక్ ఛార్టర్ అనే ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ప్రాదేశిక సమగ్రత కాపాడడం, యుద్ధ భయాన్ని తొలగించడం, శాంతిని నెలకొల్పడం, నిరాయుధీకరణ వంటి ఎనిమిది అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. ఈ ఒప్పందమే తరువాత ఐక్య రాజ్య సమితి సిద్ధాంతాలకు మౌలిక సూత్రాలుగా గుర్తింపు పొందింది. తరువాత 1944లో వాషింగ్టన్ లోని డంబార్టన్ ఓక్స్ వద్ద జరిగిన సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా ప్రతినిధులు ఐక్యరాజ్యసమితి ప్రకటన పత్రం ముసాయిదాను రూపొందించారు. దరిమిలా, 1945 ఫిబ్రవరిలో యాల్టా సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా నేతలు ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం ఒక అంతర్జాతీయ సంస్థను స్థాపించాలని తీర్మానం చేశారు. ఆ తర్వాత చైనా, అలనాటి సోవియట్ యూనియన్-నేటి రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, అమెరికా దేశాలు ఈ సమావేశం ఆధారంగా తయారుచేసిన ఛార్టర్‌కు ఆమోదముద్ర వేశాయి. నేటి వరకూ ఆ ఐదు దేశాలు భద్రతామండలిలో శాశ్వత సభ్య దేశాలుగా కొనసాగుతున్నాయి. శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో 1945 ఏప్రిల్ 25నుండి జూన్ 26 వరకు జరిగిన అంతర్జాతీయ సమావేశంలో 50 దేశాల ప్రతినిధులు పాల్గొని ఐక్య రాజ్య సమితి ఛార్టర్‌పై సంతకాలు చేశారు. 1945 అక్టోబర్ 24న న్యూయార్క్ నగరంలో ఐక్య రాజ్య సమితి లాంఛనంగా ప్రారంభమైంది.

ఐక్య రాజ్య సమితికి వున్న ఆరు ప్రధానాంగాలలో సర్వప్రతినిధి సభకు అత్యంత ప్రాముఖ్యముంది. సమావేశాలకు ప్రతి సభ్యదేశం గరిష్టంగా ఐదుగురు సభ్యులను ప్రతినిధులుగా పంపవచ్చు. ఈ సభ సంవత్సరానికి ఒక పర్యాయం, సాధారణంగా సెప్టెంబరు మాసంలో, సమావేశమౌతుంది. సభ్యదేశాలు ఎన్నుకున్న వ్యక్తి సమావేశానికి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. అన్ని రంగాలలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం దీని కర్తవ్యం. సర్వప్రతినిధి సభతో సమానంగా, ఆ మాటకొస్తే ఒకవిధంగా అధికంగా సమితిలో ప్రాధాన్యత వున్న మరో అంగం భద్రతా మండలి. సమితి ప్రారంభమయ్యేనాటికి ఇందులో సభ్యదేశాల సంఖ్య 11. ప్రస్తుతం 15 సభ్యదేశాలున్నాయి. అందులోని శాశ్వత సభ్యదేశాలకు వీటో అధికారం వుంటుంది. సమితి ప్రారంభమైనప్పటి నుంచి ఇందులో ప్రధానమైన రెండు మార్పులు చేశారు. ప్రారంభంలో ఆరు తాత్కాలిక సభ్యదేశాలుండగా దాని సంఖ్యను దరిమిలా పదికి పెంచారు. నేషనలిస్ట్ చైనా స్థానంలో కమ్యూనిస్ట్ చైనాకు శాశ్వత సభ్యత్వం కల్పించారు. తాత్కాలిక సభ్యదేశాలను సాధారణ సభ ఎన్నిక చేస్తుంది. ఏ దేశం కూడా వరుసగా రెండు పర్యాయాలు ఎన్నిక కాకూడదు. భద్రతా మండలి ఆదేశాలను పాటించని సభ్య దేశాలపై అది ఆంక్షలు విధిస్తుంది. సైనిక చర్య కూడా చేపట్టే అధికారముంది.

మూడో అంగం సచివాలయం. ఐక్యరాజ్యసమితి సచివాలయ కార్యాలయం సమితి వ్యవహారాలు నిర్వహించే కార్యనిర్వాహక విభాగం. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. సచివాలయ ప్రధానాధికారిని సెక్రటరీ జనరల్ అంటారు. సమితికీ-దాని వివిధ విభాగాలకు, అనుబంధ సంస్థలకు కావాల్సిన సమాచారం, అధ్యయనం, సదుపాయాలు వంటి విషయాలు సచివాలయం అధ్వర్యంలోనే నిర్వహించబడతాయి. నాలుగో అంగం ధర్మ కర్తృత్వ మండలి. కొన్ని పాశ్చాత్య దేశాల వలస పాలన క్రింద కొనసాగిన భూభాగాల ప్రయోజనాలను కాపాడడం ఈ మండలి లక్ష్యం. ఇక్కడి ప్రజలను స్వీయ ప్రతిపత్తికి లేదా స్వయం పాలనకు లేదా స్వాతంత్ర్యానికి సిద్ధం చేయడం ఈ మండలి బాధ్యత. ఇది సంవత్సరానికి రెండు సార్లు సమావేశమవుతుంది. ఐదోది ఆర్థిక, సాంఘిక మండలి. ఇది సాధారణ సభ అధ్వర్యంలో పని చేస్తుంది. ఇందులో 54 మంది సభ్యులుంటారు. ఈ మండలి ఏటా రెండుసార్లు సమావేశమవుతుంది. ప్రజల జీవన స్థాయిని మెరుగు పరచడం, విద్య, సాంస్కృతిక, ఆరోగ్య రంగాలలో అంతర్జాతీయ సహకారానికి కృషి చేయడం, మానవ హక్కులను సమర్థించడం వంటివి ఈ మండలి ఆశయాలు. ఇక చివరిది-ఆరోది అంతర్జాతీయ న్యాయస్థానం. దీనిని సాధారణంగా "ప్రపంచ న్యాయస్థానం" అని అంటారు. ఐక్యరాజ్యసమితి యొక్క ప్రాథమిక తీర్పులను ప్రకటించే అంగం ఇది.

ప్రత్యేక ఒప్పందాల ద్వారా ఏర్పడిన ఐక్య రాజ్య సమితి అనుబంధ సంస్థలు అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, విద్యా, వైద్య రంగాలలో పని చేస్తుంటాయి. ఐక్య రాజ్య సమితి అంగాలలో ఒకటైన "ఆర్థిక, సామాజిక మండలి" ఈ అనుబంధ సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తుంది. ఇందులో యునెస్కో-ఐక్య రాజ్య సమితి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ ప్రధానమైంది. విద్య, విజ్ఞానం, సంస్కృతి రంగాలలో అంతర్జాతీయ సహకారానికి, ప్రగతికి, శాంతియుత సంబంధాలకు ఈ సంస్థ కృషి చేస్తుంది. ప్రపంచ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి కావలసిన శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివృద్ధిని యునెస్కో ప్రధానంగా ప్రోత్సహిస్తుంది. ఇందుకోసం న్యూఢిల్లీ, కైరో, జకార్తా, మాంటివిడియో, వెనిస్ లలో కార్యాలయాలున్నాయి. ప్రస్తుతం యునెస్కో లో 193 దేశాలకు సభ్యత్వం ఉంది.

ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి లేదా ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి-యునిసెఫ్, లేదా, ఐక్య రాజ్య సమితి బాలల నిధి అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేస్తుంది. ఐక్య రాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం-యుఎన్డిపి అనే మరో సంస్థ అభివృద్ధి చెందుతున్న దేశాలు వాటి సంపదను వృద్ధి చేసుకొనేందుకు అవసరమైన శిక్షణ, వైజ్ఞానిక సహాయ కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తుంది. ఐక్య రాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం-యుఎన్ఇపి, స్వీడన్ రాజధాని స్టాక్ హెూమ్‌లో, ఆహార, వ్యవసాయ సంస్థ-ఎఫ్ఏఓ ప్రధాన కార్యాలయం రోమ్ నగరంలో వున్నాయి. పౌష్టికాహారం అందించడం, జీవన ప్రమాణాలు మెరుగు పరచడం, గ్రామీణ ప్రజల స్థితిగతులను అభివృద్ధి చేయడం, ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడిని, పంపిణీని మెరుగు పరచడం ఆహార, వ్యవసాయ సంస్థ లక్ష్యాలు. అంతర్జాతీయ కార్మిక సంస్థ-ఐఎల్ఓ కేంద్ర కార్యాలయం స్విట్జర్లాండు దేశం జెనీవాలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికుల జీవన ప్రమాణాలు స్థాయిని పెంపొందించ చడానికి ఈ సంస్థ కృషి చేస్తోంది. 1969లో ఈ సంస్థకు నోబెల్ శాంతి బహుమతి లభించింది.

జెనీవాలో ఉన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ-డబ్ల్యుహెచ్ఓ, కేంద్ర కార్యాలయం స్విట్జర్లాండు దేశం జెనీవాలో దీని ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరికీ అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందించడం, అంటు వ్యాధుల నివారణ ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలు. అందుకోసం వైద్య పరిశోధనలను ప్రోత్సహిస్తుంది. మలేరియా, క్షయ, మశూచి వంటి వ్యాధులను నిర్మూలించడానికి ఈ సంస్థ కృషి చేసింది. ఐక్య రాజ్య సమితి పారిశ్రామిక అభివృద్ధి సంస్థ-యునిడో, అభివృద్ధి చెందుతున్న, బాగా వెనుకబడిన దేశాల పారిశ్రామికీకరణకు, సంబంధిత పాలసీలకు ఈ సంస్థ సహకరిస్తుంది. ఇలాంటివే మరికొన్ని అంతర్జాతీయ సంస్థలున్నాయి.

అఫ్ఘనిస్తాన్ నుంచి 1989 లో సోవియట్ సేనల ఉపసంహరణ విషయంలోను, 1992 లో కాంబోడియాలో యుద్ధ విరమణ పర్యవేక్షణ సందర్భంలోను, 1989 లో నికార్‌గుహాలో ఎన్నికల పర్యవేక్షణ వ్యవహారంలోను, కాంగో విషయంలోను, సైప్రస్ వ్యవహారంలోను, ఇరాక్-ఇరాన్ యుద్ధంలో మిలిటరీ అబ్జర్వర్‌గా వ్యవహరించే విషయంలోను, ఇలాంటి మరి కొన్ని సందర్భాలలోను ఐక్య రాజ్య సమితి పాత్ర చెప్పుకో దగ్గది. అదే విధంగా డిసెంబర్ 10, 1948 న సమితి ఆమోదించిన విశ్వవ్యాప్త మానవ హక్కుల పరిరక్షణ తీర్మానం, ఐక్య రాజ్య సమితి తీసుకున్న నిర్ణయాలలో అత్యంత ప్రాముఖ్యమైంది గా చెప్పుకోవాలి. ప్రతి ఏడాది ఆ రోజున ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల దినంగా జరుపుకుంటున్నాం.

ఉత్తర కొరియా, అమెరికా దేశాధినేతలు ఒకరిపై మరొకరు కారాలు-మిరియాలు చల్లుకుంటున్న ప్రస్తుత తరుణంలో ఒక వేళ మరో ప్రపంచ యుద్ధానికి వారి కయ్యం దారితీస్తే ఐక్యరాజ్య సమితి పాత్ర ఎలా వుండబోతుందో ఊహించడం అంత సులభం కాదు. అవునన్నా-కాదన్నా ఐక్యరాజ్య సమితి అమెరికా కీలుబొమ్మే ఒక విధంగా.



## అక్రమ మైనింగ్ పనులను నిలిపివేయాలి

- మైనింగ్ అనుమతులు గడువు కాలం ముగిసిన-అక్రమంగా తవ్వకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- మైనింగ్‌కు అనుమతులు ఇవ్వరాదని తెలంగాణ పొల్యూషన్ బోర్డు మెంబర్‌కు రైతులు విన్నపం

**కడ్తాల్ తలకొండపల్లి మే 29(జనంసాక్షి):**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామ పరిధిలో అక్రమ మైనింగ్ తవ్వకాలు జరపడం ద్వారా చుట్టుపక్కల వ్యవసాయ భూములలోని బోరు బావులు కుంగిపోవడంతో పాటు తీవ్రంగా పరిసర ప్రాంతం పొల్యూషన్ తో రైతులు పండించే పంటలు కూడా సర్వనాశనమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీపునుంతల గ్రామ రైతులు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్,ను కలిసి గ్రామంలో సర్వే నెంబర్ 22 లో 42 ఎకరాల భూమి ఉన్నదని అందులో 32 ఎకరాలకు గతంలో మైనింగ్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం జరిగింది. అట్టి కాలం పూర్తయిన శ్రీ మిక్స్ మైండ్స్ అండ్ మినరల్ కంపెనీ యజమాని బొద్ధం జంగారెడ్డి అక్రమ మైనింగ్ తవ్వకాలు చేపడుతున్నారని రైతులు విన్నవించారు. గతంలో ప్రభుత్వం గ్రామంలోని భూమిలేని దళిత రైతులకు ఈ భూమిని పంచిందని తెలిపారు. ఈ భూమి లో మైనింగ్ పనులను నిలిపివేసి రైతులకు భూమిని కేటాయించాలని వేడుకున్నారు. ఇకనైనా రైతుల సమస్యలను పరిగణలోకి తీసుకొని అక్రమ మైనింగ్ పనులను నిలిపివేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం గౌడ్, యాదిలాల్, రైతులు మొగిలి యాదమ్మ, చిప్ప రఘు, తుమ్మల యాదమ్మ, చిప్ప చంద్రమౌళి, నారంజీ, రమేష్, పరమేష్, బాబమ్మ, దశరథం, జంగయ్య, వెంకటాచారి, చెన్నారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

### మరొకరికి తీవ్ర గాయాలు



**కడ్తాల్ తలకొండపల్లి మే 29(జనం సాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రం నుండి ఆమనగల్ వెళ్లే ప్రధాన రహదారి దేవకీ గార్డెన్ సమీపంలో బుధవారం సాయంత్రం రెండు బైకులు ఎదురుగా ఢీకొన్న ప్రమాదంలో కర్కాస్ తాండ సభావత్ కృష్ణ నాయక్ 45 అనే రైతు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎదురుగా బైక్ పై వచ్చిన మహారాష్ట్రకు చెందిన ఇద్దరు యువకులలో రంజిత్ చౌహాన్ అనే వ్యక్తికి కాలు విరిగి తీవ్ర గాయాలు అయినట్లు పేర్కొన్నారు. మరో వ్యక్తి సంఘటన జరిగిన వెంటనే పారిపోయాడని తెలిపారు. మృతుడు కృష్ణ,తండాలో కోళ్ల ఫారం నిర్వహిస్తున్నాడు. కోళ్లకు కావలసిన వ్యాక్సిన్ నిమిత్తం కేశంపేట మండలానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు కృష్ణకు భార్య మనీ ఇద్దరు కుమారులు ఇద్దరు కూతురులు ఉన్నారని తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే పోలీసులు చేరుకొని కృష్ణ శవాన్ని,గాయపడిన వ్యక్తిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.





## అక్రమ నిర్మాణాలు... చోద్యం చూస్తున్న అధికారులు

### మౌలాలి, కృప కాంప్లెక్స్ దగ్గర సెల్లార్ నిర్మాణం

- అధికారులతో అంతర్గత ఒప్పందాలు
- పాత బిల్డింగులపై అదనపు అంతస్తులు
- నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు

**మల్కాజిగిరి, మే 29 (జనంసాక్షి) :**
మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఎక్కడపడితే అక్కడ పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మౌలాలి ఆర్టీసీ కాలనీ, కృపా కాంప్లెక్స్ ప్రధాన రహదారి రాఘవేంద్ర హెూటల్ పక్కన 250 గజాలలో మాస్టర్ ప్లాన్ ను ఉల్లంఘించి సెల్లార్ తవ్వకాలు జరుగుతూ నిర్మాణాలు చేపట్టిన లంచాలకు అలవాటు పడ్డ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులతో అంతర్గత ఒప్పందాలు కుదుర్చుకుని వారి సూచనల మేరకే సెల్లార్ నిర్మాణాలు,పాత బిల్డింగులపై అదనపు అంతస్తుల నిర్మాణలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి,సెల్లార్ నిర్మాణాలతో పాటు ఎక్కడపడితే అక్కడ అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. త్వరితగతిన పనులు పూర్తి చేసుకొని బయట సున్నం వేసుకొని లోపల పనులు చేసుకోవాలని ఉచిత సలహాలు ఇస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అవినీతికి అలవాటు పడ్డ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డగోలుగా లంచాలు తీసుకుంటూ ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. సెక్షన్ అధికారి లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారని కేవలం నోటీసులు జారి చేసి అక్రమవసూళ్లకు పాల్పడుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతుంది. అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ సిటీ ప్లానర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కావడం లేదని అంత సెక్షన్ అధికారి చూసుకుంటాడు ఆయనను కలవండని ఉచిత సలహాలు ఇచ్చి పంపుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ సెల్లార్ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వనికి రావాల్సిన ఆదాయానికి గండికొడుతూ మౌనంగా ఉన్న అధికారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## లోక్ సభ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- ఎంపి అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు అందజేయాలి
- సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం శ్రీనివాసరావు

**తాండూరు మే 29 (జనంసాక్షి) :**
లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ - 2024 కు ఎన్నికల సిబ్బంది అందరూ సిద్ధంగా ఉండాలని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ చేపట్టాలని సూచించారు. జూన్ 4 న ఉదయం 5 గంటలలోగా కౌంటింగ్ సిబ్బంది అందరూ చేవెళ్లలోని కౌంటింగ్ కేంద్రానికి ( బాసిత్ కాలేజ్ ) చేరుకోవాలని అదేశించారు. ఎం.పి. గా పోటీ చేయుచున్న 43 మంది అభ్యర్థులు అందరూ 56 తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు గురువారం సాయంత్రం 5.00 గంటలలోగా సమర్పించాలని తెలిపారు. ఏజెంట్ల వివరాలు పోలీస్ శాఖకు పంపి తగు నివేదిక తీసుకొని ఐడి కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్‌లు మునిరుద్దీన్, కిషన్, వెంకటేష్, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .




## మానవ సమాజ హితమే 'ఐక్యరాజ్యసమితి'



ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షకుల అంతర్జాతీయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 29న జరుపుకుంటారు. UN శాంతి పరిరక్షక కార్యకలాపా లలో సేవలందించిన సిబ్బందిని గౌరవించటానికి, శాంతి పరిరక్షకుల వృత్తి నైపుణ్యం, అంకితభావం మరియు ధైర్యానికి నివాళులర్పించటానికి మరియు శాంతి మార్గంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోటానికి జరుపుకుంటారు. 1948లో మొదటి మిషన్ నుండి UN జెండా క్రింద పనిచేసిన పది లక్షల మంది శాంతి పరిరక్షకుల సేవ మరియు త్యాగాన్ని ఈ రోజు గుర్తిస్తుంది. శాంతిభద్రతను కాపాడటం, పౌరులను రక్షించడం మరియు పీస్ అగ్రిమెంట్స్ అమలుకు మద్దతు ఇవ్వడంలో వారి పాత్రను ఇది గుర్తుచేస్తుంది. 1948 నుండి వీరు హింస, ప్రమాదాలు మరియు వ్యాధుల కారణంగా 4,000 కంటే ఎక్కువ మంది విధి నిర్వహణలో మరణించటం బాధాకరం.

ఈ ముఖ్యమైన రోజున ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యక్రమాలకు పనిచేసిన ముఖ్య నాయకులు, ప్రతినిధులను తప్పనిసరిగా గుర్తుచేసుకోవలసిందే. వీరిలో ముఖ్యంగా కోఫీ అన్నన్ (ఐక్యరాజ్యసమితి యొక్క ఏడవ సెక్రటరీ జనరల్ 1997-2006) పాత్ర చెప్పుకోదగినది. అన్నన్ శాంతి పరిరక్షక కార్యకలాపాల పరిధిని గణనీయంగా విస్తరించారు మరియు ఈ బృంద సమర్థతని మెరుగుపరచడానికి సంస్కరణల అవసరాన్నినొక్కి చెప్పారు. అతని కార్యక్రమాలలో సంఘర్షణాత్మక సున్నిత ప్రాంతాలలో పౌరుల రక్షణను మెరుగుపరచడం కూడా ఉంది. మెరుగైన మరియు శాంతియుతమైన ప్రపంచాన్ని సృష్టించడంలో అన్నన్ చేసిన కృషికి 2001లో నోబెల్ శాంతి బహుమతి లభించింది.

మరొక ముఖ్యమైన వ్యక్తి ఆంటోనియో గుటెర్రెస్ ఇతను ప్రస్తుత ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్. గుటెర్రెస్ పటిష్టమైన మరియు సమర్థవంతమైన శాంతి పరిరక్షణకు న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. సంఘర్షణలకు రాజకీయ పరిష్కారాలు మరియు మానవ హక్కుల పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెపుతున్నారు.

UN సేవలో ప్రాణాలు కోల్పోయిన శాంతి పరిరక్షకులకు మరణానంతరం డాగ్ హమ్మార్స్కజోల్డ్ పతకం ప్రదానం చేయబడుతుంది. UN ప్రధాన కార్యాలయం న్యూయార్క్ మరియు ఫీల్డ్ మిషన్లలో పుష్పగుచ్ఛాలు ఉంచే వేడుకలు, స్మారక సేవలతో సహ మరణించిన శాంతి పరిరక్షకులను గౌరవించడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు, శాంతి పరిరక్షక స్మారక చిహ్నం ప్రధానం చేసి వేడుకలు నిర్వహిస్తారు.

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యక్రమాలలో భారతదేశ మరియు భారతీయ మహిళా అధికారుల పాత్రని తీసుకుంటే మనదేశం ప్రారంభం నుండి UN కి అత్యధికంగా సహకరించే దేశాలలో ఒకటి. ఇప్పటివరకు నిర్వహించిన 71 UN మిషన్లలో 50కి పైగా భారత శాంతి పరిరక్షకులు పాల్గొన్నారు. 1950లో కొరియా యుద్ధ సమయంలో భారత సైనికుల పాత్ర, కాంగో సంక్షోభ సమయంలో కానీ, కంబోడియాలో UNTAC మిషన్ సమయంలో కానీ, దక్షిణ సూడాన్‌లోని UNMISS మిషన్‌లో కానీ సంక్షోభ నివారణకు భారతీయ సైనికుల పాత్ర గణనీయమైనది. లైబీరియాలోని ఇండియన్ ఫిమేల్ ఫార్మ్డ్ పోలీస్ యూనిట్ (FFPU) 2007 నుండి 2016 వరకు పనిచేసిన మొదటి మొత్తం మహిళా UNశాంతి పరిరక్షక విభాగం వృత్తి నైపుణ్యానికి ప్రపంచ ప్రశంసలు అందుకుంది. ఈ మహిళలలో ముఖ్యంగా మనం గుర్తుచేసుకోవలసింది మేజర్ సుమన్ గవానీ గురుంచి, దక్షిణ సూడాన్‌లోని ఐక్యరాజ్యసమితి మిషన్‌లో (UNMISS) మిలిటరీ అబ్జర్వర్‌గా పనిచేసిన భారతీయ ఆర్మీ అధికారి. ఆమెకు 2019లో ప్రతిష్టాత్మక ఐక్యరాజ్యసమితి మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. మేజర్ గవానీ మహిళా మిలిటరీకి మెంటర్ గా ఆమె చూపించిన పరిణితి, జెండర్ కార్యకలాపాలపై ఆమె దృష్టి సారించిన తీరుకి ప్రశంసలు దక్కాయి.

### రాధికా సేన్‌కు ఐరాస అవార్డు

ఐరాస: డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ స్టెబిలైజేషన్ మిషన్‌లో పని చేసిన భారతీయురాలైన మహిళా శాంతి పరిరక్షకురాలు మేజర్ రాధికా సేన్‌ను ఐక్యరాజ్యసమితి మిలిటరీ జెండర్ అడ్వొకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు (2023)తో సత్కరించనుంది.

మే 30న ఐరాస అంతర్జాతీయ శాంతి పరిరక్షకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమెకు ఈ అవార్డు అందించనున్నారు. 2019లో మొదటిసారిగా ఈ అవార్డును మేజర్ సుమన్ గవానీ అందుకోగా, రెండోసారి మేజర్ రాధికాసేన్ అందుకోనున్నారు.

విధి నిర్వహణలో బలిదానం చేసిన శాంతి రక్షకులకు 'అంతర్జాతీయ ఐరాస శాంతి రక్షకుల దినోత్సవం' సందర్భంగా ఈ నెల 30న డ్యాగ్ హామర్ షోల్డ్ పతకాలను ప్రదానం చేయనున్నట్లు సమితి ప్రకటించింది. ఈ పతకాలను పొందే 64 మంది సైనిక, పోలీసు, పౌర శాంతిరక్షకు లలో భారతీయ జవాన్, దివంగత నాయక్ ధనంజయ్ కుమార్ సింగ్ కూడా ఉన్నారు. ఆయన సమితి శాంతిరక్షక సేన సభ్యుడిగా కాంగోలో విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేశారు.



ఇట్లు
ఇమ్మడి సంధ్య సతీష్
కోదాడ

## ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా

# నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్




**ఖమ్మం బ్యూరో, మే 29 (జనంసాక్షి) :** లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 4న ఉదయం 8 గంటలకు ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల నందు ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తుంచుకోవాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరూ తప్పని సరిగా గుర్తింపు కార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం అసెంబ్లీ సెగ్నెంట్ లో మాత్రం 18 టేబుళ్లు ఏర్పాటు ఉంటుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారులు, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కౌంటింగ్ అధికారులకు విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. శిక్షణ ఇవిఎం యంత్రాలతో మాక్ కౌంటింగ్ నిర్వహించి, కౌంటింగ్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, జి. గణేష్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, శిక్షణ నోడల్ అధికారి కె. శ్రీరామ్, సహాయ శిక్షణ నోడల్ అధికారి మదన్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

### కలెక్టర్ ప్రియాంక అల..





**కొత్తగూడెం, మే 29 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 8875 మంది పరీక్షలు హాజరుకానున్నారని, ఇందు కుగాను జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోఅభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష జరిగే రోజు ఉదయం తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను తరలించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎటువంటి గందరగోళానికి గురి కాకుండా ఒక ప్రధాన గేటు ద్వారానే పరీక్షా కేంద్రం లోపలకు వెళ్ళు విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించా లని తెలిపారు. జూన్ 9 న 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించాలని, 10 గంటలకి పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయ్యాలని ఆదేశించారు. అభ్యర్దులు బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీందర్ నాథ్, టి జి పి ఎస్ సి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జగన్మోహన్ రాజు, డి.ఎస్.పి రెహమాన్, కలెక్టరేట్ సూపరిడెంట్ తిరుమల చారి, చీఫ్ సూపరిడెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్పాట్ బృందాలు మరియు రూట్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో వృద్ధునికి గాయాలు

**వీధి కుక్కల బెడద తప్పేదెన్నడు - జాడ లేని కుక్కలకు కుటుంబ నియంత్రణ శాస్త్రచికిత్సలు**



**ఆత్మకూర్(ఎం) మే 29 (జనంసాక్షి) :** పల్లెర్ల గ్రామంలో విధి కుక్కల బెడద రోజు రోజుకి ఎక్కువవుతోంది గ్రామానికి చెందిన తాదూరి సాయిలు ఇంట్లో ఉన్న సమయంలో విధి కుక్కలు దాడి చేశాయి తొడ భాగంలో పెద్ద వేలుకి గాయాలు అయ్యాయి ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆత్మకూర్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు జాడ లేని కుక్కలకు కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు వీధుల్లోకి వెళ్లాంటే జంకుతున్న జనం ద్విచక్ర వాహనదారుల ఆందోళన పట్టించుకోని అధికారులు రోడ్లపైకి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో అనేక సార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాల పాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు మూగజీవాలు పశువుల పైకి కుక్కలు పరుగులు తీసి దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట కుక్కలు వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాల పాలైతున్నారు. వీధి కుక్కల దాడులపై నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు పై అధికారులను కోరుతున్నారు.

## పత్తి విత్తనాలు కొంటున్నారా? జర జాగ్రత్త!..

**మండల వ్యవసాయ అధికారి పి శ్రావణ కుమారి..**



**చింతపల్లి మే 29(జనంసాక్షి)** చింతపల్లి మండలం వింజమూర్ గ్రామంలో రైతులకు పత్తి విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరినని మండల వ్యవసాయ అధికారి పి శ్రావణ కుమారి సూచించారు. మాట్లాడుతూ రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైతులకు అవగాహన కల్పించారు .ప్రభుత్వ నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని బిల్లు తప్పకుండా తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వింజమూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ మధు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎస్పీ సూర్యాపేట పేరు మీద

# ఫేక్ ఫేస్ బుక్ ప్రొఫైల్

### ఎవ్వరూ స్పందించవద్దు.. డబ్బులు పంపవద్దు..

### జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఎస్పీ సూర్యాపేట ఫేస్ బుక్ ప్రొఫైల్ ను పోలిన రెండు నకిలీ ఫేస్ బుక్ ప్రొఫైల్స్ ను సైబర్ నేరగాళ్లు క్రియేట్ చేశారు. వాటి నుండి వచ్చే మెసేజ్ లకు, రిక్వెస్ట్ లకు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దని, డబ్బులు పంపించవద్దని బుధవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే విజ్ఞప్తి చేశారు. కేసు నమోదు చేసి ఫేక్ ప్రొఫైల్స్ క్రియేట్ చేసిన వారిని గుర్తించి, చర్యలు తీసుకుంటామని తెలిపారు.




## విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందాలి..

### కలెక్టర్ ప్రియాంక అల



**కొత్తగూడెం,మే 29(జనంసాక్షి):** కొత్తగూడెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద్ ఖనిలో గల బుక్స్ గోడౌన్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పాఠ్యపుస్తకాల పంపిణీ ను బుధవారం రోజు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి రావలసిన అన్ని పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని,బుధవారం నుంచి అన్ని మండల కేంద్రాలకు అన్ని పాఠ్య పుస్తకాలు సరఫరా అవుతాయని, పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలను అందజేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేశామని తెలియజేశారు. మొత్తం 4,46,280 పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు చేరుకొని, అక్కడ నుండి అన్ని పాఠశాలలకు ఈ వారంలో చేరుకుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా కొత్తగూడెం మండలానికి చెందిన పాఠ్య పుస్తకాలను మండల విద్యాధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి , జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజ శేఖర్, యస్. కె. సైదులు, మండల విద్యాధికారి జుంకీ లాల్, బుక్స్ గోడౌన్ ఇంచార్జ్ రవి ప్రతాప్ మరియు విద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించాలి

### కలెక్టర్ వి .పి గౌతమ్ కు ఎస్ఎఫ్ఐ వినతి



**ఖమ్మంటౌన్, మే 29 (జనంసాక్షి):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వి. పి గౌతమ్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పర్మిషన్లు లేకుండా ఇంటర్నేషనల్ సిలబస్ లో పేరుతో వివిధ ప్రోగ్రాముల పేర్లతో పర్మిషన్ లేకుండా జిల్లా వ్యాప్తంగా హోర్డింగ్స్ పెట్టి ప్రచారాలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై , అదేవిధంగా పర్మిషన్ లేకుండా ఖమ్మం జిల్లాలో నడుపుతున్న విద్యాసంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లా విద్యాశాఖ అధికారలు పర్మిషన్ లేకుండా పాఠశాలలు నడుపుతున్న కూడా వారు లక్షల రూపాయల ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దండుకుంటున్న పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ పర్మిషన్ లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డీఈఓ కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, రాజు, జిల్లా సహాయ కార్యదర్శి సంగీత, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

**- ఇల్లందు డీఎస్పీ ఎన్.భానుచంద్ర**



**ఆళ్లపల్లి మే 29 (జనంసాక్షి):** నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పని ఇల్లందు డిఎస్పి ఎన్ భానుచంద్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై రతీష్ అధ్యక్షతన స్టేషన్ పరిధిలోని వ్యాపారస్తులకు నకిలీ విత్తనాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిలీ విత్తనాల విషయంలో రైతులను చైతన్య పరచాలని, మండలంలో ఒక్క రైతూ కూడా నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వాడి తన పంట నష్టపోవద్దన్నారు. స్థానిక పోలీసులతో పాటు మండలంలో ఉన్న టాస్క్ ఫోర్స్ బృందం క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, షాపుల్లో సోదాలు చేసి, శాంపిల్స్ చెక్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని అందరు డీలర్లు షాపుల్లో తప్పనిసరిగా లైసెన్స్ ప్రదర్శించాలని, రైతులకు పూర్తి వివరాలతో రశీదులు తప్పక ఇవ్వాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, ఫారం డీ సమర్పణ, లైసెన్స్ రెన్యువల్ చేయడం, షాపు మార్పు వివరాలు, తదితర వంటివి ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఎవరైనా గ్లైపో సెట్ లాంటి కలుపు మందు, హెచ్‌టీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాలతో పాటు గడువు తేదీ ముగిసినవి అమ్మినా, లైసెన్స్ లేకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పీడీ యాక్ట్ నమోదుకు సైతం వెనకాడమని స్పష్టం చేశారు. అధిక లాభార్జన కోసం డీలర్లు ప్రభుత్వ గుర్తింపు లేని వాటిని అమ్మొద్దన్నారు. మండలానికి బయటి నుంచి నకిలీ విత్తనాలు తెచ్చి రహస్యంగా అమ్మే వారి సమాచారం పోలీస్ శాఖకు అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ టి.సురేష్, ఆళ్ళపల్లి ఎఈఓ విజయ్ వంశీ, మర్కోడు, ఆళ్ళపల్లి, అనంతోగు, మామకన్ను, జగ్గుతండ వ్యాపారస్తులు అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, నరెడ్ల శ్రీనివాసరావు, తాళ్లపల్లి నాగేశ్వరరావు, బూర్ఖ రాంబాబు, కె.బసవయ్య, ఎస్.ప్రభాకర్, ఎఎస్ఐలు రాజేశ్వరరావు, వెంకట్ రెడ్డి, ఎం.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలు తనిఖీ చేసిన ఎస్ఐ రమణ రెడ్డి

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**



**లక్ష్మీదేవిపల్లి, మే 29 (జనంసాక్షి):** లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని విత్తనాల దుకాణంలో వ్యవసాయ శాఖ, పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. విత్తనాల దుకాణాలకు సంబంధించిన లైసెన్స్, సరైన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సై రమణారెడ్డి ఏవో రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. స్కీం ల పేరుట, బంపర్ డ్రాల పేరుట అమ్మే విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. విత్తనాల దుకాణం నుండి విత్తనాలు కొనుగోలు చేసి మొలక శాతంలో ఇబ్బంది ఉంటే పంట విత్తిన ఏడు రోజుల్లోనే వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. తనిఖీ చేసిన వారిలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రాకేష్, లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ రమణారెడ్డి వారి సిబ్బంది ఉన్నారు.

## నకిలీ విత్తనాల సరఫరా జరగకుండా చూడాలి

**గతంలో అక్రమాలకు పాల్పడ్డవారిపై నిఘా ఉంచాలి**

**రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**అవగాహన కార్యక్రమాలతో రైతులను చైతన్యపరచాలి**

**టాస్క్ ఫోర్స్ బృందాల ఏర్పాటు**

**జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** నకిలీ విత్తనాల వల్ల రైతులు, వ్యవసాయం నష్టపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. బుధవారం నకిలీ విత్తనాల నివారణపై జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్ట పోవద్దని అన్నారు. జిల్లాలో డీఎస్పీల అధ్వర్యంలో వ్యవసాయ అధికారులతో కలిసి టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రానికి దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారమని, అలాంటి వ్యవసాయం చేసే రైతులు ఆరుగాలం కష్టపడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన, ఎరువుల డీలర్లపై ఉందన్నారు. విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నివారణకు కట్టుబడి ఉన్నందున, రైతులకు నష్టం జరగకుండా అండగా ఉండాలని ఆదేశించారు. పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులతో మండల, సర్కిల్, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలు ముందుగానే గుర్తించాలని అన్నారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా ఉందని, కృష్ణ పట్టి వెంట నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరయ్యే అవకాశం ఉన్నందున, నకిలీ విత్తనాల సరఫరా నివారణ అనేది ఇక్కడ క్లిష్టమైన సమస్య అని తెలిపారు. ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దులలో పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలను నివారించవచ్చని అన్నారు. జిల్లాలో పత్తి, మిర్చి పండించే రైతులు ఎక్కువగా ఉంటారని,వారితో సమావేశాలు నిర్వహించి చైతన్యపరచాలని పేర్కొన్నారు. గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారిపై నిఘా ఉంచి, సస్పెక్ట్ సీట్స్ నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో రైతులకు, సమన్వయ సమితిలకు, రైతు సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సహాయ సహకారాలు అందించే విధంగా అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని గ్రామాల్లో వ్యవసాయ శాఖ, పోలీసు అధికారుల ఫోన్ నంబర్ల తెలిసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పత్తి, మిర్చి, ఇతర రకాల కూరగాయలు పండించే రైతులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచు కోవాలని, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు. తక్కువ ధరకు వస్తున్నాయని బ్రోకర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల నివారణకోసం కలిసి పని చేయాలని, తనిఖీలు చేసే సమయంలో పరిశీలించాల్సిన రికార్డ్స్, సర్టిఫికెట్స్, లేబుల్, కంపెనీ వివరాలు, అనుమతి స్టాండర్డ్స్, మొదలగు వాటి గురించి పోలీసు అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వర రావు, ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనా, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ డీఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సీఐలు, ఎస్ఐలు, మండల వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విపణి



## 667 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

ముంబయి:
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, మదుపర్ల లాభాల స్వీకరణకు దిగడం వంటి కారణాలతో సూచీలు వరుసగా నాలుగో రోజూ నష్టపోయాయి. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీల పతనాన్ని శాసించాయి. సెన్సెక్స్ 660కు పైగా పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 22,700 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 74,826.94 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 74,454.55 - 74,986.22 పాయింట్ల మధ్య చలించిన సూచీ.. చివరికి 667.55 పాయింట్ల నష్టంతో 74,502.90 వద్ద ముగిసింది. నిఫ్టీ 184.20 పాయింట్ల నష్టంతో 22,703.95 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టపోయాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, ఐటీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 84.94 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,368 వద్ద కొనసాగుతోంది.



## కాల్పుల విరమణకు గళమెత్తిన ఇండియన్ సెలబ్రిటీలు




రఫా నగరంలోని ఒక శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పిల్లలు, మహిళలు సహా 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘటన దృశ్యాలు ప్రతిఒక్కరినీ కలిచివేస్తున్నాయి. పలువురు సెలబ్రిటీలు ఆన్‌లైన్ వేదికగా ఈ దాడిని ఖండిస్తున్నారు. ఈ నేపథ్యంలో ' పదం ట్రెండింగ్‌గా మారింది. ప్రస్తుతం జరుగుతోన్న పోరు గురించి అవగాహన కల్పించేందుకు దీనిని ఉపయోగిస్తున్నారు. మనదేశానికి చెందిన ప్రముఖ నటీనటులు..'ఆల్ ఐస్ ఆన్ రఫా'తో ఉన్న ఇమేజ్‌ను తమ సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేసి, కాల్పులు విరమణకు అభ్యర్థించారు. సమంత, త్రిష, మాళవికా మోహనన్, రష్మిక, దుల్కర్ సల్మాన్, పార్వతి తిరువొత్తు, అమీ జాక్సన్, అలియా భట్, కరీనాకపూర్, ప్రియాంకా చోప్రా, వరుణ్ ధావన్, సోనాక్షి సిన్హా, దియా మీర్జా, త్రిప్తి డిమ్రి, రిచా చద్దా పాలస్తీనా ప్రజలకు తమ సంఘీభావాన్ని తెలిపిన వారిలో ఉన్నారు. "ఇది ఘర్షణ కాదు..యుద్ధం కాదు.. మారణహోమం" అంటూ పార్వతి ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక తల్లిగా రఫాలో పిల్లలు మరీ ముఖ్యంగా అనాథలు అనుభవిస్తోన్న వేదన ఊహకందనిది. మన సమాజం నైతికమార్గాన్ని అనుసరించడం లేదు. మేం కాల్పుల విరమణను డిమాండ్ చేస్తున్నాం. మౌనంగా ఉండొద్దు. పాలస్తీనా ప్రజలు అనుభవిస్తోన్న బాధ నుంచి మన ప్రభుత్వాల దృష్టి మరల్చకుండా చూడాలి. అమాయక ప్రజల హత్యల విషయంలో ఎలాంటి సమర్థింపు ఉండదు" అని అమీ జాక్సన్ తన ఆవేదనను వెళ్లగక్కారు. గాజాలో కాల్పుల విరమణ పిలుపునిస్తూ ఉన్న ఒక పోస్టును సమంత రీషేర్ చేశారు. చిన్నారులందరూ ప్రేమ, రక్షణ, శాంతి, సురక్షిత జీవనానికి అర్హులు అంటూ ఆలియా ఇన్‌స్టా స్టోరీలో అలియా రాసుకొచ్చారు. యునిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా ఉన్న ప్రియాంక.. పాలస్తీనా విషయంలో మౌనంగా ఉండటంపై విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆమె '%ూశ్రీశ్రీ జుఎవం ూఅ ఝుఝుష్ట్ర%' అనే ఇమేజ్‌ను షేర్ చేశారు. రఫాపై దాడిని తక్షణం నిలిపివేయాలని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఇచ్చిన ఆదేశాలను ఖాతరు చేయకుండా ఇజ్రాయెల్ దాడి జరిపింది. వాస్తవానికి దాడి జరిగిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతాన్ని సురక్షిత ప్రాంతంగా ఇజ్రాయెలే ప్రకటించింది. దీంతో ఉత్తర, మధ్య గాజా నుంచి కట్టుబట్టలతో తరలి వచ్చిన పాలస్తీనియన్లు ఇక్కడ గుడారాలు వేసుకొని తలదాచుకుంటున్నారు. అలాంటి సురక్షిత ప్రాంతంపైనే ఇజ్రాయెల్ దాడి చేయడం గమనార్హం. తమ దాడిలో సామాన్య పౌరులు మృతి చెందడంపై నెతన్యాహు కూడా విచారం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇజ్రాయెలీలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులు అమలు చేస్తోన్న ఇద్దరు హమాస్ నేతలు ఈ ప్రాంతంలో నక్కినట్లు తమకు కచ్చితమైన సమాచారం వచ్చిందని, దాని ఆధారంగానే దాడి జరిపినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. అయితే, ఊహించని పరిస్థితుల కారణంగా జరిగిన ప్రమాదంలో గాజా పౌరులు మృతి చెందారని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు పేర్కొంది. తాము టార్గెట్ చేసిన ప్రాంతంలో హమాస్ ఆయుధాలు భద్రపర్చి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం చేసింది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.90 | ₹ 4.92 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹67,100 (22 క్యారెట్లు) | ₹73,200 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹67,750 (22 క్యారెట్లు) | ₹73,910 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్
₹1,02,200

## ఎల్ఐసీ ముందు పాక్ దిగదుడుపు.. ఆ దేశ జీడీపీ కంటే డబుల్ సొమ్ము!

**బీమా అనగానే గుర్తొచ్చేది ప్రభుత్వ రంగానికి చెందిన ఎల్ఐసీనే . జీవిత బీమా రంగంలో తనదైన ముద్ర వేసుకుని అతిపెద్ద బీమా సంస్థగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. ప్రైవేటు బీమా కంపెనీలు ఎన్నొచ్చినా ఏళ్లుగా దాని స్థానం పదిలం. అలాంటి ఈ కంపెనీ తాజాగా ఓ మైలురాయిని అందుకుంది. సంస్థ పరిధిలోని ఆస్తుల విలువ విలువ రూ.50 లక్షల కోట్లు దాటింది. ఈ మొత్తం పొరుగున ఉన్న పాకిస్థాన్ జీడీపీ కంటే ఇది రెండు రెట్లు అధికం.**

మార్చితో ముగిసిన త్రైమాసికానికి వెల్లడించిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. గతేడాది సంస్థ ఏయూఎం రూ.43,97,205 కోట్లుగా ఉండగా.. ఏడాదిలో ఈ మొత్తం 16.48 శాతం పెరిగి రూ.51,21,887 కోట్లకు చేరింది. డాలర్లలో చెప్పాలంటే 616 బిలియన్ డాలర్లు. అదే సమయంలో పాక్ జీడీపీ విలువ కేవలం 338.24 బిలియన్ డాలర్లు మాత్రమే. అంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కంటే మన ఎల్ఐసీ నిర్వహణలోని ఆస్తుల విలువే దాదాపు రెండింతలు ఉందన్నమాట.

**ఆరోగ్య బీమాలోకి ఎల్ఐసీ**

**పాక్ విల విల..**


దేశంలో రాజకీయ అనిశ్చిత పరిస్థితుల కారణంగా పాక్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుదేలైంది. ఓ వైపు ప్రపంచ ఆర్థికంలో భారత్ తన సత్తా చాటుతుంటే.. పాక్ మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి రోజులు నెట్టుకొస్తోంది. రుణాల తిరిగి చెల్లించే విషయంలో ఆ దేశ పరిస్థితి అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ తాజాగా ఆందోళన వ్యక్తంచేసింది. ఆ దేశ అవసరాలు తీరాలంటే రాబోయే ఐదేళ్లకు సుమారు 123 బిలియన్ డాలర్లు కావాలని ఐఎంఎఫ్ అంచనా కట్టింది.

**ఎల్ఐసీ మిల మిల**

మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసీ రూ.40,676 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ప్రీమియం వసూళ్ల ద్వారా వచ్చే ఆదాయం రూ.4,75,070 కోట్లుగా ఉంది. గడిచిన ఏడాదిలో పాలసీహోల్డర్లందరికీ 52,955.87 కోట్ల బోనస్ ఇచ్చింది. జీవిత బీమా రంగంలో 59 శాతం వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఎల్ఐసీ.. అటు ఆరోగ్య బీమా రంగంలోకి అడుగు పెట్టాలని చూస్తోంది. దేశీయ స్టాక్ మార్కెట్‌లో మార్కెట్ విలువ పరంగా ఏడో అతిపెద్ద స్టాక్‌గా ఉంది. దీని విలువ రూ.6.46 లక్షల కోట్లుగా ఉంది. బుధవారం ఎల్ఐసీ షేరు స్వల్ప నష్టంతో 1006 వద్ద ట్రేడవుతోంది.




## స్కామ్ కాల్స్‌కు 10 అంకెల పరిష్కారం



**దిల్లీ:** స్కామ్ కాల్స్ పెరుగుతున్న నేపథ్యంలో భారత టెలికాం విభాగం కొత్త పరిష్కారంతో ముందుకొచ్చింది. నకిలీ కాల్స్‌ను గుర్తించేలా కొత్త వ్యవస్థను రూపొందించింది. 160తో ప్రారంభమయ్యే 10 అంకెల నెంబర్ సిరీస్‌ను తీసుకొచ్చింది. ఇకపై ప్రభుత్వ, నియంత్రణ, ఆర్థిక సంస్థల నుంచి వచ్చే కాల్స్‌కు ముందు ఈ నెంబర్ ఉండనుంది. పది అంకెల నెంబర్ 160 ప్రిఫిక్స్‌తో పాటు 1600 ఫార్మాట్‌లో ఉంటుంది. ప్రభుత్వ, ఆర్థిక సంస్థలతో పాటు టెలికాం నియంత్రణా సంస్థల నుంచి వచ్చే కాల్స్‌కు ఇది వర్తిస్తుంది. ఈ ఫార్మాట్‌లో' స్థానంలో టెలికాం సర్కిల్ కోడ్ ఉదాహరణకు దిల్లీ అయితే 11, ముంబయికి 22 ఉంటుంది. స్థానంలోని అంకె టెలికాం ఆపరేటర్ కోడ్‌ను సూచిస్తుంది. ప్లేస్‌లో 000-999 మధ్య నెంబర్లు ఉంటాయి. ఆర్బీఐ, సెబీ, పీఎఫ్ఆర్‌డీఏ, ఐఆర్‌డీఏ వంటి నియంత్రణా సంస్థల పరిధిలో ఉండే కంపెనీల నుంచి 1601 ఫార్మాట్‌తో గల పది అంకెల సంఖ్య నుంచి ఫోన్ కాల్స్ వస్తాయి. ఈ కొత్త విధానం వల్ల యూజర్లకు కాల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో ముందే పసిగట్టే అవకాశం ఉంటుంది. 160 సిరీస్‌తో కూడిన నెంబర్లను జారీ చేసే ముందు 'టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు ఆయా సంస్థలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ధ్రువీకరించుకోవాలని డీవోటీ సూచించింది.

## మహిళల కోసం ఇండిగో ప్రత్యేక ఫీచర్



మహిళలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సరికొత్త సదుపాయాన్ని ప్రారంభించింది. విమానంలో మహిళలు ఎక్కడెక్కడ సీట్లు బుక్ చేసుకున్నారో తెలియజేసేలా కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీంతో, ఇకపై మహిళలు వెబ్ చెక్-ఇన్ సమయంలో ఇతర మహిళా ప్రయాణికులు బుక్ చేసుకున్న సీట్లు ఏంటో చూడొచ్చు. వాటిని బట్టి తమ సీట్లను ఎంచుకునే వెసులుబాటు ఉంటుంది.

"ఈ ఫీచర్‌తో వెబ్ చెక్-ఇన్ సమయంలో మాత్రమే మహిళా ప్రయాణికులు బుక్ చేసుకున్న సీట్ల ను చూడొచ్చు. ఒంటరిగా ప్రయాణించే మహిళలతో పాటు ఫ్యామిలీ బుకింగ్స్‌కు కూడా ఇది వర్తిస్తుంది. ప్రస్తుతానికి పైలట్ మోడ్‌లో దీన్ని అందుబాటులోకి తెచ్చాం. ఈ ఆప్షన్ తీసుకురావడానికి ముందు మార్కెట్ రీసెర్చ్ చేశాం. మహిళలకు సౌకర్యవంతమైన, భద్రమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం" అని ఇండిగో తమ ప్రకటనలో వెల్లడించింది.

**రూ.1199తో స్పెషల్ సేల్..**

దీంతో పాటు తమ దేశీయ అంతర్జాతీయ విమానాల్లో ఇండిగో ప్రత్యేక సేల్‌ను ప్రకటించింది. ఇందులో టికెట్ ధరలు రూ.1199 నుంచే టికెట్ ధరలు ప్రారంభం కానున్నాయి. నేటి (మే 29) నుంచి మే 31వ తేదీ వరకు ఈ సేల్ అందుబాటులో ఉండనుంది. జులై 1 నుంచి సెప్టెంబరు 30 మధ్య ప్రయాణాల బుకింగ్‌కు వర్తిస్తుంది. అంతేగాక, కస్టమర్లు కోరుకున్న సీట్లకు విధించే ఛార్జీలపై 20శాతం వరకు డిస్కౌంట్ కూడా పొందొచ్చని విమానయాన సంస్థ వెల్లడించింది.

### పేటీఎంలో అదానీ వాటాల కొనుగోలు?

## అప్పర్ సర్క్యూట్‌కు స్టాక్




ముంబయి: ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎం షేరు విలువ బుధవారం అనూహ్యంగా పుంజుకుంది. ఆరంభంలోనే ఐదు శాతం పెరిగి రూ.359.45 దగ్గర అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్‌లో దేశీయ బడా వ్యాపార సంస్థ అదానీ గ్రూప్ ) వాటాలు కొనుగోలు చేయనుందన్న వార్తలే స్టాక్ ర్యాలీకి దోహదం చేశాయి. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ శుక్రవారం అహ్మదాబాద్‌లోని గౌతమ్ అదానీని ఆయన కార్యాలయంలో కలిసినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా విశ్వసనీయ వర్గాలను పేర్కొంటూ కథనం ప్రచురించింది. ఒప్పందానికి సంబంధించిన తుది నిబంధనలను ఖరారు చేసే క్రమంలో వీరిద్దరూ సమావేశమైనట్లు తెలిపింది. విజయ్ శేఖర్ మాత్రం ఆయన వాటాలను వదులుకోబోరని సమాచారం. అయితే, ఈ వార్తలను రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేటీఎం సహా అదానీ గ్రూప్ సైతం కొట్టిపారేసింది. ఈ వార్తలు నిజమే అయితే.. నౌకాశ్రయాల నుంచి విమానాశ్రయాల వరకు వివిధ రంగాల్లోకి విస్తరించిన అదానీ గ్రూప్ ఫిన్‌టెక్ రంగంలోకీ ప్రవేశించినట్లవుతుంది. గూగుల్ పే, ఫోన్ పే, జియో ఫైనాన్సియల్ వంటి సంస్థలతో పోటీ పడుతుంది. వన్97 కమ్యూనికేషన్స్‌లో విజయ్ శేఖర్‌కు 19 శాతం వాటాలున్నాయి. దీంట్లో ఆయన నేరుగా 9 శాతం, రెసిలియెంట్ అసెట్ మేనేజ్‌మెంట్ ద్వారా 10 శాతం పెట్టుబడులు పెట్టారు. ప్రైవేట్ ఈక్విటీ సంస్థ సైఫ్ పార్ట్‌నర్స్‌కు 15 శాతం, 'జాక్ మా'కు చెందిన యాంట్‌ఫిన్ నెదర్లాండ్స్‌కు 10 శాతం, కంపెనీ డైరెక్టర్లకు 9 శాతం వాటాలున్నాయి.

## లంచాలు తీసుకున్న బ్యాంకు అధికారికి మరణశిక్ష!



అవినీతికి పాల్పడే అధికారులపై చైనా ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో భారీ స్థాయిలో లంచాలు తీసుకున్న కేసులో ఓ బ్యాంకు మాజీ అధికారి దోషిగా తేలాడు. అభియోగాలు రుజువు కావడంతో అతడికి మరణశిక్ష విధిస్తూ తూర్పు చైనాలోని ఓ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అదే బ్యాంకుకు చెందిన ఉన్నతాధికారికి మూడేళ్ల క్రితం అదే కోర్టు మరణశిక్ష విధించడం గమనార్హం. చైనా హువారోంగ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ (%జఎ×ఎ%) అనేది చైనా హువారోంగ్ అసెట్ మేనేజిమెంట్ ఆఫ్‌షోర్ కంపెనీ. ఇందులో బెయ్ తియాన్‌హుయ్ అనే వ్యక్తి గతంలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించాడు. ఆ సమయంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక ప్రాజెక్టులకు అక్రమంగా అనుమతులు ఇచ్చారని.. ఇందులో భారీ స్థాయిలో నగదు చేతులు మారాయని వెల్లడైంది. మొత్తంగా 1.1 బిలియన్ యువాన్ (రూ.1264కోట్లు)లను లంచం రూపంలో ఆయన తీసుకున్నట్లు తేలింది. విచారించిన స్థానిక న్యాయస్థానం మరణశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. అయితే, దీనిపై అప్పీలుకు వెళ్తాడా? లేదా అనే విషయంపై స్పష్టత లేనప్పటికీ.. మరణశిక్ష నుంచి బయటపడటం కష్టమనే చెబుతున్నారు. దశాబ్దం క్రితం చైనా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్.. దేశంలో అవినీతి వ్యతిరేక చర్యలను ముమ్మరం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేక మంది అవినీతి అధికారులు పట్టుబడ్డారు. ఇలాంటి వారికి మరణశిక్ష విధించడం అత్యంత అరుదనే చెప్పవచ్చు. అయితే, సీహెచ్ఐహెచ్‌లో అవినీతికి పాల్పడి మరణశిక్ష పొందిన రెండో వ్యక్తిగా బెయ్ నిలిచారు. జనవరి 2021లో బెయ్ మాజీ బాస్ అయిన లాయ్ షియోమిన్ ఇదే కోర్టు మరణ శిక్ష విధించింది. మరుసటి నెల అతడికి ఉరిశిక్ష అమలు చేశారు.

జనంసాక్షి

# జాతీయం అంతర్జాతీయం

## పెరుగుతున్న వాట్సప్ గ్రూపు స్కామ్స్..

ఆన్‌లైన్ మోసాలకు హద్దే లేకుండా పోతోంది. ఒకతరహా మోసాల నుంచి ప్రజలు అప్రమత్తమయ్యేలోపు.. మరో కొత్తతరహా మోసలకు తెరతీస్తున్నారు సైబర్ నేరగాళ్లు. ఆన్‌లైన్ ఆయుధంగా.. అత్యాశనే పావుగా చేసుకొని.. సామాన్యుల నుంచి డబ్బులు కొట్టేస్తున్నారు. తాజాగా వాట్సప్ గ్రూపులు కట్టి స్టాక్ మార్కెట్లో లాభాలంటూ ఆశ చూపి మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా పుణెకు చెందిన ఇద్దరు సోదరుల నుంచి ఏకంగా రెండున్నర కోట్ల రూపాయిలు కొట్టేశారు. ఈతరహా మోసాలు ఇటీవలకాలంలో పెరుగుతున్నాయి. ఇంతకీ ఎలా మోసం చేస్తున్నారు? వీటి బారి నుంచి బయటపడడం ఎలా? మేకను బలివ్వాలంటే దానికి ముందు ఎర వెయ్యాలి. సైబర్ నేరగాళ్లదీ అదే పంథా. కాల్, వాట్సప్, సోషల్‌మీడియా ద్వారా వీరు సంప్రదిస్తారు. నమ్మకంగా మాట్లాడ తారు. తర్వాత లాభాలు ఎర వేస్తారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడు లంటూ ఆకర్షిస్తారు. ఆ సలహాలు కూడా తామే ఇస్తామని నమ్మబలుకుతారు. అంతా ఓకే అనుకున్నాక.. వారిని ఓ వాట్సప్ గ్రూపులో చేరుస్తారు. ఆపై కథ మొదలవుతుంది. స్టాక్ మార్కెట్‌కు సంబంధించి పెట్టుబడి సలహాలు, సూచనలతో సైబర్ నేరగాళ్లు వాట్సప్ గ్రూపుల్లో సూచనలు చేస్తుంటారు. గ్రూపులో సభ్యులు వాటిని పాటిస్తున్నట్లు నటిస్తారు. ఇదంతా చూసినవారికి పెట్టుబడి పెట్టకపోతే తాము తీవ్రంగా నష్టపోతున్నామేమో అన్నట్లుగా భ్రమ కల్పిస్తారు. అందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన ట్రేడింగ్ అకౌంట్‌ను, సాఫ్ట్‌వేర్‌ను అందిస్తారు. తమ పెట్టుబడులకు రెట్టింపు ప్రతిఫలం అందులో చూపిస్తారు. ఒకవేళ ఎవరైనా తీయడానికి ప్రయత్నిస్తే సెబీ మీ అకౌంట్‌ను లాక్ చేసిందని, ఫండ్స్ నిలిచి పోయాయని చెబుతారు. అప్పటికి గానీ సైబర్ నేరగాళ్ల బారిన పడ్డామన్న విషయం తెలియదు. ఇటీవల పుణెకు చెందిన ఇద్దరు సోదరులు సైబర్ నేరగాళ్ల బారినపడి రూ.2.45 కోట్లు కోల్పోయారు. ఇందులో ఒకరు రూ.1.68 కోట్లు, మరొకరు రూ.77.50 లక్షలు చొప్పున ఇలాగే పెట్టుబడి పెట్టారు. తమ పెట్టుబడికి ఏకంగా రూ.8 కోట్లు అయ్యిందని సైబర్ నేరగాళ్లు నమ్మబలికారు. తీరా సొమ్ములు తీసుకుందామని ప్రయత్నించేటప్పుడు అసలు మోసం బయటపడింది. జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ వంటి ప్రముఖుల పేర్లతోనూ వాట్సప్ గ్రూపుల్లో, సోషల్‌మీడియాలో ఈతరహా మోసాలకు పాల్పడుతున్నారు.

మోసాలకు చిక్కకుండా..

ఇంటర్నెట్ వేదికగా పరిచయమయ్యే వారిని తొందరగా విశ్వసించొద్దు. ఎవరితోనూ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దు.

పెట్టుబడులు, లాభాలు అంటూ ఎవరైనా మిమ్మల్ని వాట్సప్ గ్రూపుల్లో చేరిస్తే.. గ్రూపు పేరు, అడ్మిన్ వివరాలు వంటివి తెలుసుకోవాలి. అనుమానాస్పదంగా ఉంటే బయటకొచ్చేయడమే మంచిది. వాట్సప్ గ్రూపులు, సందేశాల్లో లాభాలు, ఆఫర్లు వచ్చేవాటిని గుడ్డిగా నమ్మొద్దు. వాటిల్లో వచ్చే లింకులు క్లిక్ చేయొద్దు. ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయొద్దు. మీ అనుమతి లేకుండా ఎవరూ మిమ్మల్ని వాట్సప్ గ్రూపుల్లో చేర్చడానికి వీల్లేకుండా వాట్సప్ సెట్టింగ్స్ మార్చుకోవడం మంచిది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
30 మే 2024
తెలంగాణ

## అంగన్వాడీలను ఆదర్శంగా తీర్చిదిద్దండి..
## బలోపేతానికి కృషి చేయండి..

- అత్యుత్తమ సేవలందించండి..
- చిన్నారులు, గర్భిణీల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వండి..
- తప్పులు లేకుండా ఇంటింటా సర్వే నిర్వహించండి..
- సీడీపీఓలు, సూపర్వైజర్లు పనితీరును మెరుగుపరుచుకోవాలి..
- ప్రీస్కూల్ పై ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..





**కరీంనగర్ బ్యూరో, మే 29 (జనం సాక్షి) :** సీడీపీవోలు, సూపర్వైజర్లు అత్యుత్తమ సేవలందిస్తూ అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని , బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో జిల్లాలోని సీడీపీవోలు, ఏసీడీపీలు, సూపర్వైజర్లు, ఎంపిక చేసిన అంగన్వాడీ టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బందికి ప్రీస్కూల్ (ఎన్సిఎఫ్ఎఫ్ఎస్) పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చిన్నారులకు ఆటపాటలతో నాణ్యమైన విద్యను అందించాలని టీచర్లు తల్లులతో తరచూ మాట్లాడుతూ... చిన్నారుల యోగా క్షేమాలు తెలుసుకోవాలని, తద్వారా అంగన్వాడి కేంద్రాలపై మంచి అభిప్రాయం కలుగుతుందని పేర్కొన్నారు. సీడీపీఓలు సూపర్వైజర్లు పనితీరు మరింత మెరుగుపరచుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల నిర్వహణపైనే దృష్టి సారించాలని, బాధ్యతాయుతంగా పనిచేయాలని చిన్నారులు, గర్భిణీలు, కిశోర బాలికల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయాలని తెలిపారు. చిన్నారుల హాజరు శాతాన్ని పెంచేందుకు కష్టపడి పని చేయాలని, అంగన్వాడీల పనితీరు బాగుంటేనే ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీల్లో హాజరు శాతం పెరిగేలా జిల్లా సమైక్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని 201 అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ఏదైనా అవసరం ఉంటే పరిశీలించి చెప్పాలని సిబ్బందిని ఆదేశించారు. పక్కాగా వివరాలు చెబితే నిధులు మంజూరు చేస్తానని వెల్లడించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా అంగన్వాడీలను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగిస్తూ చిన్నారులకు మంచి విద్యను అందించాలని సూచించారు. చిన్నారులకు గర్భిణీలకు పోషకాహారం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని టీచర్లు, ఆయాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని పేర్కొన్నారు. అంగన్వాడీల బలోపేతంతోనే మంచి ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ సూచించారు. పలు అంశాలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడిపిఓలు సవిత, తిరుమల, సౌందర్య, లక్ష్మణ్ దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ పి.జయశ్రీ, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరు గెస్ట్ టూరిస్ట్ కవ్వంపల్లి

- కేసీఆర్ పై ఆధారాలు లేని అభియోగాలు
- ప్రజా పాలన కాదు - ప్రతీకార పాలన
- పాత్రికేయుల సమావేశంలో భారాస కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు



**మానకొండూరు, ఆర్ సి, (జనంసాక్షి) :** మానకొండూరు నియోజకవర్గానికి గెస్ట్ టూరిస్ట్, విజిటింగ్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అని, నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రజా పాలనకు బదులుగా ప్రతీకార పాలన నడుస్తుందని భారత రాష్ట్ర సమితి పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు విమర్శించారు. కాంగ్రెస్, తెరాస, ప్రజారాజ్యం పార్టీలలో ఏ ఒక్కరోజు పార్టీ కోసం పనిచేయని చరిత్ర కవ్వంపల్లిదేనని ఎద్దేవా చేశారు. కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్ రావులు ఒకే బండికి కట్టిన జోడెడ్లని వ్యాఖ్యానించారు. హైదరాబాదులో ఆర్ టాక్స్, యూ టాక్స్, మానకొండూరు నియోజకవర్గం లో (కవ్వంపల్లి) కే టాక్స్ నడుస్తుందని ధ్వజమెత్తారు. కవ్వంపల్లి ఫోన్ టాపింగ్ చేయవలసిన అవసరం భారాస కు లేదని తేల్చి చెప్పారు. సెల్ఫ్ మోడ్ ప్రచారం కోసమే ఫోన్ టాపింగ్ హైడ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. బుధవారం మండల కేంద్రమైన మానకొండూరు లోని భారాస క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పిండి సందీప్, శంకర్, తదితరులతో కలిసి 'మీట్ ది ప్రెస్ ' కార్యక్రమంలో రామకృష్ణారావు మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కొండా సురేఖ ఫోన్ రికార్డింగ్, మంత్రి పొన్నం ప్రభాకర్, పాడి కౌశికి రెడ్డికి వ్యతిరేకంగా అధికారులతో మాట్లాడిన రికార్డింగ్ లు ఎవరు లీక్ చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కవ్వంపల్లి పిఏ ఒక దళిత యువకున్ని డబ్బు కోసం వేధించిన ఆడియో వీడియోలు అవాస్తవమా అని మీడియా సాక్షిగా ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు, విత్తన సరఫరా, నాణ్యమైన విద్యుత్ నిరంతర సరఫరా, 6 గ్యారంటీల అమలు, లిక్కర్ స్కాం తదితరాలపై ప్రజలకు దారి మళ్ళించడానికే ఫోన్ టాపింగ్ వ్యవహారం తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యేగా అధికారం చేపట్టగానే రియల్ ఎస్టేట్, గ్రానైట్, ఇసుక క్వారీలు, వాణిజ్య, వ్యాపార వర్గాలు, కాంట్రాక్టర్ల వద్ద వసూళ్ల పర్వం కొనసాగించటం నిజం కాదా అని ధ్వజమెత్తారు. ఎవరైనా వసూళ్లు రాజాల బలబంతపు వసూళ్లు, బెదిరింపులకు తలవంచ వద్దని, బాధితులు తమను సంప్రదిస్తే న్యాయపరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ లత్కోర్ పనులపై ఆరా తీస్తున్నామని, ఈ చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సరియైన తీరులో, రీతిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు.

## కార్యకర్తలకు అండగా భారత రాష్ట్ర సమితి : మాజీ ఎమ్మెల్యే కొడితల సతీష్ బాబు

**సైదాపూర్( జనం సాక్షి) మే 29:** సైదాపూర్ మండల కేంద్రంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ అన్నారు. మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పిన్ రెడ్డి రాంరెడ్డి ప్రమాదవశాత్తూ మరణించగా భారత రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల చెక్కును నామినీ గా ఉన్న ఆయన భార్య పద్మ గారికి వారి కుటుంబసభ్యుల సమక్షంలో మాజీ %మీూా% సతీష్ కుమార్ అందజేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ ల ఫోరం అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి మండల బా రాస పార్టీ అధ్యక్షులు సోమరపు రాజయ్య పాక్స్ అధ్యక్షులు బిల్ల వెంకట్ రెడ్డి బా రాస మండల ప్రధాన కార్యదర్శి చెల్మల రాజేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ కయిత రాములు పోతరాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.





## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలి..

**- జీఎం చింతల శ్రీనివాస్..**

**గోదావరిఖని, మే 3, (జనంసాక్షి) :** ఆర్జీ-1 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూన్ 2న స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల గురించి జీఎం కార్యలయంలో ఆర్జి-1 జియం చింతల శ్రీనివాస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జి-1 ఏరియాలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అన్ని గనులు, డిపార్ట్మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు, పలు సాంస్కృతిక కార్యాక్రమాలు, వివిధ రకాల రుచికరమైన స్టాళ్ళను ఏర్పాటు చేస్తున్నామని, సాయంత్రం 5.30 గంటల నుండి కార్యాక్రమం ప్రారంభం కానున్నదని, ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిథులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రాంత పురజనులందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా వారు తెలియజేశారు. అదే విధంగా ఉదయం తెలంగాణ రన్, జియం కార్యాలయం వద్ద గల తెలంగాణ తల్లికి మాళ ఆవిష్కరణ ఏర్పాట్లు, జీఎం కార్యలయం నందు పతాక ఆవిష్కరణ పనుల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. తేది. 31.05.2024 నాడు సాయంత్రం 4.00 గంటలకు మహిళలకు ఆటల పోటీలు జియం కాలని గ్రౌండ్ నందు నిర్వహించబడును, తేది. 01.06.2024 సాయంత్రం 5.30 గంటలకు దీపాలంకరణతో కూడిన రంగవళ్ళులు, ముగ్గుల పోటీలు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు నిర్వహించబడును, తేది. 01.06.2024, కంపెనీ క్వార్టర్స్కు గృహశోభ పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పర్సనల్) సిహెచ్ లక్ష్మినారాయణ, ఏజెంట్స్ చిలుక శ్రీనివాస్, బానోత్ సైదులు, డివైసియంవో కిరణ్కుమార్బాబు, అధికారులు, వరప్రసాద్, వెంకటరమణ, అంజనేయులు, అనిల్గబలే, శ్రవణ్కుమార్, హన్మంత్, శ్రీహర్ష తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ రాష్ట్ర చిహ్నాం తుది రూపుపై..
## జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష..

**గోదావరిఖని, మే 3, (జనంసాక్షి) :** జూబ్లీ హిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో హాజరైన కళాకారుడు రుద్ర రాజేశం, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, నాయకులు అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తదితరులున్నారు.



## రామగుండం బల్దియా అవినీతికి కేరాఫ్

- తీరుమారని పారిశుద్ధ్య విభాగం అధికారులు..
- పెట్రోల్ .. డీజిల్ కుంభకోణం పై విజిలెన్స్ విచారణ జరిపించాలి..
- డిహెచ్ పిఎస్ నాయకులు డిమాండ్..



**గోదావరిఖని, మే 29, (జనం సాక్షి):** రామగుండం నగరపాలక సంస్థ లోని పారిశుద్ధ్య విభాగం అంటేనే అవినీతికి చిరునామాగా మారిందనిపారిశుద్ధ్య విభాగంలో విచ్చలవిడిగా అవినీతి ఏరులై పారుతుందని డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి లికందుకూరి రాజారత్నంలి రాష్ట్ర సమితి సభ్యులు లిమద్దెల దినేష్లి నగర కార్యదర్శి లిఎర్రల రాజయ్యలి గార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 డివిజన్లలో చెత్త సేకరణ కొరకు వాహనాలు తిరగనికి పెట్రోల్ డీజిల్ కుంభకోణానికి సంబంధించిన పారిశుద్ధ విభాగం అధికారి తెరలేపడంతో వారి బండారం మొత్తం బయటపడిందని ఉదాహరణకు వారానికి 24 లీటర్ల పెట్రోల్ పోయాల్సింది పోయి వారు ఇష్టం వచ్చిన అంత 30 నుంచి 40 లీటర్లు వాహనాల్లో పోయించామని బిల్లులు రాసుకుంటూ అందిన కాడికి దండుకుంటూ పబ్బం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం నగరపాలక సంస్థ లోని ప్రధాన శాఖ అయినటు వంటి పారిశుద్ధ్య విభాగం అంటేనే అవినీతికి పెట్టింది పేరని అందిన కాడికి దోచుకొని ఇష్టానుసారంగా బిల్లులు పెట్టుకోవడమే వీరు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. వాహనాలకు సంబంధించి పెట్రోల్ డీజిల్ రిపేర్లు తదితర వాటికి 26 నుంచి 30 లక్షల వరకు బిల్లును తీసుకునేదని గతంలో ఉన్న కమిషనర్ దృష్టికి ఇదంతా పారిశుధ్య విభాగం అధికారి ఇష్టానుసారంగా బిల్లులు పెడుతున్నారని కేవలం 12 నుంచి 15 లక్షల వరకే ఖర్చు అవుతుందని ప్రతినెల తెలియజేయడంతో గత కమిషనర్ చొరవ తీసుకొని 15 లక్షల వరకే వాహనాలకు ఖర్చవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి పారిశుద్ధ్య విభాగాధికారికి అండగా ఉన్నటువంటి కొంతమంది ప్రజాప్రతినిధులకు విచ్చలవిడిగా పెట్రోల్ డీజిల్ వారి సొంత వాహనాలకు పోయిస్తూ వారి అండతో ఇప్పుడు పెట్రోల్ డీజిల్ కుంభకోణానికి తెరలేపి ప్రజాధనాన్ని తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి అవినీతి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సమగ్ర విజిలెన్స్ విచారణ చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా కాపాడాలని డిహెచ్పిఎస్ దళిత హక్కుల పోరాట సమితి పక్షాన డిమాండ్ చేసారు. ఇట్టి పెట్రోల్ డీజిల్ కుంభకోణంపై లోకల్ బాడీస్ కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ త్వరితగతంగా అవినీతికి పాల్పడుతున్న అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## పోలీసు కుటుంబాలకు అండగా ప్రమాద బీమా పథకం..

**- జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్**

**జగిత్యాల్ బ్యూరో ,మే 29 ,(జనంసాక్షి):** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన మహిళ హోంగార్డ్ రాధా కుటుంబానికి అదనపు ఎస్పీ వినోద్ కుమార్ బుధవారం జిల్లా జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ప్రమాద భీమా కింద మంజూరైన ఇన్సూరెన్స్ రూ. 30 లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రాధా కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ ఎం.డి అక్బర్, ఆపరేషన్ మేనేజర్ కె రామానుజ%శీ%, సేల్స్ మేనేజర్ ఎం.డి సుఫియాన్, యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల్లో ఖాళీల భర్తీ ఎన్నడో..

- అవుట్సోర్సింగ్ సిబ్బందితో నెట్టుకొస్తున్న అధికారులు..
- అజమాయిషి అవుట్ సోర్సింగ్ వారిదే..
- ఇష్టారాజ్యంగా విధులు..
- ఇబ్బందులు పడుతున్న భక్తజనం..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 29 (జనంసాక్షి):** రాష్ట్రంలోని 6 ఏ ఆలయాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ అధికారులు ఔట్సోర్సింగ్ సిబ్బందిని నియమిస్తున్నప్పటికీ ఆలయాల్లో ఔట్సోర్సింగ్ సిబ్బంది అజమాయిషి ఎక్కువ కావడంతో సామాన్య భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుచోట్ల ఔట్సోర్సింగ్ సిబ్బంది చేతివాటాలు ప్రదర్శిస్తూ పట్టుబడడంతో ఆలయాల ప్రతిష్టకు భంగం కలుగుతుందని భక్తులు అంటున్నారు. రాష్ట్రంలో 6 ఏ ప్రధాన దేవాలయాలైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, బాసర సరస్వతి అమ్మవారి ఆలయం, సికింద్రాబాద్ గణేష్ ఆలయం ఉన్నాయి. ఆయా ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఏట వయసు రిత్యా ఉద్యోగ విరమణ పొందుతున్నప్పటికీ నూతనంగా ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో సిబ్బంది సమస్య ఏర్పడుతుంది. ఖాళీలు భర్తీ కాకపోవడంతో విధుల నిర్వహణలో భాగంగా భక్తులకు మెరుగైన సదుపాయాలు అందించడం, పరిపాలన వ్యవహారాల కోసం ఉన్నతాధికారుల ఆదేశాలతో అధికారులు పొరుగు సేవల సిబ్బందిని అవుట్సోర్సింగ్ ద్వారా నియమించు కుంటున్నారు. మరికొన్ని చోట్ల కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగులను విధుల్లోకి తీసుకుంటున్నారు. ప్రముఖ ఆలయాల్లో రెగ్యులర్ ఉద్యోగుల కంటే అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఉదాహరణకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రెగ్యులర్ ఉద్యోగులలో అటెండర్, ఇంజనీరింగ్, మినిస్టిరియల్ విభాగాలలో సిబ్బంది సుమారుగా 150 వరకు వుండగా, 73 మంది అర్చకులు వున్నారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది మాత్రం 244 మందిలో రాజన్న అనుబంధ ఆలయాలైన మామిడిపల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, నాంపల్లిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో 12 మంది వున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అసలే రాష్ట్ర వ్యాప్తంగా వున్న 6 ఏ అలయలైన యాదద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, భద్రాచలం శ్రీ రామచంద్రస్వామి ఆలయం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, బాసర శ్రీ సరస్వతి దేవి అమ్మవారి ఆలయం, సికింద్రాబాద్ శ్రీ గణేష్ ఆలయంలో కూడా అసలు ఉద్యోగుల కంటే ఔట్సోర్సింగు సిబ్బంది ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వము నూతన నియామకాలు చేపట్టకపోవడంతో పలు ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా అవుట్సోర్సింగ్ నియామకం చేపట్టడం పలు విమర్శలకు తావిస్తుంది. ప్రతి ఆలయాల్లో భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో రెగ్యులర్ ఉద్యోగులు తక్కువ సంఖ్యలో ఉండడంతో ఆలయ అధికారులు కూడా ఔట్సోర్సింగ్ సిబ్బంది పైన ఆధారపడుతున్నారు. అవుట్సోర్సింగ్ సిబ్బంది భక్తులకు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో భక్తులు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా ఆయా ఆలయాలకు సంబంధించిన ఆర్జిత సేవల బుకింగ్ కౌంటర్లలోను ఔట్సోర్సింగ్ సిబ్బందికి అప్పగించడంతో అనేక సందర్భాల్లో అవకతవకులు చోటు చేసుకుంటున్నాయి. ఔట్సోర్సింగ్ సిబ్బంది కూడ తమ విధులలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వస్తునప్పటికి అధికారులు మౌనం వహిస్తూ చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలకు పాల్పడడం లేదు. ఉద్యోగులలో సీనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి ఏఈఓ వరకు ఒక్కొక్కరికి మూడు,నాలుగు విభాగాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఎక్కడ విధులు నిర్వహించాలో అర్థంకాక ఔట్సోర్సింగ్ సిబ్బందిపై ఆధారపడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ పునరలోచించి రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో ఉద్యోగులను భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు అంటున్నారు.

# నిఘా నిద్దురోతోంది..!

### ఖమ్మం నగరంలో పెరిగిన చోరీలు

### మనశ్శాంతిని కోల్పోతున్న నగరవాసులు

### గత 5 నెలల్లో సుమారు 60 దొంగతనాలు

*వేసవికాలం వస్తుందంటే దొంగలకు అనుకూలమైన రోజులు వస్తున్నాయని అంటుంటారు. గతంలోనూ అనేకసార్లు జరిగిన దొంగతనాలు ఎక్కువగా వేసవి కాలంలో, రాత్రి వేళల్లో జరిగినవి ఉన్నాయి. పోలీస్ రికార్డుల్లోని గణాంకాలు సైతం ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది.*

**ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ అనేక కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు, దొంగతనాలకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ఖమ్మం నగర వాసులను సైతం చైతన్యవంతులు చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఖమ్మం నగరంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**చోరీలు ఆగడం లేదు**

ఖమ్మం నగరంలో పోలీస్ బాస్ సునీల్ దత్ , ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి నేతృత్వంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఏడాది మొదట్లో సిటీ పోలీస్ యాక్ట్ ను అత్యంత పటిష్టంగా అమలుచేసి రాత్రి 10 గంటలక్లే అన్ని వ్యాపార, వాణిజ్యసముదాయాలను మూసి వేయించారు. ప్రతి గల్లీకి పోలీసులు గస్తీ తిరుగుతూ ప్రజలకు రక్షణ కల్పించారు. అయితే ఇటీవల మాత్రం కాస్త సడలింపు వచ్చినట్లు కనిపిస్తోంది. వేసవి నేపథ్యంలో ఖమ్మం నగరంలో చోరీలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో దొంగలకు స్వర్గధామంగా పరిస్థితులు మారుతున్నాయి. అల్లరిమూకలు రాత్రివేళ రోడ్లపై తిరుగుతూ సామాన్యులను, మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై దాడులకు తెగబడుతున్నారు. మాకెందుకులేని అని ప్రజల సైతం మిన్నకుండిపోతున్నారు.

**అంతంత మాత్రంగానే పెట్రోలింగ్**

ఖమ్మం నగరంలో ఉన్న నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి వేళ పటిష్ట పెట్రోలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. రాత్రి వేళల్లో ప్రతి గల్లీ తిరుగుతూ పోలీసులు గస్తీ చేయాలి. అయితే వీరి పెట్రోలింగ్ మొత్తం ముఖ్యమైన వీధుల్లో, ప్రముఖుల ఇళ్ల పరిసరాలలో, ప్రధాన రోడ్ల వెంట మాత్రమే ఉంటుందని ప్రజలు విమర్శిస్తున్నారు. గల్లీలు, లింకు రోడ్లలో రాత్రి గస్తీ కాసే పోలీసులు మచ్చుకైనా కనిపించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ చుట్టుపక్కల రాత్రిపూట గంజాయి తాగే వారికి, మద్యం సేవించే వారికి అడ్డాగా మారింది. రాత్రి పది గంటల తర్వాత పోలీసులు ఈ పరిసరాల్లో అంతగా సంచరించరు. దీంతో ఇక్కడ తెల్లవారుజాము వరకు జనసంచారం ఉంటుంది. రమణ గుట్ట, జయనగర్ కాలనీ?, గొల్లగూడెం రోడ్డు, పుట్టకోట, అల్లిపురం, దంసాలాపురం కాలనీ, త్రీ టౌన్ లోని కొన్ని ప్రాంతాలు, ఖాళీ వెంచర్లలో ఇలా చెప్పుకుంటూ పోతే ఖమ్మం నగర సరిహద్దు ప్రాంతాల్లోనూ పోలీసుల నిఘా అంతగా కనిపించడం లేదు. కొంతమంది సిబ్బంది పెట్రోలింగ్ వాహనాలతో తమ దర్పాలను వెలగబెడుతూ ఖమ్మం నగర సరిహద్దుల వద్ద ధాబాల వద్ద టైం పాస్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 58వ డివిజన్ వివేకానంద నగర్ లో మంగళవారం అర్ధరాత్రి రెండు ఇళ్లలో చోరీ జరిగింది. చోరీ సమయంలో దొంగ ఎలాంటి భయం లేకుండా వచ్చి చోరీ చేస్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. రాత్రి వేళల్లో ఈ ప్రాంతంలో పోలీసుల గస్తీ ఉండడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి ఎప్పటికప్పుడు సిబ్బందిని సమన్వయం చేస్తూ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కిందిస్థాయి సిబ్బంది పెడచెవిన పెట్టినట్లు తెలుస్తోంది. వీరి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం గత ఐదు నెలల జరిగిన సుమారు 60 దొంగతనాలు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఖమ్మం నగరం, పరిసర ప్రాంతాలు, గల్లీలలో పోలీసుల గస్తీ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## దేశ సంపద ఆ బిలియనీర్ల చేతుల్లోనే..

### కోటీశ్వరులను బలోపేతం చేయడమమే బీజేపీ లక్ష్యం

### కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ

**కులు,మే29(జనంసాక్షి) :** ప్రధాని మోదీ తన పాలనలో ఉపాధి కల్పనను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌లోని కులులో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆమె ప్రసంగించారు. విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చిన్న తరహా పరిశ్రమలను పోత్సహిస్తామని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమల రంగంలో ఉద్యోగాలను కల్పిస్తామని అన్నారు. ప్రధాని మోదీ తన పాలనలో ఉపాధి కల్పనను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బీజేపీ విధానాలను మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీజేపీ విధానాలకు చిన్న పరిశ్రమలు చితికిపోయేలా ఉన్నాయని తెలిపారు. కాషాయ పాలకుల విధానాలతో చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం అవుతుంటే..మరో వైపు బిలియనీర్లు సంపద పోగేసుకుంటున్నారని దుయ్యబట్టారు. చిన్న, మధ్యతరగతి వ్యాపారాలను బలోపేతం చేయాలని అన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తే వాటి ద్వారా చాలా మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. కోటీశ్వరులను బలోపేతం చేయడమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని విమర్శించారు. దేశంలోని సంపద అంతా బిలియనీర్లకు నెమ్మదిగా అందజేస్తున్నారని ఆరోపించారు.మోదీ పాలనలో ఉపాధి కల్పన పనులు నిలిచిపోయాయని విమర్శించారు. గత 45 ఏళ్లలో అత్యధిక నిరుద్యోగాన్ని దేశం ఎదుర్కొంటోంది తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం కోట్ల మంది యువత నిరుద్యోగులుగా ఉన్నారు. దీన్ని తొలగించాలంటే ప్రభుత్వాల తీరు మారాలి. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల పర్యాటక రంగానికి నష్టం వాటిల్లిందని ప్రియాంక గాంధీ అన్నారు.

## పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### లోయలో పడిన బస్సు.. 28 మంది మృతి, 22 మంది తీవ్ర గాయాలు

**బలూచిస్థాన్ ప్రావిన్స్, మే29 (జనంసాక్షి) :** పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు లోయలో పడిన ఘటనలో 28 మంది మృతి చెందగా, మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అందులో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందినవారి దేహాలు అక్కడే పడి ఉన్నాయి. బలూచిస్థాన్ ప్రావిన్స్ వద్ద భారీ లోయలో పడిపోయింది బస్సు. టుర్బాట్ నుంచి క్వెట్టాకు బస్సు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. వేగంగా వెళ్లడమే ఈ ప్రమాదానికి కారణమని అంచనా వేస్తున్నారు అధికారులు. చనిపోయినవారిలో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సిబ్బంది ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. మృతదేహాలను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడినవారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బస్సు అతి వేగంగా వెళ్తున్న సమయంలో టైరు పంక్చర్ కావడంతో ఘటన జరిగిందని ప్రయాణికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసిన స్థానిక పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

## వారణాసిలో దక్షిణాది నేతల మకాం

**వారణాసి,మే29(జనంసాక్షి) :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ పోటీ చేస్తున్న వారణాశి ఓ మినీ ఇండియా. అక్కడ దక్షిణాది రాష్ట్రాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఉంటారు. అక్కడే స్థిరపడి ఓటర్లుగా కూడా మారారు. వారందరితో మోదీకి వేయించేందుకు దక్షిణాది నుంచి బీజేపీ నేతలు పెద్ద ఎత్తున వారణాశికి వెళ్లారు. వారణాసి నియోజకవర్గంలో 18.50 లక్షల ఓట్లున్నాయి. వీరిలో దక్షిణాది ఓటర్లు కనీసం 3 లక్షల పై చిలుకే ఉంటారు. తెలుగు, తమిళ ఓటర్లు 2 లక్షల దాకా ఉంటారు. కన్నడ, మలయాళీలు లక్ష మంది ఉన్నారని అంచనా. కాశీలోనే దక్షిణాది రాష్ట్రాల నిర్వహణలో కనీసం 200 వరకు ఆశ్రమాలున్నాయి. ఇలా వారణాసిలో దక్షిణాది ఓటర్లు కీలకంగా మారారు. తెలుగు వారి ఓట్లు పూర్తి స్థాయిలో మోదీకే అనుకూలంగా పడేలా తెలుగు రాష్ట్రాల నుంచి బండి సంజయ్, విష్ణువర్ధన్ రెడ్డి సహా పలువురు నేతలు ప్రచారానికి వెళ్లారు. తెలుగు ఆశ్రమాల పెద్దలతో ఉదయం, సాయంత్రం బైఠక్‌లు నిర్వహించారు.

## ఢిల్లీకి తాగునీటి కష్టాలు

### నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా

### ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,మే29 (జనంసాక్షి) :** దేశ రాజధాని ఢిల్లీలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తాజాగా బుధవారం అత్యంత స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 52.3 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ఢిల్లీ అగ్నిగుండలా మారింది. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ఇదొక పెద్ద సమస్యగా ఉంటే.. తాజాగా మరో కొత్త సమస్య హస్తినను వెంటాడుతోంది. తాగునీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొన్నటి దాకా బెంగళూరు నీటి సమస్యతో చాలా ఇక్కట్లు పడింది. ఇప్పుడు ఢిల్లీ వంతు వచ్చింది. ప్రజలు కనీస అవసరాలకు నీళ్లు లభించక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజులుగా నీటికొరత వేధిస్తుండటంతో ప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించింది.నీటి పైపులతో కార్లను కడగడం, వాటర్ ట్యాంకర్లు ఓవర్ ఫ్లో కావడం, వాడుక నీటిని నిర్మాణ, వాణిజ్యపరమైన అవసరాల కోసం వినియోగించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు మంత్రి అతిషి ఆదేశించారు. ఇందుకోసం ఢిల్లీ వ్యాప్తంగా 200 బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించనున్నట్లు మంత్రి అతిశీ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి బృందాలను రంగంలోకి దించేలా చర్యలు చేపట్టాలని ఢిల్లీ జల్‌బోర్డు సీఈవోకు రాసిన లేఖలో అతిశీ పేర్కొన్నారు. నిర్మాణ స్థలాలు, వాణిజ్య సంస్థల్లో ఏవైనా అక్రమ నీటి కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వ కుట్రతో తాగునీటి కష్టాలు వచ్చాయని ఢిల్లీ పోలింగ్‌కు ముందు మంత్రి అతిషి ఆరోపించారు. హర్యానా సర్కార్‌తో కుట్ర పన్ని తాగునీటి కష్టాలు కేంద్రం రప్పించిందని ఆమె పేర్కొన్నారు. ఇక హర్యానా నుంచి తమకు రావాల్సిన నీటి వాటా కోసం ఆప్ సర్కార్ పోట్లాడుతుందని మంత్రి తాజాగా వెల్లడించారు.

## మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి

**నిజామాబాద్ :** క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావి క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలవలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోల్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు.

## ప్రజ్వల్ రేవణ్ణ ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

**బెంగళరూరు,మే29 (జనంసాక్షి) :** అత్యాచారం కేసులో పలువురు మహిళలపై లైంగిక దాడి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను బెంగళూరులోని ప్రత్యేక కోర్టు తిరస్కరించింది. ప్రజ్వల్ తరుపున న్యాయవాది అరుణ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది .ఈ పిటిషన్లపై అభ్యంతరాలను దాఖలు చేయాలని కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ను కోర్టు కోరింది. కాగా ప్రజ్వల్‌ని బెంగళూరు విమానాశ్రయానికి రాగానే అరెస్టు చేస్తామని కర్ణాటక హోంమంత్రి జి పరమేశ్వర తెలిపారు. . జర్మనీలోని మ్యూనిచ్ నుంచిఫ్లైట్ టికెట్ బుక్ చేసుకున్న ప్రజ్వల్ శుక్రవారం తెల్లవారుజామున బెంగళూరుకు చేరుకుంటారు. ప్రజ్వల్‌పై ఇప్పటి వరకు రెండు లైంగిక వేధింపుల కేసులు నమోదయ్యాయి. ప్రజ్వల్ రేవణ్ణపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై సిట్ విచారణ జరుపుతోంది.

## సముద్రంలో నలుగురు కుత్బుల్లాపూర్‌వాసులు మృతి



**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన నలుగురు యువకులు బాపట్ల బీచ్‌లో దుర్మరణం పాలయ్యారు. హైదరాబాద్ నుంచి సూర్యలంక బీచ్‌కు విహార యాత్రకు వచ్చిన యువకులు గల్లంతుకాగా.. వారికోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బాపట్ల సూర్యలంక బీచ్‌కు వచ్చిన నలుగురు యువకులు ఒక కాల్వలో దిగేందుకు ప్రయత్నించగా కొట్టుకుపోయినట్లు స్థానికులు చెప్పారు. అది గమనించిన స్థానికులు వెంటనే కోస్ట్ గార్డ్ లకు, పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనతో కుత్బుల్లాపూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మద్యం షాపుల వద్ద బైకుల చోరీ

**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి) :** పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలో జరిగింది. ఈ మేరకు ఏసీపీ జి.హనుమంతరావు, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ అంజయ్యలు మీడియా సమావేశం నిర్వహించారు. నిందితుడు మెదక్ జిల్లా శివంపేట మండలంలోని లచ్చిరెడ్డి గూడెంకు చెందిన వారేం చంద్రారెడ్డి, కుమారుడు ఆనంద్ రెడ్డి (28)గా పేర్కొన్నారు. సూరారం కృష్ణనగర్‌లో నివాస ఉంటున్న క్రమంలో మద్యం షాపుల వద్ద పార్కింగ్ చేసివున్న వాహనాలను దొంగిలిస్తూ ఉన్నాడని, ఈ క్రమంలో నిందితుడు జగద్గిరిగుట్ట బాచుపల్లి, కూకట్పల్లి ఆర్సిపురం, మేడ్చల్, పేట్‌బషీరాబాద్, చౌటుప్పల్, శంకరంపేట, తూప్రాన్ గజ్వేల్ ఐడియా బొల్లారం సంగారెడ్డి, తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు 22 ద్విచక్ర వాహనాలు ఒక ఆటో దొంగించినట్లుగా సమాచారం ఉందని పోలీసులు తెలిపారు.

## సికింద్రాబాద్- రేపల్లె ఎక్స్‌ప్రెస్ రైలుకు తప్పిన ప్రమాదం

**అమరావతి :** సికింద్రాబాద్ నుంచి రేపల్లె బయలు దేరిన ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తృటిలో తప్పింది . మంగళవారం సిక్రింద్రాబాద్ నుంచి బయలు దేరిన రేపల్లె ఎక్స్‌ప్రెస్ లో గుంటూరు బైపాస్ వద్ద పెద్ద శబ్దం వచ్చి నిప్పురవ్వలు ఎగిసిపడ్డాయి. దీంతో భయాందోళనకు గురైన ప్రయాణికులు వెంటనే స్పందించి బోగిలో ఉన్న చెయిన్‌ను లాగి రైలును నిలిపివేశారు. రైలు డ్రైవర్ వచ్చి పరీక్షించి సాంకేతిక లోపంతో ఈ ఘటన జరిగిందని ధృవీకరించి సమస్యను పరిష్కరించారు. ఈ కారణంగా గంటపాటు రైలును నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు.

## సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులకు అనుమతి

### కొత్త మద్యం బ్రాండ్లపై ఎటువంటి దరఖాస్తులు రాలేదు : మంత్రి జూపల్లి

**హైదరాబాద్,మే29 (జనంసాక్షి) :** తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లపై రాజకీయ దుమారం రేగింది.. కొత్త మద్యం బ్రాండ్లకు రేవంత్ సర్కార్ అనుమతులు ఇచ్చిందంటూ బీఆర్ఎస్ నేతలు పలు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో.. సోమ్ డిస్టిలరీస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడం, కొత్త మద్యం బ్రాండ్లపై వస్తున్న విమర్శలపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులను తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్‌కు సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు జూపల్లి కృష్ణారావు చెప్పారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ దగ్గరకు ఎటువంటి దరఖాస్తులు రాలేదని ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే నాలుగేళ్ల కిందట కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ వివరించారు. ప్రొసీజర్ ప్రకారమే బెవరేజెస్ కార్పొరేషన్ నిర్ణయాలు తీసుకుంటుందనీ, కార్పొరేషన్ రోజువారీ కార్యకలాపాలు తన దృష్టికి రావని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని గతంలో ఓ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నట్లు జూపల్లి వివరించారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. నిర్ణయం తీసుకునే అధికారం బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఉందని.. దాని ప్రకారమే అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. డిమాండ్ – సప్లైని బట్టి కొత్త కంపెనీలకు బేవరేజెస్ కంపెనీ అనుమతులు ఇస్తుందని గుర్తించాలని సూచించారు. సోమ్ డిస్టిలరీస్ రెండు దశాబ్దాలుగా.. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సరఫరా చేస్తోందని.. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనూ కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ గుర్తు చేశారు. బేవరేజెస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2020–21 సంవత్సరంలో 50 లిక్కర్ బ్రాండ్లు, 5 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2021–22లో 75 లిక్కర్, 8 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2022–23లో 122 లిక్కర్ బ్రాండ్లు, 11 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2023–24లో 41 లిక్కర్ బ్రాండ్లు, 9 బీర్ బ్రాండ్ల కంపెనీలకు గత ప్రభుత్వం అనుమతులిచ్చిందంటూ మంత్రి జూపల్లి తెలిపారు.



## ఇంటర్ బోర్డ్‌ను మోసగిస్తున్న విజ్ఞాన్ వేదాంత్ కళాశాలను సీజ్ చేయాలి

### మల్టీ ఆక్యుపెన్సీ వ్యాపార భవన సముదాయాలలో అనధికారికంగా నడుస్తున్న విజ్ఞాన్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇంటర్ బోర్డ్‌ను మోసం చేస్తున్న విజ్ఞాన్ వేదాంత్ కళాశాలను సీజ్ చేయాలని, మల్టీ ఆక్యుపెన్సీ వ్యాపార భవన సముదాయాలలో అనధికారికంగా నడుస్తున్న విజ్ఞాన్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏఎస్ రావు నగర్‌లోని తాతా ఆసుపత్రి పక్కన ఇంటర్ బోర్డ్ అఫిలియేషన్ లేకుండా అనధికారికంగా అడ్మిషన్లు నిర్వహించి, తరగతులు నిర్వహిస్తున్న విజ్ఞాన్ వేదాంత్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం మేడ్చల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాకాధికారి (డీఐఈఓ) కిషన్ ఫిర్యాదు మేరకు కళాశాలకు వచ్చి నిబంధనలకు విరుద్ధంగా తరగతులను బహిష్కరించి బయటకి పంపడం జరిగింది.సదరు కళాశాలకు బోర్డ్ నుండి ఎటువంటి అనుమతులు లేవని అడ్మిషన్లు నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ 2024 విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ కళాశాలల ఆగడాలు హెచ్చుమీరిందని ధ్వజమెత్తారు. ఇంటర్మీడియట్ బోర్డ్ ను మోసం చేయడంలో, విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేయడంలో కార్పొరేట్ కళాశాలలు కొత్త పంథాను ఎంచుకుంటున్నారని పూర్తి స్థాయి అఫిలియేషన్ పొందకుండానే బిల్డింగ్ లు తీసుకోవడం, అరకొర సదుపాయాలు కల్పించడం, లక్షల రూపాయల ఫీజులు చేసి అడ్మిషన్లు నిర్వహించడం, అర్హత లేని బోధనా సిబ్బందితో పాఠాలు చెప్పడం ద్వారా విద్యార్థులు నష్టపోతున్నారని వారు వాపోయారు. అదే విధంగా ఇంటర్ బోర్డ్ రాష్ట్ర వ్యాప్తంగా 432 మల్టీ ఆక్యుపెన్సీ వ్యాపార భవన సముదాయాలలో నడుస్తున్న కళాశాలలకు అనుమతులు ఇవ్వలేదని, మరి ఈ విజ్ఞాన్ కళాశాల కూడా బహుళ వ్యాపార సముదాయంలో, ఫైర్ సేఫ్టీ అనుమతులు లేకుండానే అక్రమంగా నడుస్తున్నదని వారు ఆరోపించారు. కాబట్టి ఇంటర్ బోర్డ్ అధికారులు తక్షణమే విజ్ఞాన్ కళాశాలను సీజ్ చేసి, విద్యార్థులు కళాశాల యాజమాన్యం కు కట్టిన ఫీజులను వాపసు చేయాలని ఏ ఐ వై ఎఫ్ యువజన సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, మురళి, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## దేశంలోనే మొట్టమొదటి జర్నలిస్టు రామానంద చటర్జీ

### కౌడిపల్లిలో ఘనంగా 159వ జయంతి వేడుకలు



**కౌడిపల్లి, మే29 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా కౌడిపల్లిలో ఏర్పాటు చేసిన రామానంద చటర్జీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రామానంద చటర్జీ 159వ జయంతి నిర్వహించారు. పలువురు ప్రముఖులు హాజరై చటర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్‌రావు, కౌడిపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, కాంగ్రెస్ మెదక్ జిల్లా సెక్రెటరీ పాషా, బిజెపి రాష్ట్ర నాయకుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరయ్యారు. తనుగుల జితేందర్రావు మాట్లాడుతూ.. భారతదేశంలోని మొట్టమొదటి జర్నలిస్టుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన చటర్జీ 159వ జయంతిని నిర్వహించడం (జర్నలిస్టు) పత్రిక రంగానికి గర్వకారణమన్నారు. నేటి పత్రిక రంగాల్లో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సమాజానికి సేవలు అందిస్తూ.. సమాజం పట్ల ప్రాధాన్యత వహిస్తున్న జర్నలిస్టులందరికీ గర్వించదగ్గ విషయంగా భావిస్తున్నానన్నారు. రాజకీయ రంగాల్లో నాయకులు గుర్తింపు పొందుతున్నారంటే అందుకు కారణం పత్రిక రంగమేనన్నారు. సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను అక్రమాలను తెలుగులోకి తీసుకువచ్చే విధంగా చటర్జీ ప్రవేశపెట్టిన పత్రిక రంగానికి మరింత పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోశాధికారి భరత్‌గౌడ్, సభ్యులు ప్రభాకర్, శ్రీశైలం, జమీర్, మధు, రాజు, నాగరాజు, టి వై జె ఎఫ్ యూనియన్ సభ్యులు చాపల సత్యం, గణేష్, మహబూబ్, కుమార్, లక్ష్మణ్, రాము, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని అనుసరించాలి

- బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్
- సంత్ సేవాలాల్ మహారాజ్ గారి దీవెనలు ఆశీస్సులు రాష్ట్ర ప్రజల మీద ఉండాలి : మంత్రి సీతక్క



**హైదరాబాద్, మే 29 (జనంసాక్షి) :** హైదరాబాద్ కొంపెల్లి లో సంత్ సేవాలాల్ మహారాజ్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. ఆయన పరమపదించి దాదాపు రెండు వందల సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్ ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్థాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సేవాలాల్ మహారాజ్ గొప్పతనం గురించి, ఆయన చేసిన బోధనలు భవిష్యత్ తరానికి సైతం అందేలా కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి ముందుకు సాగాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 7 నుంచి హైదరాబాద్‌లో ఇండియా ఆర్ట్ ఫెస్టివల్

- 250 మంది కళాకారులు, 30 ఆర్ట్ గ్యాలరీలు, 3500 కళాఖండాలు





**హైదరాబాద్, మే 29 (జనంసాక్షి) :** కళా ప్రియులైన హైదరాబాద్ వాసులను అలరించేలా ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ జూన్ 7 నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. ప్రతి ఏటా ముంబై, బెంగళూర్ లో నిర్వహించే ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ మొదటిసారి హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తున్నారు. అద్భుతమైన, అదురైన వందలాది కళాఖండాలు ఈ ఆర్ట్ ఫెస్టివల్ లో అలరించనున్నాయి. కింగ్స్ కోహినూర్ (క్రౌన్) కన్వెన్షన్‌లో, పిల్లర్ 68, పీవీ నర్సింహారావు ఎక్స్‌ప్రెస్‌వే, రేతి బౌలి, హైదరాబాద్‌లో మూడురోజుల పాటు నిర్వహించే ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ లో దేశం నలు మూలల నుంచి దాదాపు 250 మంది ప్రముఖ కళాకారులు, 30 ఆర్ట్ గ్యాలరీల యాజమానులు పాల్గొంటున్నారు. జూన్ 7న ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆర్ట్ ఫెస్టివల్ జూన్ 9వ తేదీతో ముగుస్తుంది. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు కొనసాగుతుంది.

ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ 2011లో ప్రారంభించి ఇప్పటి వరకు న్యూ ఢిల్లీ, బెంగళూరు మరియు ముంబై తదితర నగరాల్లో ప్రతి ఏటా ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ డైరెక్టర్ రాజేంద్ర తెలిపారు. ఇప్పటివరకు 25 ఫెస్టివల్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. విశేష చారిత్రక, సాంస్కృతిక చరిత్ర ఉన్న హైదరాబాద్ లో మొదటి సారి ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఫెస్టివల్ లో గ్యాలరీ ఎగ్జిబిట్‌లు, ఇండిపెండెంట్ కళాకారుల ప్రదర్శనలు ఉంటాయన్నారు.

విభిన్నమైన కళాఖండాలును కళా ప్రియులకు అందించడానికి , కళాకారుల మధ్య నెట్‌వర్క్ ఏర్పాటు చేసి వారి పెయింటింగ్స్ కు మార్కెట్ కల్పించడానికి ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ కృషి చేస్తుందని రాజేంద్ర తెలిపారు. ఒకే చోట ప్రముఖ కళాకారులు వేసిన చిత్రాలు, కళాకృతులు లభిస్తాయని, కళా ప్రేమికులకు ఇది మంచి అవకాశం అని ఆయన అన్నారు.

ఈ ఫెస్టివల్ లో ప్రఖ్యాత కళాకారులు జోగెన్ చౌదరి, మను పరేఖ్, కిషన్ ఖన్నా, శక్తి బర్మన్, సీమా కోహ్లీ, పరేష్ మైతీ, యూసుఫ్ అరక్కల్, ఎస్‌జీ వాసుదేవ్, అంజోలీ ఎలా మీనన్, అతుల్ దోడియా, లక్ష్మా గౌడ్, టి.వైకుంఠం, లక్ష్మణ్ ఏలే , అశోక్ భౌమిక్, లాలూ ప్రసాద్ షా, గురుదాస్ షెనాయ్, వినీతా కరీం, జతిన్ దాస్, పి. జ్ఞాన, రమేష్ గోర్జాల, శు వ ప్రసన్న, , ఎం నారాయణ్ తదితరుల కళాఖండాలు ప్రదర్శనలో ఉంటాయి. ప్రముఖ కళాకారులు గుర్మీత్ మార్వా, లాల్‌బహదూర్ సింగ్, రాయ్ కె జాన్, ఎమ్ వి రమణా రెడ్డి, పిజె స్టాలిన్, ఆసిఫ్ హుస్సేన్, వివేక్ కుమావత్, భాస్కర్ రావు, యూసుఫ్, అమిత్ భర్, సుజాతా అచ్రేకర్, సుప్రియ అంబర్, తౌసిఫ్ ఖాన్, కప్పరి కిషన్, జి. ప్రమోద్ రెడ్డి, రమణారెడ్డి, కాంత ప్రసాద్, ఔత్సాహిక కళాకారులు ప్రవీణ పారేపల్లి, ఓం తాడ్కర్, పంకజ్ బావ్దేకర్, దేవ్ మెహతా, ప్రవీణ్ కుమార్, సత్య గౌతమ్ తదితరులు వారి కళాఖండాలు ప్రదర్శించనున్నారు. ఈ ఫెస్టివల్ లో హైదరాబాద్ నుంచి ఆర్ట్స్‌బ్రీజ్ ఆర్ట్ గ్యాలరీ, స్నేహ ఆర్ట్స్, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ, బెంగళూరు నుంచి చార్వి ఆర్ట్ గ్యాలరీ, సారా అరక్కల్ గ్యాలరీ, న్యూఢిల్లీ నుంచి ఆర్ట్‌హట్, గ్యాలరీ పయనీర్, ఎమినెంట్ ఆర్ట్ గ్యాలరీ, పాస్టెల్ టేల్స్, స్టూడియో 3 ఆర్ట్ గ్యాలరీ, ఉచాన్ , ముంబై నుంచి బియాండ్ ది కాన్వాస్, బొకే ఆఫ్ ఆర్ట్ గ్యాలరీ, హౌస్ ఆఫ్ ఎనర్జీ, దేవ్ మెహతా ఆర్ట్ గ్యాలరీ, ప్రియా ఆర్ట్స్, ట్రెడిషన్స్ ఆర్ట్ గ్యాలరీ, కలాస్ట్రోట్, రిగ్వేద ఆర్ట్ గ్యాలరీ, స్టూడియో పంకజ్ బావ్దేకర్, ది బాంబే ఆర్ట్ సొసైటీ, తేలా ఆర్ట్ గ్యాలరీ పాల్గొంటాయి. ఇవే కాకుండా జ్ఞాని ఆర్ట్స్ (సింగపూర్), ఎక్స్‌క్లూజివ్ ఆర్ట్ గ్యాలరీ (బరోడా), ది ఇండియన్ ఆర్ట్ కాటేజ్ (కోల్‌కతా), కాన్వాస్ డ్రీమ్స్ ఆర్ట్ గ్యాలరీ (నాగ్‌పూర్), ఎం నారాయణ్ స్టూడియో (పుణె) తదితర ఆర్ట్ గ్యాలరీలు ఈ ఫెస్టివల్ లో పాల్గొంటాయి.

**సాంస్కృతిక మహోత్సవం**

ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ లో కళా ఖండాల ప్రదర్శనతో పాటు వివిధ రకాల ఫ్యూజన్ షోలు, సంగీత కచేరీలు, లైవ్ పెయింటింగ్ ప్రదర్శనలు ఉంటాయి. చరిత్ర పూర్వ కాలం నుండి నేటి వరకు భారతదేశం యొక్క గొప్ప కళాత్మక వారసత్వాన్ని అన్వేషించే చలన చిత్రం "ది ఎటర్నల్ కాన్వాస్ – 12,000 ఇయర్స్ జర్నీ త్రూ ఇండియన్ ఆర్ట్", ఈవెంట్‌లో హైలైట్ అవుతుంది.

**బుక్ మై షో లో...**

హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ 2024 వైవిధ్యం, సృజనాత్మకత , కళాత్మక వ్యక్తీకరణ తో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, కళాభిమానులు, ఆర్ట్ కలెక్టర్స్ ఈ ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాన్ని చూసేందుకు బుక్ మై షోలో టికెట్స్(299 రూపాయలు) అందుబాటులో ఉన్నాయి:

# 31న కామారెడ్డి వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక

- ఈసీ ఆదేశాలతో ప్రత్యేక సమావేశం

**కామారెడ్డి, మే29 (జనంసాక్షి) :** కామారెడ్డి మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ ఎన్నికన ఈ నెల 31న జరుగనుంది. ఈ మేరకు అధికారులకు ఈసీ ఆదేశించింది. ఈ మేరకు ఆ రోజు బల్దియా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా ఉన్న నిట్టు జాహ్నవిని ఇటీవల అవిశ్వాస తీర్మానం ద్వారా పదవి నుంచి దించేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 15న నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వైస్ చైర్‌పర్సన్‌గా ఉన్న ఇందుప్రియను చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు. దీంతో వైస్ చైర్‌పర్సన్ స్థానం ఖాళీ అయింది. ప్రస్తుతం ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈ నెల 31న బల్దియా సమావేశం ఏర్పాటు చేయాలని ఈసీ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఆ రోజు వీలు కాని పక్షంలో మరుసటి రోజు సమావేశం నిర్వహించి ఎన్నిక చేపట్టాలని ఆదేశాల్లో పేర్కొన్నది.


# రోడ్డు ప్రమాదం కాదు.. హత్యనే

- హత్య కోణంలో విచారించాలని బాధితుల ఆందోళన

**ఖమ్మం, మే 29 (జనంసాక్షి) :** రఘు నాథపాలెం మండలం హర్యా తండాలో మంగళ వారం జరిగిన కారు ప్రమాద ఘటనపై మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. భర్తే హత్య చేసి రోడ్డుప్రమాదంగా చిత్రీకరిస్తున్నాడని ఆరోపిస్తూ మృతురాలు కుమారి కుటుంబ సభ్యులు ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ప్రమాదంలో తల్లి, ఇద్దరు చిన్నారులు మృతిచెందారని, కానీ పిల్లల శరీరంపై చిన్న గాయం కూడా లేదన్నారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగితే చిన్నగాయమూ అవ్వద్దా అంటూ ప్రశ్నిస్తున్నారు. భర్త ప్రవీణ్ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని పక్కా ప్లాన్ ప్రకారమే భార్య, ఇద్దరు పిల్లల్ని చంపేసి ప్రమాదంగా చిత్రీకరించాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హర్యాతండా వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు చిన్నారులు కృషిక(5), క్రితన్య(2)తో సహా తల్లి కుమారి(25) అక్కడికక్కడే మరణించిన విషయం తెలిసిందే. భర్త స్వల్పగాయాలతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రవీణ్.. హైదరాబాద్‌లో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే బాధితుడి వాదన మరోలా ఉంది. కుక్క అడ్డురావడంతో తప్పించబోయి చెట్టును ఢీకొట్టినట్లు భర్త ప్రవీణ్ చెప్తున్నారు.

# పిల్లల అమ్మకాలపై దర్యాప్తు ముమ్మరం

- ఇతర రాష్ట్రాల్లో మూలాలపై కూపీ
- పిల్లలను వదిలి ఉండలేమంటూ బాధితులు రోదన



**హైదరాబాద్, మే 29 (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా యాక్టివిటీస్ ఇతర రాష్ట్రాల్లో కూడా ఉన్నట్టు పోలీసుసు అనుమానిస్తున్నారు. ఆ దిశగా రాచకొండ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంకా ఏయే రాష్ట్రాల్లో ఈ ముఠా కార్యకలాపాలు చేపట్టిందో ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఓ బృందం ఢిల్లీ వెళ్లినట్టు తెలుస్తోంది. చైల్డ్ ట్రాఫిక్ కేసులో ఇప్పటి వరకు అరెస్టు చేసిన నిందితులు ఇచ్చిన సమాచారంతో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ కేసులో కిరణ్, ప్రీతిదే కీలక పాత్రగా అనుమానిస్తున్నారు. వాళ్ల కోసం వేట మొదలు పెట్టారు. 50 మందికిపైగా చిన్నారులను విక్రయించినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. వీరిలో 16 మందిని గుర్తించారు. ఇంకా మిగతా వారి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో పిల్లల్ని కొనుగోలు చేసిన తల్లిదండ్రులపై కేసులు పెట్టడం ఇక్క మరో ట్విస్టు. దీంతో ఆ ఫ్యామిలీలు బోరున విలపిస్తున్నాయి. తెలిసో తెలియకో పిల్లలు లేరని బెంగతోనో చిన్నారులను కొనుక్కున్నామని వాపోతున్నారు. ఇన్ని రోజులు పెంచుకున్న మమకారంతో వారిని విడిచి పెట్టలేక పోలీస్‌స్టేషన్ వద్దే కన్నీరు మున్నీరుగా విలపించారు. తాము ఆ బిడ్డల్ని కనకపోయినా కడుపులో పెట్టుకొని అంతకంటే ఎక్కువగా పెంచుకున్నామని అంటున్నారు. ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్న చిన్నారులను దూరం చేయొద్దని వేడుకుంటున్నారు. సంతానం లేక ఇబ్బంది పడుతున్న ఫ్యామిలీలు పిల్లల కోసం లక్షలు వెచ్చించారు. ఏదో రూపంలో ఇంట్లోకి పిల్లలు వస్తున్నారన్న ఆనందంతో తప్పులు చేస్తున్నారు. పిల్లల్ని ఇలా దత్తత తీసుకోవాలంటే దానికో నియామవళి ఉంది. అప్పుడే అధికారులు దాన్ని గుర్తిస్తారు. ఇలా ఎవరి వద్ద పడిదే వాళ్ల వద్ద కొంటే సమస్యలు కొని తెచ్చుకున్నట్టే. ఇలా పిల్లల్ని కొనుగోలు చేస్తున్న వారిలో చాలా మంది ఆర్థికంగా కూడా అంతంత మాత్రంగానే ఉన్నవాళ్లు ఉన్నారు. ఇలాంటి వాళు కూడా అప్పులు చేసి డబ్బులు చెల్లించి పిల్లల్ని కొంటున్నారు. ఇలాంటి ముఠాల్లో ఆర్ఎంపీలు, ఆసుపత్రుల్లో పని చేసే సిబ్బంది పాత్ర ఎక్కువగా ఉంటోంది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన కేసులో కూడా నిందితులుగా ఆరఎంపీలు, ఇతర ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు. శోభారాణి అనే ఆర్ఎంపీ ఈ విక్రయాలు జరుపుతున్నట్టు గుర్తించి చెక్ పెట్టారు.

# కంటైనర్‌లో ఊపిరాడక 15 గోవుల మృత్యువాత

- సూర్యాపేట వద్ద అడ్డుకుని పట్టుకున్న పోలీసులు

**సూర్యాపేట, మే 29 (జనంసాక్షి) :** అక్రమంగా గోవులను తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఆవులను కంటైనర్‌లో తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. సూర్యాపేట నుంచి ఏపీ వైపు వెళ్తుండగా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చెక్‌పోస్టు వద్ద కంటైనర్ పట్టుబడింది. కంటైనర్‌ను పోలీసులు తనిఖీ చేశారు. కంటైనర్ లో మొత్తం 26 ఆవులు ఉన్నట్టు గుర్తించారు. అందులో ఊపిరాడక 15 ఆవులు మృతి చెందినట్టు నిర్ధారించారు. తొమ్మిది ఆవులను నల్గొండ గోశాలకు తరలించారు. ఆవులను పల్నాడు జిల్లా గురజాలకు చెందినవిగా గుర్తించారు. రెండు ఆవులకు కాళ్లు విరగడంతో చికిత్స అందిస్తున్నారు. చనిపో యిన ఆవులకు వెటర్నరీ డాక్టర్స్ పోస్టు మార్టం నిర్వహించారు. ఆవులను తరలి స్తున్న నలుగురు తమిళనాడు వాసులను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

# అప్పు తీర్చలేక సెల్ఫీతో ఆత్మహత్య

**మేడ్చెల్, మే 29 (జనంసాక్షి) :** తీసుకున్న అప్పు చెల్లించలేక ఓ వ్యక్తి సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన జీనోంవ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శామీర్ పేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన రుద్రబోయిన మహేందర్(35) అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద 2023లో రూ.6 లక్షల అప్పు తీసుకున్నారు. అందులో ఆ వ్యక్తికి రూ.4.70 లక్షలు తిరిగి చెల్లించారు. మిగిలిన డబ్బులు చెల్లించాలని అప్పిచ్చిన వ్యక్తి ఒత్తిడి చేయటంతో బాధితుడు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తన బాధను ఫోన్ లో సెల్ఫీ వీడియో తీసి పాత ఇనుప సామాను దుకాణంలో దూలానికి నైలాన్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

# జూన్1న తెలంగాణ ఉద్యమ కవాతు

- గన్ పార్క్ నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ
- బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్ వెల్లడి
- తెలంగాణ చిహ్నాల మార్పు తగదన్న దాసోజు



**హైదరాబాద్, మే 29 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన కవాతు గుర్తుకు వచ్చేలా ర్యాలీ జరుపుతామని బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ర్యాలీ జూన్ 1వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ నుంచి ప్రారంభమై తెలంగాణ అమరవీరుల స్తూపం గన్ పార్క్ వద్దకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అక్కడ కేసీఆర్ అమరులకు నివాళులు అర్పించిన తర్వాత అక్కడి నుంచి సచివాలయం ముందు ఉన్న తెలంగాణ అమరుల చిహ్నం వరకు చేరుకుంటుందని తెలిపారు. ఈ ర్యాలీలో 1000 మంది కళాకారులతో పాటు తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యమైన అడ్వకేట్లు, డాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యమంలో పని చేసిన ఉద్యోగులు, మహిళలు అందరూ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఇదిలావుంటు ప్రజాపాలన అంటే పిల్లలాటగా ఉందా? అని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తానని అధికారం హస్తగతం చేసుకున్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై అక్కసుతో ప్రజాభ్యుదయానికి సంబంధం లేకుండా ప్రభుత్వ గుర్తులను మార్చి, తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను తుడిచివేసే పనిలో పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర మార్చాలని అనుకోవడం రేవంత్ రెడ్డి అవివేకానికి, మూర్ఖత్వానికి, మరుగుజ్జు మనస్తత్వానికి పరాకాష్ట అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ప్రభుత్వ గుర్తులను మార్చడం తుగ్లక్ చర్య అని దాసోజ్ శ్రవణ్ అన్నారు. ఒకవేళ రేపో మాపో భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే.. ఆ తర్వాత వచ్చే ముఖ్యమంత్రి కొత్త లోగో తీసుకురావాలా? అని ప్రశ్నించారు. ఒకవేళ మార్చాల్సిన అవసరమే ఉంటే.. ముందుగా ప్రజలను ఒప్పించి మెప్పించాలని తెలిపారు. అంతేకాని.. సీఎం తన వంది మాగధుల సొంత నిర్ణయం కాకూడదని సూచించారు. అన్ని వర్గాల ప్రజల నిర్ణయం కావాలని.. కనీసం అసెంబ్లీలోనైనా చర్చ జరగాలని అన్నారు. ఏది పడితే అది చేయడానికి ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి రాజు కాదు అని అని కేవలం ప్రధాన సేవకుడు మాత్రమే అని తెలిపారు. ఆ పదవి కూడా శాశ్వతం కాదని చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు చట్టబద్దత లేదు

- ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చకునే చర్య
- బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, మే29 (జనంసాక్షి) :** ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి డైవర్ట్ చేయడానికే ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు లీకులిచ్చి ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని అన్నారు. ఏ ఆధారాలు లేకుండానే ఈ విమర్శలు చేస్తున్నారని సీరియస్ అయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గత ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. ఫోన్‌ట్యాపింగ్ ఆరోపణలకు లీగల్ సెన్స్ లేదని నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. డైలీ సీరియల్‌లా లీకులిచ్చి ముద్దాయిల్ని చేయాలని చూస్తున్నారని అన్నారు. లీకులిచ్చి ఏదో సాధించినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎలాంటి విచారణనైనా ఎదుర్కోవడానికి సిద్ధమని స్పష్టం చేశారు. నిందితుల నేరాంగీకార ప్రకటనలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. విచారణను ప్రభావితం చేసేలా లీకులు ఇవ్వడం కూడా నేరమే అని అన్నారు. ఇందులో కేసీఆర్‌ను బద్నాం చేయాలనే కుట్ర తప్ప మరేదీ లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదే అని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు సొంత పార్టీ నేతల ఫోన్లనే ట్యాప్ చేశారని ఆరోపణలు ఉన్నాయని గుర్తుచేశారు. తన ఫోన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాప్ చేసిందని చిరంజీవి అసెంబ్లీలో చెప్పారని తెలిపారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని అన్నారు. కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్‌ను తాము పట్టించుకోలేదని స్పష్టం చేశారు.

# ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాల్‌చేసిన వ్యక్తిని అరెస్ట్

**హైదరాబాద్, మే 29 (జనంసాక్షి) :** ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కేసులో బుధవారం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రజాభవన్‌లో బాంబు పెట్టామని.. మరికొద్దిసేపట్లో పేలబోతుందంటూ ఓ వ్యక్తి మంగళవారం పోలీసులకు ఫోన్ చేశాడు. దాంతో అప్రమత్తమైన పోలీసులు ప్రజాభవన్‌కు చేరుకొని అణువణువు గాలించారు. రెండుగంటలకుపైగా తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పద వస్తువులు ఏవీ దొరకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అకతాయి పనిగా గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి సదరు వ్యక్తి కోసం ఆరా తీశారు. ఈ క్రమంలో నిందితుడు శివరామకృష్ణను పంజాగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం సేవించి డయల్ 100 కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసినట్లుగా గుర్తించారు. భార్యతో గొడవపడి మద్యం మత్తులో ఫోన్ చేసినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. శివరామకృష్ణ ముషీరాబాద్‌లో నివాసం ఉంటుండగా.. అతని స్వస్థలం గుంటూరు జిల్లాగా గుర్తించారు.

# మేడిగడ్డలో కొనసాగుతున్న మరమ్మతులు

**మహదేవపూర్, మే29 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ లక్ష్మి బరాజ్‌లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతిరావు పర్యవేక్షించారు. పనుల తీరుపై అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో కుంగిన పియర్ ఖాళీ ప్రదేశాలతో గ్రౌటింగ్ చేసేందుకు ప్రారంభించిన బోర్ హోల్ పనులు, 20, 21 గేట్ కట్టింగ్, బరాజ్ దిగువన వరద ఉధృతితో ఎలాంటి ప్రభావం లేకుండా ఉండేందుకు ఇసుకలో కాపర్ షీట్ ÷ల్స్‌లను యంత్రాల సాయంతో అమర్చుతున్నారు. వరద నీటితో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బరాజ్ ఎనిమిదో బ్లాక్ వరకు వరద నీటి ప్రవాహం రాకుండా మట్టి కరకట్ట పనులు జరుగుతున్నాయి. బరాజ్ దిగువన సీసీ బ్లాక్ అమర్చుతున్నారు. అప్‌స్టీమ్, డౌన్ స్టీమ్‌లో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుక, రాళ్లను తొలగిస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370